JEE MAIN - 2022
తెలుగు రాష్ట్రాలలో వచ్చిన ఆలిండియా ఓపెన్ కేటగిరీ బెస్ట్ ర్యాంక్ 4 వ ర్యాంక్ ఆ బెస్ట్ ర్యాంక్ నారాయణదే. మరెవ్వరికీ రాలేదు
ALL INDIA 1
ఓపెన్ కేటగిరీలో 10లోపు నారాయణ టాప్ ర్యాంకులు
4 8 10
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

JEE MAIN - 2022
జెఈఈ మెయిన్ ఆలిండియా అన్ని కేటగిరీలలో 150 లోపు 151 ర్యాంకులతో
నారాయణదే అగ్రస్థానం
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 10+4 వెల : 6.50

## JEE-MAIN 2022 ఫలితాలలో

## తెలుగు రాష్ట్రాలలో వచ్చిన ఆలిండియా ఓపెన్ కేటగిరీ బెస్ట్ ర్యాంక్ 4 వ ర్యాంక్

## ఆ బెస్ట్ ర్యాంక్ నారాయణదే. మరెవ్వరికీ రాలేదు

ALL INDIA 1st GEN-PWD RANK
OJAS MAHESHWARI
App No. 220310201378

NARAYANA SCHOOL STUDENT
4th GEN Rank
DHEERAJ KURUKUNDA
App No. 220310178049

NARAYANA SCHOOL STUDENT
8th GEN Rank
ANIKET CHATTOPADHYAY
App No. 220310283661

NARAYANA SCHOOL STUDENT
10th GEN Rank
BOYA HAREN SATHVIK
App No. 220310299448

## ఓపెన్ కేటగిరి మరియు వివిధ కేటగిరీల్లో నారాయణ సాధించిన టాప్ 10 ర్యాంకులు

1st Rank in GEN-PWD — OJAS MAHESHWARI, App No. 220310201378
3rd Rank in OBC-NCL — B HAREN SATHVIK, App No. 220310299448
3rd Rank in Gen-EWS — ARPIT ANIL AGARWAL, App No. 220310299448
4th GEN Rank — DHEERAJ KURUKUNDA, App No. 220310178049
4th Rank in ST-PWD — ALOK KUMAR RATHOD, App No. 220310493097
5th Rank in ST — VISHAL NAIKMALOTH, App No. 220310227514
8th GEN Rank — ANIKET CHATTOPADHYAY, App No. 220310283661
8th Rank in OBC-NCL-PWD — A.AMRESHWAR, App No. 220310410280
8th Rank in GEN-PWD — B SHRIJANI REDDY, App No. 220310460376
8th Rank in OBC-NCL — CHAITANYA SAI TEJA GANIPA, App No. 220310346482
9th Rank — ADITYA AJEY, App No. 220310343290
10th GEN Rank — BOYA HAREN SATHVIK, App No. 220310299448

drusya

ALL CATEGORY BELOW 150 RANKS 151

ALL CATEGORY BELOW 1000 RANKS 612

SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు

Toll Free: 1800 102 3344 | SUBSCRIBE www.narayanagroup.com

Disclaimer : Any inadvertent error published in this advertisement could be brought to our notice



ఐఐటి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ని రూపొందించిందే

# నారాయణ

అందుకే నారాయణ విద్యార్థులు
అల్ ఇండియా టాపర్లుగా నిలిచారు



వివిధ కేటగిరీల్లో నారాయణ సాధించిన టాప్ 100 లోపు ర్యాంకులు

| Rank | Name | App No. |
|---|---|---|
| 11 | GNANA MAHESH. VETCHA | 220310350110 |
| 11 | SAI ADITYAK K | 220310405923 |
| 14 | RUPESHBIYANI BIYANI | 220310176916 |
| 14 | VENKATA KRISHNA SAI S G | 220310421003 |
| 14 | SNEHITH REDDY PODDUTURI | 220310240816 |
| 14 | MITHILA BANOTH | 220310127122 |
| 17 | DHYEYA VAKKALAGADDA | 220310246500 |
| 17 | PRAVEEN KUMAR REDDY P | 220310056254 |
| 18 | NAGA SASIBHUSHAN Y | 220310176902 |
| 18 | V SAI SIDDHARTHA | 220310484701 |
| 18 | KRISH JOHNSON | 220310055521 |
| 19 | J.SAI MOKSHITH | 220310187584 |
| 19 | M. SAI NIKHIL | 220310094016 |
| 21 | RASHMITA K | 220310353957 |
| 22 | V JITENDER | 220310489636 |
| 23 | AKSHATH REDDY A | 220310170765 |
| 23 | M LOKESH | 220310184179 |
| 25 | B SRIDHAR | 220310480410 |
| 26 | A. SRIKAR | 220310263565 |
| 26 | MOURYA VATS | 220310252694 |
| 27 | LAKSHMI SAI LOHITH REDDY P | 220310455615 |
| 28 | SAI PRASANTH GANDI | 220310265215 |
| 28 | B.HEMANTH | 220310333519 |
| 30 | T SAI KRISHANA | 220310377899 |
| 32 | TOUSIF AHAMAD P | 220310233477 |
| 32 | D.RADHA KRISHNA | 220310418249 |
| 33 | SAI SHASANK GEDDA | 220310359067 |
| 34 | JATIN CHOWHAN | 220310354178 |
| 34 | BANOTHU BHARATH | 220310810082 |
| 35 | S.RISHITHA | 220310337090 |
| 37 | RAMARAKESH M | 220310188484 |
| 39 | NITHIN NATANAEL B | 220310449862 |
| 41 | REDDI LEELA JOGEENDAR SAI | 220310353235 |
| 45 | G KOVIDA | 220310211303 |
| 47 | V MAHESH KUMAR | 220310152452 |
| 47 | YADALA VENKATA SIVA SURYA | 220310184089 |
| 48 | CHAITANYA SAI TEJA GANIPA | 220310346482 |
| 53 | KARTHEKEYA KRISHNA C | 220310431062 |
| 53 | B. SIVA SANKARA V P | 220310686557 |
| 54 | ARIHANT VASHISTA | 220310202161 |
| 54 | JWALA LIKHITHA REDDY M | 220310328036 |
| 56 | SHISHIR R.K | 220310020374 |
| 58 | PANKAJ NATH V | 220310643081 |
| 59 | S.MADAN | 220310133191 |
| 60 | PRANAV RAMESH | 220310025396 |
| 61 | ANUDEEP GANNOJU | 220310437605 |
| 63 | SAKETH NAGIRI | 220310694842 |
| 64 | VENKATA SREEKAR REDDY G | 220310502539 |
| 64 | MONIKA CH | 220310500193 |
| 64 | N VISHNU TEJA | 220310305034 |
| 66 | ADITYA SRIVASTAVA | 220310201809 |
| 67 | D V V JAYANTH KUMAR REDDY | 220310458943 |
| 68 | M BHAVESH CHOWDARY | 220310121439 |
| 68 | BLOOMY KATTUPALLI | 220310185399 |
| 72 | MOHAMMED MURTUZA | 220320082443 |
| 73 | SAI SRINIVAS SRIKANTAM | 220310056118 |
| 73 | MOHAMMAD MANSOOR S | 220310179815 |
| 76 | KANDI JAYANTH REDDY | 220310382981 |
| 76 | YASWATH SAI. VALETI | 220310359697 |
| 79 | PRIYANKA. AMITI | 220310363083 |
| 80 | AMRUTH RAJ MEDIKONDA | 220310541063 |
| 82 | ABRAR SYED | 220310121507 |
| 83 | VENKATESH AKULA | 220310440361 |
| 84 | BHUKYA RAHUL DEV | 220310462817 |
| 85 | ARNAV JAIN | 220310202533 |
| 85 | DANIEL RICH K | 220310408247 |
| 85 | BANOTH RAKESH | 220310137965 |
| 86 | SAI SPOORTHI MUNNANGI | 220310178218 |
| 86 | PINNU KOUSHIK | 220310290370 |
| 87 | BHAVYA SRI.M | 220310360324 |
| 87 | KUSUMA E | 220310453739 |
| 89 | SRI RAM S | 220310262570 |
| 89 | SASIDHAR REDDY V | 220310500185 |
| 90 | LAKSHMI PADMAVATHI M | 220310123456 |
| 93 | GNANA MAHESH.VETCHA | 220310350110 |
| 96 | R.NIKHILESH | 220310193778 |
| 97 | OJAS MAHESHWARI | 220310201378 |
| 97 | TALLAMAPURAM DILEEP | 220310205870 |
| 99 | AKULA CHAITANYA SRI | 220310301071 |
| 99 | V SRICHARAN | 220310725275 |
| 99 | PREETHAM BATTULA | 220310497782 |
| 100 | LIKHITHA KOLLI | 220310207895 |
| 100 | M N M P RANGA SAMPATH | 220310640934 |
| 100 | VISHAKHA AGARWAL | 220310096658 |

JEE-MAIN & ADVANCED
LONG TERM COACHING-2023
CLASSES START FROM
12-08-2022

VISAKHAPATNAM PH: 8179881292
MADHAPUR (HYD) PH: 9912342888
VIJAYAWADA PH: 1800 102 3344

TOTAL SELECTIONS ALL CATEGORIES 16029

SRAMAYEVA JAYATHE
నారాయణ విద్యాసంస్థలు

Toll Free: 1800 102 3344
SUBSCRIBE www.narayanagroup.com





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 10+4 వెల : 6.50






Infinity Learn

Azadi Ka Amrit Mahotsav

## తెలుగు రాష్ట్రాల్లోనే కాదు .దేశంలోనే టాప్ 10 లోపు 40% ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే. మరెవ్వరికీ లేవు!

ఓపెన్ కేటగిరీలో ఆలిండియా టాప్ 10లోపు 40% ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య వే! మరెవ్వరికీ లేవు!!

JEE-MAIN 2022 ఫలితాలు

- 1 All India RANK (OBC) — MENDA HIMA VAMSI, Appl. No. 220310349770
- 5 All India Open Category RANK (300/300 MARKS) — MRINAL GARG, Appl. No. 220310169764
- 6 All India Open Category RANK (300/300 MARKS) — P. RAVI KISHORE, Appl. No. 220310171727
- 7 All India Open Category RANK — MENDA HIMA VAMSI, Appl. No. 220310349770 (Sri Chaitanya School Student)
- 9 All India Open Category RANK — PALLI JALAJAKSHI, Appl. No. 220310521238 (Sri Chaitanya School Student)

JEE-MAIN | JEE-ADVANCED
LONG-TERM 2023
అడ్మిషన్లు జరుగుచున్నవి

మొదటి బ్యాచ్ క్లాసులు
12 ఆగష్టు 2022
నుండి ప్రారంభం

Scan QR Code for Website

### ఆలిండియా ఓపెన్ కేటగిరీలలో టాప్ 100లోపు 22 ర్యాంకులు

| Rank | Name | Appl. No. |
|---|---|---|
| 13 | JASTI YASHWANTH V V S | 220310183262 |
| 16 | P. KARTHIKEYA | 220310172697 |
| 19 | B.S.N.VENKATA ADITYA | 220310185833 |
| 20 | KANISHK SHARMA (DLP) | 220310457207 |
| 22 | KOYYANA SUHAS | 220310404438 |
| 25 | DARISIPUDI SARANYA | 220310635575 |
| 32 | A. ANIL AGRAWAL (DLP) | 220310270785 |
| 44 | BHOGI SIRI | 220310619900 |
| 51 | ADITYA AJEY (DLP) | 220310343290 |
| 57 | N. VENKATESWARA REDDY | 220310468893 |
| 62 | NAMAN GOYAL | 220310247206 |
| 70 | J. SAI CHARITHA | 220310087754 |
| 76 | SANKALP MITTAL | 220310134941 |
| 80 | N. SAI AJAY | 220310613457 |
| 82 | D. JOHN JOSEPH | 220310225887 |
| 84 | E.S. CHANDRA CHOWDARY | 220310600995 |
| 96 | C. RAKESH KUMAR REDDY | 220310331517 |
| 99 | YAGYA GOYAL | 220310179817 |

### ఆల్ కేటగిరీలో టాప్ 10 లోపు 20 ర్యాంకులు

| RANK | Name | APPL.No. |
|---|---|---|
| 1 | MENDA HIMA VAMSI | 220310349770 |
| 1 | P KARTHIKEYA | 220310172697 |
| 1 | D JOHN JOSEPH | 220310225887 |
| 2 | PALLI JALAJAKSHI | 220310457207 |
| 3 | ARPIT ANIL AGRAWAL | 220310270785(DLP) |
| 3 | PUSHADAPU DEEPIKA | 220310277772 |
| 3 | KAKARA JASHWANTH | 220310236944 |
| 4 | KOYYANA SUHAS | 220310404438 |
| 4 | BHOGI SIRI | 220310619900 |
| 4 | NUTHAKKI RITHIK | 220310370179 |
| 5 | MANDALA RAHUL | 220310260401 |
| 5 | MRINAL GARG | 220310169764 |
| 6 | MADHAVA SAI G | 220310393715 |
| 6 | GOLLA SAI HARSHITH | 220310072058 |
| 6 | N VENKATESWARA | 220310468893 |
| 6 | P RAVI KISHORE | 220310171727 |
| 7 | MENDA HIMA VAMSI | 220310349770 |
| 9 | ADITYA AJEY | 220310343290(DLP) |
| 9 | N SAI AJAY | 220310613457 |
| 10 | E SARATH CHANDRA | 220310600995 |

| ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు | ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు | ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు | ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు | జేఈఈ అడ్వాన్స్‌డ్ 2020లో అర్హత సాధించిన ర్యాంకులు |
|---|---|---|---|---|
| 22 ర్యాంకులు | 128 ర్యాంకులు | 124 ర్యాంకులు | 601 ర్యాంకులు | 15832 |

శ్రీచైతన్య విద్యాసంస్థలు
www.srichaitanya.net
For more details, contact: 040-66 06 06 06

వార్త

ఓర్పు వేదనగానే ఉంటుంది. కాని దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# అడవి తల్లి ఒడిలోనే ఆదివాసులకు భద్రత!

**ఏలికలకు ఆదివాసీలపట్ల నిజమైన ప్రేమను కలిగి ఉంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కల్పిస్తూ చట్టాలు అమలు చేయాలి. కనీస వసతులు అయినా కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్య సౌకర్యాలు కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి వనరులను దోచుకోవడానికి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి శ్రీకారం చుట్టడం నీటిలోని చేపను ఒడ్డున వేసిన చందమే. ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అటవీ చట్టాల సవరణలను రద్దు చేసి, అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలను తక్షణమే అందచేయాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అర్థం ఉంటుంది.**

తరుణి

అడవియే ఆధారం, కన్నతల్లి జన్మనిస్తే అడవి తల్లి బతుకునిస్తుంది. తరతరాలుగా ఆదివాసీలు అడవిలోని పండ్లు, ఫలాలు, కందమూలాలు, తింటూ ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న పర్యావరణ ప్రకృతి ప్రేమికులు. తాత ముత్తాతల కాలం నుండి అడవిని నమ్ముకుని అడవిని జీవనాధారంగా చేసుకొని బతుకు వెళ్లదీస్తున్న దేశ మూలవాసులు. ప్రత్యేకమైన సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు కలిగి ఉండి భారతదేశంలో అనాదిగా నివసించిన మొదటితరం సభ్యులు గిరిపుత్రులే. భారత రాజ్యాంగంలో ఐదవ, ఆరవ షెడ్యూల్డ్ గిరిజన ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా, అక్కడ నివసించే వారిని షెడ్యూల్డ్ తెగలుగా పేర్కొన్నారు. భారత దేశంలో 35 తెగలు ఉన్నాయి. షెడ్యూల్డ్ ప్రాంతాలలో విస్తారమైన ఖనిజ సంపద, సహజ వనరులను కలిగి ఉన్నాయి. పోడు వ్యవసాయం, పశుపోషణ, వేట, తేనె, చింతపండు, జిగురు, ఉసిరి, నేరేడుపళ్లు వంటి అటవీఉత్పత్తుల సేకరణను ప్రధాన వృత్తి కలిగి అడవి తల్లిఒడిలో పెరుగుతున్న కొండమల్లెలు. ఒకరి హక్కులకు ఒకరు భంగపరుచుకోకుండా సామరస్యంగా కల్మషం లేకుండా జీవించే అమాయకులు. నీతికి నిజాయితీకి మారుపేరు. డబ్బు జబ్బు లేకుండా స్వయం సమృద్ధిగా జీవితాలను కొనసాగించే వారు. ఆంగ్లేయులు రాకముందు ఆదివాసీలు స్వయం ప్రతిపత్తి స్వయం సమృద్ధిని కలిగి ఉండేవారు. వ్యవసాయ భూమితో ప్రత్యేక అనుబంధాన్ని కలిగి ఉన్న ఆదివాసీ గిరిజనులు భూమిని వాణిజ్యపరంగా కాకుండా వారసత్వ సంపదగా భావిస్తారు. అటువంటి ఆదివాసీల జీవితాలలో దాడులు, అలజడులు, సృష్టించడం జరుగుతుంది. బ్రిటిష్ పాలనలో వచ్చిన అటవి చట్టాలు, నేటి ప్రభుత్వ విధానాలు, అధికారుల ఆకృత్యాలు అడవి బిడ్డల బతుకులను చిందరవందర చేస్తున్నాయి. భూములు కోల్పోయి దిక్కులేని పక్షులు అవుతున్నారు. తినడానికి తిండి లేక ఉండడానికి గూడు లేక, కట్టుకోవడానికి బట్టలేక ఇంకా ఒంటిమీద చాలిచాలని బట్టతో తనువులను వెళ్లదీస్తున్న గిరిపుత్రులు. బతుకుతెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్లడంతో తమ ప్రత్యేక జీవనవిధానాన్ని కోల్పోవాల్సి వస్తుంది. జల్ జంగల్ జమీన్‌పై తమ ఆధిపత్యాన్ని కోల్పోవడంతో తీవ్ర అశాంతికి గురిఅవుతున్నారు. మొదటగా భూమి కోసం భుక్తి కోసం, విముక్తి కోసం ఆంగ్లేయులతో అడవిని సహజ వనరులను, సంపదను కాపాడుకోవడానికి పోరాటం, నేడు తమ జీవన అస్తిత్వం కోసం ఆరాటపడవలసి వస్తుంది. అనాదిగా కలప వ్యాపారులు, భూస్వాముల వడ్డీ వ్యాపారుల చేతిలో నిరంతరం దోపిడీకి బలి అవుతూనే ఉన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని నిజాయితీని ఆసరాగా చేసుకొని అనేకరకాలుగా దోపిడీకి పాల్పడుతూ, ఖనిజాల వెలికితీతకు గనులను విస్తరించడం, అభివృద్ధి పేరిట అటవీ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, ప్రస్తుతం హరితహారం పేరిట గిరిజనుల భూములను నిర్బంధంగా సేకరిస్తూ ఉండడంతో దేశ, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలు అల్లాడిపోతున్నారు. తమ జీవనోపాధి కోసం, తమ ఉనికి కోసం దిక్కులేని పరిస్థితుల్లో దోపిడీ పీడనలను ఎదిరించి పోరాటాలు చేయవలసి వచ్చింది. అటువంటి పోరాటాలలో రాంజీగోండు తిరుగుబాటు, కొమురం భీం తిరుగుబాటు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి గ్రామంలో 1981 ఏప్రిల్ 20న జరిగిన ఘటనలు గిరిజన భూముల అన్యాక్రాంతంపై, అన్యాయాలపై తుడుందెబ్బ సత్తాను చాటినవి. ప్రస్తుతం ప్రతి రోజు భూములను, పంటలను కాపాడుకోవడానికి ఆదివాసి స్త్రీలు, పురుషులు నిత్యం సంఘర్షిస్తున్న వైనం కనిపిస్తూనే ఉంది. తెలంగాణ సామాజిక నిర్మాణంలో ఆదివాసీలకు కీలక పాత్ర ఉంది.




నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

2011 జనగణన ప్రకారం తెలంగాణలో గిరిజన జనాభా శాతం 9.08 శాతం. దేశవ్యాప్తంగా ఎనిమిది శాతంగా 10 కోట్లకు మందికిపైగా ఆదివాసులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 9వ షెడ్యూల్ ప్రాంత జిల్లాలైన ఆదిలాబాద్ మంచిర్యాల నాగర్ కర్నూల్ ఆసిఫాబాద్ వరంగల్ మహబూబాబాద్ ములుగు, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 1180 గ్రామాలు, 1229 గ్రామ పంచాయతీలున్నాయి. ఈ ప్రాంతాల అభివృద్ధికోసం దండిగా నిధులు కేటాయించి ఆదివాసీల అభివృద్ధికోసం నాగరిక సమాజంతో సమానంగా అభివృద్ధిపరిచి వారి జీవన ప్రమాణాలను పెంచాలనేదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, గిరిజనుల అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం 2021-22 ఏడాదికి 11,516.21 కోట్ల బడ్జెటును, ప్రత్యేకంగా ట్రైబల్ సబ్ప్లాన్ నిధులను కూడా వెచ్చిస్తున్నట్లు చెప్పినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ సంబరాల సందర్భంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు ఆదివాసిల బతుకు అస్తవ్యస్తంగా మారింది. కనీసం ఆదివాసీ మహిళల పురిటినొప్పులకు ఆస్పత్రికి తీసుకువెళ్లడానికి కనీస రోడ్డు సౌకర్యం లేక, రోడ్డు మీదనే ప్రసవించిన సందర్భాలు కోకొల్లలు. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో బయటి ప్రపంచంతో సంబంధాలుతెగిపోయాయి. విద్యావైద్య సౌకర్యాలు అంతంత మాత్రమే. నిజాం కాలంలోనే హైమండార్ఫ్ నివేదిక ప్రకారం 1946లోనే దోపిడీ నుంచి ఆదివాసీలను రక్షించడానికి ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులరైజేషన్ ప్రారంభించినప్పటికీ, 2006లో అడవి హక్కుల చట్టం తెచ్చినప్పటికీ పోడు భూముల సమస్యనిత్యం రగులుతూనే ఉంది. 1956లో గిరిజన కోపరేటివ్ సొసైటీలను, 1973-74లో ఐటిడిఏలను స్థాపించినప్పటికీ ఆదివాసులు భివృద్ధికి ఆమడదూరంలోనేఉన్నారు. ఆదివాసుల విద్యాభివృద్ధికి తోడ్పడిన ఆశ్రమ పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా, ఉపాధ్యాయుల కొరతతో, భౌతిక వసతుల లేమితో నాణ్యమైన విద్య, భోజన సదుపాయాలు కొరవడి కొట్టుమిట్టాడుతున్నాయి. ఇటీవల ఆశ్రమ పాఠశాల హాస్టళ్లలో కలుషితాహారం తిన్నా పలువురు విద్యార్థులు ఆస్పత్రుల పాలైన సంగతి విదితమే. ఇదిలావుండగా ఈ మధ్యకాలంలో నయా ఉదారవాద విధానాల వెలుగులో బహుళజాతి సంస్థలకు అటవీ వనరులను దోచిపెట్టడానికి ప్రభుత్వాలు తహతహలాడుతున్నాయి. ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి పేరిట అటవీ హక్కులకు తూట్లు పొడుస్తూ నూతన నిబంధనలతో సవరణల పేరిట అటవీ హక్కు చట్టాలను కాలరాసి అడవి నుండి ఆదివాసులను తరిమి, వారికి ఉనికి లేకుండా చేయడానికి పార్లమెంట్‌సాక్షిగా ప్రయత్నాలు కొనసాగుతుండడం విచారకరం. ఒకవైపు సామాన్య ప్రజల సంక్షేమమే మా ధ్యేయమని గతంలో రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేరిట దళితులకు అత్యున్నత పదవి అందించామని, ప్రస్తుతం ఆదివాసిబిడ్డ ద్రౌపతిముర్ముకు రాష్ట్రపతి పదవి అందించామని, దీంతో ఆదివాసుల సంక్షేమం అభివృద్ధి తారాస్థాయికి చేరిందని, చేరుతుందని ప్రచారం కొనసాగిస్తూ, మరోవైపు అడవినుండి దూరంచేసి అమాయకపు ఆదివాసీల అస్తిత్వాన్ని రూపుమాపేందుకు చర్యలు ఉండటం ఇబ్బందికరం. ఒకరికో ఇద్దరికో అత్యున్నత పదవులు కట్టబెట్టినంత మాత్రాన సామాజిక వర్గాల ప్రజలకు ఒరిగినది ఏమీలేదని గత అనుభవాల ద్వారా తెలుస్తున్నది. ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయో అర్థం చేసుకోలేనంతకాలం ప్రజలు మోసపోతూనే ఉంటారని కార్ల్‌మార్క్స్ అన్నట్లు తమ ఆలోచనలకు సంబంధించిన వారికి పాలక వర్గాలు పదవులు కట్టబెట్టి, ఆయా సామాజికవర్గాల ప్రజలకు మేలు చేశామని, అభివృద్ధిపరిచామని ప్రచారం చేస్తుండడం ఆశ్చర్యకరం. ఒకవైపు కాళ్ల కిందభూమిని లాగేసుకుంటూ వారి జీవన భద్రతకు రక్షణ లేకుండా వారి మనుగడకే ముప్పు తలపెట్టేలా ప్రభుత్వవిధానాలు, చట్టాల సవరణలు చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఏలికలకు ఆదివాసీలపట్ల నిజమైన ప్రేమను కలిగి ఉంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కల్పిస్తూ చట్టాలు అమలు చేయాలి. కనీస వసతులు అయినా కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్య సౌకర్యాలు కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. ఆదివాసీలను అడవి నుండి గెంటివేసి వనరులను దోచుకోవడానికి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి శ్రీకారం చుట్టడం నీటిలోని చేపను ఒడ్డున వేసిన చందమే. ఆదివాసుల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అటవీ చట్టాల సవరణలను రద్దు చేసి, అటవీ హక్కుల చట్టం2006 ప్రకారం సాగు చేసుకుంటున్న భూములకు హక్కుపత్రాలను తక్షణమే అందచేయాలి. అప్పుడు మాత్రమే ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి అర్థం ఉంటుంది. ●

# 'సహకారా'నికి చికిత్స అవసరం!

రైతులు, కార్మికులు, తదితర నిరుపేద వర్గాలను వడ్డీవ్యాపారులు, దళారుల కబంధహస్తాలనుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకారవ్యవస్థ రాను రాను పతనావస్థకు చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకేకాక, పట్టణాల్లో కూడా ఎన్నో పేదవర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో క్షీణదశవైపు అడుగులు వేస్తున్నదేమోననిపిస్తున్నది. సహకార రంగాన్ని మరింత పటిష్టంచేసి అన్ని వర్గాలకు ఈ సేవలు విస్తరింపచేసేందుకు పాలకులు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తున్నా ఈ రంగం ప్రాధాన్యత గూర్చి ఎంతగాచెప్పున్నా అంతకు రెట్టింపుస్థాయిలో ఈ వ్యవస్థ దిగజారిపోతున్నది. దేశవ్యాప్తంగా ఎన్నో సహకార సంఘాలు, సహకార బ్యాంకులు మూతపడ్డాయి. మరికొన్ని అదేదారిలో పయనిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే అసలు సహకారవ్యవస్థ ఉంటే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేకమంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయతను కోల్పోయిన కొన్ని సహకార బ్యాంకులు మళ్లీ ప్రజలనమ్మకాన్ని సంపాదించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. 2011-21మధ్య పదేళ్లకాలంలో గుజరాత్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లోని వివిధపట్టణాల్లో సహకార బ్యాంకులు ప్రజలకు సేవలు అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయి. అనేకప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడడం, చట్టాన్ని ఉల్లంఘించడంతో ఈ పట్టణ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు జరిమానా కూడా విధించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకనాడు పేరుగాంచిన చార్మినార్, కృషి, వాసవి, ప్రువిడెన్షియల్ లాంటి పట్టణబ్యాంకులెన్నో ఖాతాదారులను నిలువునా ముంచాయి. పట్టణరంగంలో సహకార బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామీణ రంగంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదు. వేలాది సహకార సంఘాలుమూగనోము పట్టాయి. పాలకులు ఒకపక్క ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇక కౌలు రైతుల పరిస్థితి గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా, ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనం లేకుండాపోతున్నది. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి రైతులను, కూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణ సహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆవ్యవస్థ కూడాకేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఇది ప్రధానంగా తెలంగాణప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. అపరాధవడ్డీ చెల్లించలేక ఎన్నోకుటుంబాలు వీధిన పడ్డాయి. దీనినుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులు ఇవ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితు లను అర్థం చేసుకున్న ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం1904లో సహకారవ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్యలాంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటి సారిగా కృష్ణజిల్లా, గుడ్లవెల్లూరులో 1925అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఎన్నోమార్పులు, చేర్పులతో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964సహకార చట్టం వచ్చింది. రైతులకష్టాన్ని, వడ్డీ, చక్రవడ్డీరూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులు, పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బందులు కలిగించినా రైతులకు మాత్రంవరప్రసాదంగా పరిణమించింది. ఆనాడు వడ్డీ వ్యాపారస్తులకు చెందిన వ్యక్తులు డబ్బులువసూలు చేయడంలో ఎంత కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలుకథలుగా చెప్పుకుంటారు. వంటపాత్రలు, వ్యవసాయ పనిముట్లు ఎత్తుకెళ్లేవారు. మొత్తమమీద గ్రామీణరంగంలో సహకార పరపతి వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశం నుండే కాదు ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీకి అధ్యయనం కోసం ఎంతో మంది విదేశీ ప్రతినిధులు వచ్చివెళ్లేవారు. అవేకాదు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ జోక్యం పెరగడం, ఆదాయవ్యయాలతో సంబంధంలేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు. ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. చివరకు అనేక బ్యాంకులు, సొసైటీలు అప్పులు ఊబిలో కూరుకుపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

ఇతరుల నుండి నీవు ఏమి ఆశిస్తావో దానినే నీవు ఇతరులకు చేయడం నిజమైన మానవధర్మం.



వివేకానంద

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

# కేంద్రంపై వర్గీక'రణా'నికి సిద్ధం కావాలి!

సంపత్ గడ్డం

తరతరాల అంతరాలు తొలగిపోవడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల వ్యవస్థ వల్ల బడుగు, బలహీన వర్గాలకు ఊపిరిగా మారినప్పటికీ ఇంకా సామాజిక అంతరాలు మాత్రం తొలగిపోవడం లేదు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వాన్ని సాధించకుండా అనేక వర్గాలు వెనుకబాటుకు కారణం అవుతున్నాయి. అందులో ముఖ్యంగా దళితుల్లో అసమానతులు ఆధునిక కాలంలోనూ అవకాశాలు, సమానత్వాన్ని, రాజకీయ, ఉద్యోగ అవకాశాలతోపాటు ఆర్థిక స్వేచ్ఛకు ఆమడదూరంలో ఈవర్గం తరతరాలుగా వెనుకబాటుకు కారణం అవుతూనే ఉంది. దళిత వర్గాల్లో సామాజిక స్పృహ, చైతన్యం లేక ఇంకా అంధకారంలోనే జీవించాల్సిన స్థితిగతులు దాపురించాయి. భారతదేశంలో జరిగిన అనేక పోరాటాల చరిత్ర తెలిసిన సంగతులే. అయితే సామాజిక దొంతరలు తొలగించేందుకు అవసరమయ్యే రిజర్వేషన్లు సంపూర్ణంగా వెనుకబడిన వర్గాలకు అందినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా ఈ వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అటువంటి అభివృద్ధి విషయంలో కేంద్రం నాన్చుడు వైఖరివల్ల ఎస్సీ వర్గీకరణ అంశం రోజురోజుకు కనుమరగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన సామాజిక అంశమని గతంలోనే ఉషామెహ్రా కమిషన్, జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌లు సైతం సూచించి అప్పటి కేంద్ర ప్రభుత్వాలకు నివేదికలు ఇచ్చాయి. దళిత వర్గాల్లో అంతరాలు తొలగించడానికి వర్గీకరణ అవసరమని స్పష్టం చేసినప్పటికీ కేంద్రనిర్లక్ష్య వైఖరుల వల్ల ముఖ్యంగా దళిత జనాభాలో అధికంగా ఉన్న కొన్నివర్గాల ప్రజలు తీవ్రమైన అంధకారంలోకి జారుకునే పరిస్థితి ఏర్పడుతుంది. తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజెపి కేంద్రప్రభుత్వం ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల సమయంలో తప్పా మిగతా సమయంలో వర్గీకరణపై మాట్లాడకపోవడం నిజంగా ఆ వర్గం వారిని అణచివేయడమే అని స్పష్టం అవుతుంది. వర్గీకరణ న్యాయపరమైన అంశమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ కేంద్రం వర్గీకరణపై ఎటూ తేల్చకపోవడంతో ఆ వర్గంవారు అన్ని రంగాల్లో నష్టపోవాల్సి వస్తోంది. కేంద్రం అనవసరమైన చట్టాలను తెచ్చి సంవత్సరం కాలంగా రైతులను ఇబ్బంది పెట్టే మూడు చట్టాలు తెచ్చింది. ఏడాదిపాటు వీరోచితంగా చేసిన రైతాంగ పోరాటంతో కేంద్రం వెనక్కితగ్గి ఆ చట్టాలను రద్దుచేసిందంటే ఢిల్లీ నడిబొడ్డున రైతులు చూపిన పోరాటపటిమ ఎంత శక్తివంతమైనదో అర్థంఅవుతుంది. కేంద్ర ప్రభుత్వం అనేక చట్టాలు ప్రజలు వ్యతిరేకించిన నోట్లరద్దు, ఎన్ఆర్సీ, జీఎస్టీ తదితర చట్టాలను తెచ్చి అమలు చేస్తోంది. వీటినిఎవరూ డిమాండ్ చేయకపోగా వ్యతిరేకించినప్పటికీ కేంద్రం మొండిగా పార్లమెంటులో బిల్లుపెట్టి చట్టాలు చేసింది. అలాగే 10 శాతం ఈబ్లుఎస్ వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసే నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ చట్టం ఊత మిచ్చేలా చేయడం బాగానే ఉంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి 2018లో ఎన్నికల మేనిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని సైతం చేర్చారు. ఓవైపు అధిక ధరలు, మరోవైపు రాజకీయ అధికారమే ధ్యేయంగా కేంద్ర సర్కారు తీరు ఉంది. రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలను కూల్చడం, రాష్ట్రాలకు సరైన సహాయాలు అందించకుండా పక్షపాతం వహించడం అత్యంత దౌర్భాగ్యం. సామాన్యుడు, పేదవారు బతకలేనంత భారమైన బతుకులను చేశారు. సచ్చిన శవం స్మశానానికి వెళ్లాలంటే జీఎస్టీ కడితేనే ఆ కాడు కాలాల్సిన పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనా ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుపెట్టి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంపిలు గతంలోనూ ఈ అంశాన్ని లేవనెత్తినప్పటికీ కేంద్రం పట్టనట్లుగా దాటివేయడం శోచనీయం. పార్లమెంటులో వర్గీకరణపై పోరు చేయాల్సిన అవవరం ఎంతైనా ఉంది. పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టేందుకు ఒత్తిడి తీసుకురావాలి. ●

# ప్రజావాక్కు



## సమాజం స్పందించాలి

తన అభ్యంతరకర వీడియోకాల్ బయటకు రావడంతో దిక్కుతోచని హిందూపురం పార్లమెంటు సభ్యుడు కమ్మకులస్తుల కుట్రగా అభివర్ణించడం అతని అహంకారానికి పరాకాష్ఠ అని చెప్పాలి. రాజకీయ పార్టీలు ఇలాంటి పోకడలను ప్రోత్సహిస్తుంటే సమాజం చూస్తూ మిన్నక ఉండకూడదు. అసలా వీడియోనే సభ్యసమాజం తలదించుకునేలా ఉంది. అదీ ఓ పార్లమెంటు సభ్యుడిది కావడం చరిత్రలో ఇదే మొదటిసారి. ఆయనపైఇప్పటికే పలుక్రిమినల్ కేసులు నమోదు అయి ఉన్నాయి. మరి అవి ఎవరి కుట్రతో నమోదు అయ్యాయి. సమాజం ఇటువంటివికృత పోకడలపై గట్టిగా స్పందించాలి. ఇలాంటి వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవడం ప్రజలతప్పు. రాజకీయ పార్టీలు మనుగడ కోసం కులద్వేషాలు రెచ్చగొట్టడం గర్హనీయం!

-జి.భారతి, ఏలూరుజిల్లా

## చెల్లని ఓట్లపై జాగ్రత్త

రాష్ట్రపతి ఎన్నికల్లో చెల్లని ఓట్లు నమోదు కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. దేశం మొత్తం మీద 53 ప్రజాప్రతినిధులు చెల్లని ఓట్లువేశారు. అందులో 15మంది ఎంపిలు, 38 మంది వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు ఉన్నారు. తెలంగాణ నుంచి కూడా ఒక ఎమ్మెల్యే చెల్లని ఓటు వేయడం జరిగింది. ఐదేళ్ల క్రితం 2017 జులైలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలో దేశవ్యాప్తంగా 77 చెల్లని ఓట్లు నమోదయ్యాయి. ఈసారి బ్యాలెట్ పేపర్‌లో ఉన్నదిఇద్దరే అభ్యర్థులు. అయినా మన ఓటరు మహాశయులు పొరపాటు చేశారు. ఒకప్పుడు చట్టసభల్లో చదువుకొనని వారి ప్రాతినిధ్యం ఉండేది. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అయినా ఓటుహక్కుకూడా సద్వినియోగం చేసుకోవడం తెలియని ప్రజాప్రతినిధులు ప్రజలకుఏపాటి సేవలు అందించగలరు. త్వరలో జరగబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనైనా చెల్లని ఓట్లు నమోదు కాకుండా కేంద్రఎన్నికలసంఘం అధికారులుచర్యలు చేపట్టాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## సంక్షేమం ఓ బూటకం!

రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించవలసిన నిధులను జమ చేయకపోవడంతో రెండు లక్షల మంది గర్భిణులు అయిదువేల రూపాయల సహాయాన్ని కోల్పోయారు. అలాగే అన్న క్యాంటీన్లలోఅవినీతి జరిగిందని, నిగ్గుతేల్చి తిరిగిప్రారంభిస్తామని నమ్మబలికారు. మూడు సంవత్సరాలు గడిచినా అతీగతీ లేదు. పేద ముస్లింల వివాహ సందర్భంగా దుల్హన్ పథకం ద్వారా ఇచ్చే రూ.50వేలులక్షకు పెంచుతామని అసలు పథకాన్నే అటకెక్కించారు. మరల సమీక్షించి అమలుచేస్తామని ప్రకటనలు చేస్తారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వృద్ధులకు రాయితీ కల్పించాలి

సామాన్య ప్రజలు దూర ప్రయాణం చేయాలంటే ఏకైక మార్గం రైలు ప్రయాణం మాత్రమే అందుబాటులో ఉంది. కొంత మందికి బస్ ప్రయాణం పడనివారు కూడా రైలు ప్రయాణం చేస్తుంటారు. కానీ రైల్వేస్టేషన్‌లలో వృద్ధులు, వికలాంగులు ఫ్లాట్‌ఫారం మారేందుకు కొన్ని రైల్వేస్టేషన్లలో లిఫ్ట్ సౌకర్యం ఉంది. కానీ అవి స్టేషన్ రద్దీగా ఉన్న సమయాల్లో పనిచేయడం లేదు. వీల్ చైర్ కొరకు స్టేషన్ మాస్టర్లను సంప్రదిస్తే వారు సరి అయిన సమాధానం చెప్పడం లేదు. చివరకు రైల్వే కూలీలను సంప్రదిస్తే ప్రకటించిన చార్జీల కన్నా ఎక్కువ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఒక్కొక్కసారి రైల్వే టికెట్ ధర కన్న ఎక్కువ ఈ వీల్ చైర్‌కు చెల్లించవలసి వస్తుంది. వృద్ధుల పట్ల రైల్వేవారు ప్రశాంతంగా ప్రయాణం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. అలాగే వృద్ధులకు రాయితీలు కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ఎందుకీ సమావేశాలు?

కాంగ్రెస్ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు పొరపాటున నోరు జారి రాష్ట్రపతిని ఏదోమాట అన్నాడనిబిజెపి సభ్యులు, మంత్రులు లోక్‌సభలో నానాయాగీ చేశారు. వివాదాలతో హోరెత్తించారు సభాకార్యక్రమాలు జరగకుండా చేశారు. కాంగ్రెస్ సభ్యుడు క్షమాపణ చెప్పాలంటూ పట్టుబట్టారు. ఎప్పుడు ప్రతిపక్షం చేసే పనులను ఈసారి పాలక పక్షమే చేసింది. ప్రజాసమస్యలు చర్చకు రాకుండా ప్రభుత్వమే అడ్డుపడింది. సమావేశాల మొదటిరోజు నుంచి అదే పనిచేస్తోంది. ఈ విషయంలో ప్రతిపక్షం కూడా ఏమి తక్కువ అనలేదు. రెండు పక్షాలకు చెందిన సభ్యులు లోక్‌సభలో బాధ్యతారహితంగానే ప్రవర్తించారు. ఇంతటి దానికికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి లోక్‌సభకు ఎన్నికలు జరిపించడంఎందుకు? ఏడాదికి మూడుసార్లు సమావేశాలు నిర్వహించడమెందుకు? కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం ఎందుకు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఇప్పుడేమంటారు?

ముఖ్యమంత్రితో సమావేశాల్లో సొంతపార్టీ కార్యకర్తలే మళ్లించిన పంచాయతీ నిధులను తిరిగి ఇవ్వమని, పాడైపోయిన రోడ్లు బాగుచేయమని, ఇంకా అనేక ప్రజాసమస్యలను ఏకరువు పెడుతున్నారు. మరి ముఖ్యమంత్రిగారు ఇవేసమస్యలను పత్రికలు ప్రచురిస్తుంటే ఎదురుదాడి, పరుషపదజాలంతో వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు ఒక ముఖ్యభాగం. పత్రికా కథనాలపై వాస్తవాలను నిర్ధారించుకుని తప్పులు సరిదిద్దుకోవడం పాలకుల విజ్ఞత.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# 'తొలిమెట్టు' విద్యావ్యవస్థను గట్టెక్కించేనా?

భాస్కర్ యలకంటి

కరోనాకు ముందు జాతీయస్థాయిలో జరిగిన పలు సర్వేలు ముఖ్యంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే విద్యార్థులకు కనీస సామర్థ్యాలు లేవని తేల్చడంతో ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. చదవడం, రాయడంతోపాటు సాధారణ లెక్కలు సైతం చేయలేని దయనీయస్థితిలో ఉన్నట్లు ఆ సర్వేలు పేర్కొన్నాయి. ఇంకా ఎన్నో విస్తుపోయే విషయాలను తేల్చడంతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాయి. విద్యార్థులలో నిర్దేశించిన కనీస సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికను రూపొందించడమే కాకుండా విద్యార్థులు పొందిన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసే విధంగా సరికొత్త ప్రయోగానికి పూనుకున్నాయి. జాతీయ విద్యావిధానం 2020లో ప్రాథమిక స్థాయి పిల్లల్లో గట్టి పునాది వేయాలనే ఆశయంతో 'నిపుణ్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో సామర్థ్యాలను పెంచాలనే సంకల్పంతో జాతీయ విద్యాపరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతోపాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులలో మౌలిక భాషా సామర్థ్యాల సాధనకు 'తొలిమెట్టు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో చదవడం, రాయడంతోపాటు అంకగణితంలో సాధారణ లెక్కలకు సంబంధించిన సామర్థ్యాలను విద్యార్థులలో పెంపొందించే ఉద్దేశ్యంతో రూపొందించిన 'త్రిపుల్ ఆర్' కార్యక్రమాన్ని కొన్నిరోజులకే అమలు చేసి పఠన సంసిద్ధతకే పరిమితం చేయడంతో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయామని విమర్శకులు వాదిస్తున్నారు. దీన్ని అధిగమించే విధంగా 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి రూపొందించింది. గతంలో పూర్వ తరగతి సామర్థ్యాలపై పూర్తి పట్టు సాధించలేకపోయినా కొత్త ఏడాదికి బోధన సాగించేవారు. ఇప్పుడు దానికి భిన్నంగా సామర్థ్యాల సాధన, మదింపు చేపట్టనున్నారు. విద్యాసంవత్సరం మొత్తం 220 పనిదినాలలో 140 రోజులు తొలిమెట్టు ప్రణాళికను అమలు చేయనున్నారు. వారానికి ఆరు రోజుల పనిదినాలలో ఐదు రోజులు బోధనాభ్యసన ప్రక్రియలు చేపట్టి చివరి రోజు ఆ వారానికి సంబంధించిన మూల్యాంకనం చేపడతారు. పిల్లల స్థాయిని గుర్తించి కనీస సామర్థ్యాల సాధనతో ప్రారంభించిన తరగతికి చెందిన సామర్థ్యాల అభ్యసన ఫలితాలు సాధిస్తారు. తరగతి పెరిగే కొద్దీ సామర్థ్యాల



కొనసాగింపు అనేది అంతర్లీనంగా ఉంటుంది. అంటేపూర్వ తరగతి సామర్థ్యాలను కొనసాగిస్తూ కొత్త తరగతి బోధన కొనసాగిస్తారు. దానికి అనుగుణంగా కృత్యాధార బోధన కోసం వార్షిక, వార, కాలాంశ ప్రణాళికలు రూపొందించుకోవడానికి విద్యాశాఖ రూపొందించిన కరదీపిక సహాయకారిగా నిలుస్తున్నదని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రాథమిక స్థాయిలో భాష, గణితం, పర్యావరణ విద్య వేర్వేరు కావని భాషాగణిత సామర్థ్యాల సాధన ప్రధాన నినాద పునాదుల మీదనే తొలిమెట్టు కార్యక్రమం అమలు కానుంది. అంటే గణిత బోధనలో భాషా నైపుణ్యాలు అంతర్లీనంగా పెంపొందించబడతాయి. గణితంతోపాటు ఏ సబ్జెక్టును అభ్యసనం చేయాలన్నా భాష కీలకపాత్ర పోషించడం, దానికి అనుగుణంగా తొలిమెట్టు కార్యక్రమం కూడా భాషా నైపుణ్యానికి ప్రాధాన్యత ఇస్తుండడంతో విద్యావేత్తలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నారు. ప్రస్తుతం కనీస పరిజ్ఞానస్థాయి కన్నా దిగువన 52 శాతం మంది విద్యార్థులున్నారని చాలా సర్వేలు వక్కాణిస్తున్న నేపథ్యంలో తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపర్చడంతో విద్యానావకు చుక్కానిలా దోహదపడనున్నదని మేధావులు సైతం అభిప్రాయపడుతున్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయవర్గాలు స్వాగతిస్తూనే విద్యావ్యవస్థలో కొన్ని ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను ఏకరువు పెడుతున్నాయి. ఒకే పాఠశాలలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, 317 జీవో వల్ల ఇప్పటికీ కొన్ని సమస్యలు అపరిష్కృతంగా ఉండడం, మన ఊరు, మన బడికి నిధులు కేటాయింపు పూర్తిస్థాయిలో లేకపోవడం, సకాలంలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందకపోవడం, ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టకపోవడం వంటి విషయాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మీద తీవ్రప్రభావం చూపనుందని, అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాలు ఒకపక్క డిమాండ్ చేస్తున్నాయి. ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, నాణ్యమైన పౌష్టికాహారం పిల్లలకు అందించినప్పుడే వారిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించబడతాయని విద్యామనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు మరోపక్క అభిప్రాయపడుతున్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేదా సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడడమే కాకుండా పాఠశాలలో కనీస మౌలిక వసతులు, బాలికలకు ప్రత్యేక శౌచాలయాలు, తాగునీటి వసతి కల్పించి పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తుల్ని, నైపుణ్యాలను వెలికితీసి అంతర్జాతీయ స్థాయిలో శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మరలేలా ప్రోత్సహించవచ్చు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేసే విధంగా తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధికి పునాది కావాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

9-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 190, పేజీలు : 10+4 వెల : 6.50


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



చివరిరోజు కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ దుమ్మురేపింది. సోమవారం మరో నాలుగు పతకాలు భారత్ సొంతం అయ్యాయి. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో పివి సింధు, లక్ష్యసేన్‌లు బంగారు పతకాలు సాధించారు. సింధుకు మ్యాచ్‌లో ఎడమచీలమండపై గాయమైనాకూడా తన పోరును ఆపలేదు. 20 ఏళ్ల లక్ష్యసేన్ బ్యాట్మింటన్ విభాగంలో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్‌కు దూసుకువెళ్లిన భారత ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, రాంకిరెడ్డి, చిరాగ్‌శెట్టి జోడీ, ఇంగ్లండ్ ఆటగాళ్లయిన బెన్‌లేన్, సీన్ వెండీల జోడీపై వరుసగా రెండుమ్యాచ్‌ల్లోను 21:15, 21:13తేడాతో విజయం సాధించింది.

# భారత్ 'బంగారం'

## కామన్వెల్త్‌క్రీడల్లో భారత్‌కు 'పసిడి' పంటలు

### బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో సింధు, లక్ష్యసేన్‌కు గోల్డ్

### డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, రాంకిరెడ్డి

### టేబుల్‌టెన్నిస్‌లో శరత్‌కమల్ ఆచంటకు గోల్డ్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో చివరిరోజు భారత్ చెలరేగింది. బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో అటు పివిసింధు, లక్ష్యసేన్‌లు బంగారుపతకాలు సాధించారు. సింగిల్స్ ఫైనల్‌లో గోల్డ్‌మెడల్‌సాధించింది. కెనడా బ్యాడ్మింటన్‌స్టార్ మిచెల్‌లీను వరుసగేమ్‌లలో మట్టికరిపించింది. మరోసెట్ మిగిలి ఉండగానే విజయం నమోదు చేసింది. సింధుకు మ్యాచ్‌లో ఎడమచీలమండపై గాయమైనాకూడా తన పోరును ఆపలేదు. గోల్డ్‌కోస్ట్‌లో తనను ఓడించినమిచెల్ లీనే దెబ్బకుదెబ్బతీసి సింధు లెక్కసరిచేసింది. తన కోచ్ పార్క్‌టేసాంగ్‌ని కౌగలించుకుంది. ఇక సింధు గెలుపుతో మ్యాచ్‌నుప్రత్యక్షంగా వీక్షించిన అభిమానులు కేరింతలతో సంబరాలుచేసుకున్నారు. కామన్‌వెల్త్ గేమ్స్‌లో సింధుకు ఇది మూడో సింగిల్స్ పతకం. ఆ తర్వాత మరో నాలుగు పతకాలు భారత్ సొంతం అయ్యాయి. ఇక 20 ఏళ్ల లక్ష్యసేన్ బ్యాట్మింటన్ విభాగంలో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం సాధించాడు. మలేసియాకు చెందిన యోంగ్‌చేతిలో 19:21తో ఓపెనింగ్‌సెట్ కోల్పోయినా లక్ష్యసేన్ అద్భుతంగా చివరి రెండుసెట్లలో పుంజుకుని ఆడాడు. రెండోసెట్లోకూడా 8:9తో లక్ష్యసేన్ వెనుకబడ్డాడు. అయితే గంటకుపైగా హోరీహోరీగాసాగిన ఫైనల్‌లో లక్ష్యసేన్ లయ అందుకుని గెలిచాడు. 13 పాయింట్లను సాధించి గెలిచాడు. మూడోసెట్‌లోను అప్రతిహత పోరుతో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించాడు. ఫైనల్‌లో 19:21, 21:9, 21:16 సెట్ల విజయాలతో పతకం సులువుగా అందుకున్నాడు. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫైనల్‌కు దూసుకువెళ్లిన భారత ≫7

# భూ ఆక్రమణలపై కొరడా

## సర్కారు భూములు ఆక్రమించినవారి వివరాలివ్వాలని హైకోర్టు ఆదేశం

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కట్టడాలు సాగించే వారిపై హైకోర్టు ధర్మాశాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆ మేరకు ప్రభుత్వ న్యాయవాదులను ఆదేశించింది. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఎలా భవనాలు నిర్మిస్తారని, ఇదేలా సాధ్యమని, అధికార యంత్రాంగం ఏమీ చేస్తుందని ప్రశ్నించింది. భూఆక్రమణలపై ఏలూరు జిల్లా కలిదిండి మండలానికి చెందిన చాపత్తిన రాజు హైకోర్టు పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై సోమవారం ఏపీ హైకోర్టులో జస్టిస్ ఆకుల శేషసాయి, జస్టిస్ వి.శ్రీనివాస్‌తో ధర్మాసనం విచారించింది. కేసులు ఫిర్యాదుదారు తరుపన న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ ధర్మాసనానికి వాదనలు విన్పించారు. రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిలో అక్రమణదారులు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు, ప్రభుత్వ అధికారులకు నివేదించినా చర్యలు లేవని న్యాయవాది శ్రవణ్‌కుమార్ ధర్మాసనానికి తెలిపారు. ఆక్రమణలపై రెవెన్యూ, పంచాయతీ, ప్రభుత్వ న్యాయవాదుల వివరణ ఇవ్వాల్సిందిగా ధర్మాసనం ఆదేశించింది. కేసు విచారణను హైకోర్టు రెండువారాలకు వాయిదా వేసింది.

# బంగాళాఖాతంలో వాయుగుండం

## భారీ వర్షసూచన

**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వెంబడి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ అల్పపీడనం రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశమున్నట్టు తెలిపింది. ఇది ఒడిశా, చత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశమున్నట్టు పేర్కొంది. మంగళవారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు, కురుస్తాయన్నారు. మంగళవారం, బుధవారాలు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. బుధవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# పార్లమెంటు నిరవధిక వాయిదా

9లో



సోమవారం రాజ్యసభలో చైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు

# వెంకయ్య సేవలు అందరికీ ఆదర్శం

## వీడ్కోలు సమావేశంలో ప్రశంసించిన ప్రధాని మోడీ

### రాజ్యసభలో కంట తడిపెట్టిన వెంకయ్య

### ఉద్విగ్నంగా సాగిన కార్యక్రమం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రాజ్యసభలో భావోద్వేగం నిండుకుంది. చైర్మన్ హోదాలో వెంకయ్య వీడ్కోలు కార్యక్రమంలో ప్రధానితో సహా పలువురు సభ్యులు ఆయన సేవలను ప్రశంసించారు. చైర్మన్ సీట్లో ఉన్న వెంకయ్య సభ్యుల ప్రసంగం సమయంలో భావోద్వేగానికి గురయ్యారు. కంటతడి పెట్టారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సేవలు అంకిత భావంపైనే ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. సభకు ఇది అత్యంత భావోద్వేగపరమైన క్షణంగా ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. వెంకయ్య నాయుడు కొత్త తరంతో అనుసంధానమయ్యారని ప్రధాని ప్రశంసించారు. ఆయన పని విధానం స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఏ బాధ్యత అప్పగించినా వెంకయ్య దానిపైన పెట్టే శ్రద్ధ, చూపించే బాధ్యత ప్రతీ ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. వెంకయ్య నాయుడు సమక్షంలో అనేక చారిత్రక ఘటనలు చోటు చేసుకున్నారని ప్రధాని వివరించారు. ఆయన అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని ప్రధాని ప్రశంసించారు. వెంకయ్య నాయుడు రాజకీయాల నుంచి విరామం తీసుకుంటున్నానని, ప్రజా జీవితం నుంచి కాదనే విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. దేశంతోపాటు ప్రజల కోసం పనిచేసే వ్యక్తులకు వెంకయ్య నాయుడు అనుభవాల నుంచి నేర్చుకొనే అవకాశం ఎప్పటికీ ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. వెంకయ్యతో కలిసి పనిచేసే అవకాశం దక్కిందన్నారు. వెంకయ్య భాష, సంభోదన తీరు ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు. వెంకయ్య ≫7




ప్రమాదంలో తుక్కుతుక్కు అయిన కారు

# లారీని ఢీకొన్న కారు ఒకే కుటుంబంలోని ఐదుగురు దుర్మరణం

### దైవ దర్శనానికి వెళ్తూ అనంత లోకాలకు..

**ఒంగోలు, ఆగస్టు 8, ప్రభాతవార్తప్రతినిధి:** విధి ఆడిన నాటకంలో ఓ కుటుంబం పూర్తిగా రోడ్డున పడినసంఘటన కంభంలో తెల్లవారుజామున చోటు చేసుకుంది. దైవ దర్శనానికి అని బయలుదేరిన వారు అనంతలోకాలకు వెళ్తారనిఊహించి ఉండరు. వెల్దురిమండలం సిరిగిరిపాడుకు చెందిని అనిమరెడ్డి (60), గురవమ్మ(60), అనంతమ్మ (55), ఆదిలక్ష్మీ(58), నాగిరెడ్డి(24) తిరుపతి దైవదర్శనానికి బయలుదేరి కంభం హైవే రోడ్డుకు సోమవారం తెల్లవారుజామున చేరుకోగా లారీ రూపంలో వారిని మృత్యువు కబళించింది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో కారులో ఉన్న ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత చెందారు. విషయం తెలుసు కున్న కంభం సీఐ, ఎస్సైలు మృతదేహాలను కారులో నుంచి బయటకు తీసి కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 58.96కోట్లు |
| మరణాలు-64.37లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 16,167 |
| మరణాలు - 41 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 528 |
| మృతులు -0 |

# రైతుకు లాభసాటిగా ధాన్యం కొనుగోళ్లు

రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత పౌరసరఫరాలశాఖదే

రైతులకు సకాలంలో డబ్బు చెల్లించాలి

వైద్యశాఖలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మాదిరిగా వ్యవసాయంలో రైతులకు సహకరించే వ్యవస్థ ఉండాలి

వివక్షతా రహితంగా ఎరువుల వాడకుండా నివారించాలి: సీఎం జగన్

**విజయవాడ.ఆగస్టు8 ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం కొనుగోళ్ళు పూర్తి పారదర్శకంగా రైతుకు మంచి లబ్దిని కలిగించే దిశలో జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. కనీస మద్దతు ధర కన్నా ఒక్క పైసా కుడా తగ్గకూడదన్నారు. రైతులకు ఎంఎస్‌పీ ధర అందాల్సిందేన్నారు. ధాన్యం కొనుగోళ్ళలో తమకు అన్యాయం జరిగిందనే ఆవేదన ఏ రైతు వ్యక్తం చేయకూడదన్నారు. పెట్టుబడికి మించిన గిట్టుబాటు ధర వచ్చిందని రైతు సంతోష పడాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను, పౌరసరఫరా కేంద్రాలతో అనుసంధానం, ఖరీఫ్ సీజన్ ఆరంభ పరిస్థితి, వర్షాలు, పంటలసాగు, ఇ-క్రాపింగ్, వ్యవసాయ మండళ్ళ సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు, రైతుభరోసా నిర్మాణ ప్రగతిపై సీఎం జగన్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన కొనుగోళ్ళకు సంబంధించి ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు. రైతు భరోసా కేంద్రాల సమర్ధవంతంగా జరగడానికి లైన్ డిపార్ట్‌మెంట్లలో సమర్ధవంతమైన సమన్వయం ఉండాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళలో మిల్లర పాత్రను తీసివేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు జరపాలన్నారు. ధాన్యం విక్రయం కోసం రైతులు మిల్లర్ల దగ్గరకు వెళ్ళాల్సిన పనిలేదన్నారు. వారి దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పని లేదన్నారు ధాన్యం కొనుగోలు బాధ్యత పౌరసరఫరాల శాఖదేనన్నారు.

ధాన్యం కొనుగోలుచేసిన తరువాత రైతుల సకాలంలో డబ్బు చెల్లించే బాధ్యతకుడా పౌరసరఫరాల శాఖదేదన్నారు. రైతులనుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి వేబ్రిడ్జిదగ్గర తూకం వేసి రశీదు ఇవ్వడం ముఖ్యమన్నారు. దీనివలన రైతుకు ఎంఎస్‌పీ లభిస్తోందన్నారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షాలన నిలబడాలన్నారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఓన్‌చేసుకోవాలన్నారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి



అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సీఎం వైఎస్ ≫7



రోడ్డుపైన టమోటాలు పారబోసి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# 'అనంత' టమోటా రైతుల ఆక్రందన

## ధరలేక నేలపాలు

**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో టమోటా రైతులు పండించిన టమోటాలకు ధరలు లేక దిక్కులు చూస్తున్నారు. కోట్లాది రూపాయల పంట నష్టం వాటిల్లింది. మార్కెట్‌కు తీసుకుపోతే రవాణా ఖర్చులు కూడారావడం లేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాతల ఆక్రందణలు చెప్పనలివికాదు. తోటల్లో పండినటమోటాను అలాగేఉంచితే.. పంట దెబ్బ తింటుందని కాయలు పీకి రోడ్లు వెంట పారేస్తున్నారు. మార్కెట్లలో 15 కేజీల బాక్సు 30-40 రూపాయలు కూడా పలకక పోవడంతో రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి పారవేస్తున్న దృశ్యాలు ఉన్నాయి. అటు ఇటు దారి వెంట వెళ్లే కూలీలు టమోటా ≫7



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఎంపి విజయసాయి

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

## ప్రధాని మోడీని కోరిన ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి ప్రధాని మోదీని కోరారు. సోమవారం పార్లమెంట్ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీని విజయసాయిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని విజయవంతంగా పూర్తిచేయడంతో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఇతర ముఖ్యమైన సమస్యలపై ప్రధానితో చర్చించినట్టు ఆయన ట్వీట్టర్‌లో పేర్కొన్నారు.

# నంద్యాలలో కానిస్టేబుల్ దారుణ హత్య

**నంద్యాల క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** నంద్యాల్లో డిఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సురేంద్ర (35) దారుణ హత్యకు గురయ్యారు. డిఎస్పీ కార్యాలయం నుంచి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా పట్టణంలోని రాజ్‌థియోటర్ సమీపంలో అర్ధరాత్రి తనమోటార్ బైక్ కవర్ కుట్టించుకోవడానికి అక్కడి వెళ్లారు. అక్కడ కొందరు గుర్తుతెలియని దుండగలను మద్యం సేవిస్తున్నారా అని కానిస్టేబుల్ ప్రశ్నించారు. అక్కడున్న దుండగుడు ఆయన పోలీస్‌కానిస్టేబుల్ అయితే మాకేమిభయం అంటూ మద్యం బాటిల్‌తీసుకొని సురేంద్ర తలపై కొట్టారు. కానిస్టేబుల్ 6 మందిపై తిరగబడినా దుండగులు కానిస్టేబుల్‌ను బయటకు తీసుకువచ్చారు. పారిపోతున్న కానిస్టేబుల్‌ను వెంటపడి నూనెపల్లె నుంచి వస్తున్న ఆటోను అటకాయించి కానిస్టేబుల్‌ను బలవంతంగా ఆటలో వేశారు. అరవకుండా నోట్లో ≫7

# జెఇఇ మెయిన్‌లో మెరిసిన తెలుగు విద్యార్థులు

## 24 మందికి 100 పర్సంటైల్ మార్కులు

### ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఇఇ) మెయిన్-2022 ఫైనల్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. దేశ వ్యాప్తంగా 24 మంది 100 పర్సంటైల్‌ను సాధించగా.. అందులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 10 మంది 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో తెలంగాణ నుంచి 5 మంది ఉండగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి మరో 5 మంది విద్యార్థులున్నారు. జెఇఇ మెయిన్-2022 ఫైనల్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సోమవారం ప్రకటించింది. 100 పర్సంటైల్ సాధించిన వారిలో ఏపి, తెలంగాణతోపాటు మహారాష్ట్ర, రాజస్థాన్, హరియాణ, అస్సాం, బీహార్, పంజాబ్, కేరళ, కర్ణాటక, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులు కూడా ఉన్నారు. జెఇఇ మెయిన్-2022ను ఎన్‌టీఏ రెండు సెషన్‌లలో నిర్వహించింది. మొదటి సెషన్ జూన్ 24 నుంచి 30 వరకు నిర్వహించగా.. రెండో సెషన్‌ను జులై 25 నుంచి 30 వరకు నిర్వహించింది. 13 భాషల్లో పరీక్షను నిర్వహించారు. 622 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించారు.

ఇతర దేశాల్లో 17 నగరాలతో కలిపి మొత్తం 440 నగరాల్లో పరీక్షను నిర్వహించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. మొదటి సెషన్‌కు 8,72,970 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 7,69,604 మంది హాజరయ్యారు. రెండో సెషన్‌లో 6,22,034 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5,40,242 మంది హాజర ≫7

# ప్రజల చెంతకు ప్రజాప్రతినిధులు

## వర్షాన్ని సైతం లెక్క చేయక ముందుకుసాగిన ఆళ్లనాని

## ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన అడిగి తెలుసుకున్న వైనం



ఏలూరులోని ఎంఆర్‌సి కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఆళ్ళనాని

**పభాతవార్త-ఏలూరు:** ప్రభుత్వ పాలన, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు వివరించేందుకు ప్రజల చెంతకు ప్రజా ప్రతినిధులు పయనమయ్యారు. గత మూడేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులందరికీ అందుతున్నాయా లేదా అనేవి ఆరా తీశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా ఆళ్లనాని తన అనుచరగణంతో ముందుకు సాగారు. వర్షంలో తడుస్తూనే ప్రజల చెంతకు వెళ్లి వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఏలూరు నగరంలోని 50వ డివిజన్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్లనాని గడప గడపకు వైఎస్సార్సీ ప్రభుత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 50వ డివిజన్ లోని ఎంఆర్‌సి కాలనీ వద్ద నుండి ఆళ్ళనాని పాదయాత్ర ప్రారంభించి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని దానిని లబ్ధిదారులకు చేరేలా వైసిపి శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరవేయడంలో క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముఖ్య భూమిక పోషించాలన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడానికి సచివాలయ వ్యవస్థ ఎంతగానో దోహద పడుతుందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఒక్క సిఎం జగన్‌మోహనరెడ్డితోనే సాధ్యపడిందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సిఎం వైఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు.

మహిళలు అభివృద్ధికి కోట్ల రూపాయలు డ్వాక్రా రుణాలు అందజేయడంతో పాటు పేద వర్గాల అభ్యున్నతికి జగనన్న తోడు పథకాన్ని అమలు చేసి లబ్ధిదారులకు అందజేశారన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో వుంచుకుని ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా జగనన్న సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ఇప్పటి వరకు వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని ఆళ్లనాని చెప్పారు. ఎన్నికల సమయంలో సిఎం జగన్ చేసిన పాదయాత్రలో ప్రజలు ఏకరవు పెట్టిన అనేక సమస్యలను క్రోడీకరించి అధికారం చేపట్టిన తర్వాత జగన్ అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఏకైక నాయకులు సిఎం జగన్ అన్నారు. అటువంటి జగన్‌పై ప్రతిపక్షాలు లేనిపోని కుట్రలు చేస్తూ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని వాటిని ప్రజలే తిప్పి కొట్టాలని ఆళ్లనాని పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వంలో మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేశారన్నారు. అలాగే చట్ట సభలు, నామినేటెడ్ పోస్టుల్లో కూడా మహిళలకు సమాన ప్రాధాన్యత కల్పించిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తోడుగా వుండాలని ఆళ్ళనాని కోరారు. ఈ సందర్భంగా ఆళ్ళనాని 50వ డివిజన్‌లో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు వైఎస్సార్సీ ప్రభుత్వ పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఉడా ఛైర్మన్ మధ్యాహ్నాపు ఈశ్వరి బలరాం, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, వైఎస్సార్సీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, వైఎస్సార్సీ నాయకులు ఎస్ఎంఆర్.పెదబాబు, ఎంఆర్‌డి.బలరాం, కార్పొరేటర్లు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యోగా శిక్షకురాలు హోతా విజయలక్ష్మి రచించిన యోగా గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ హరిచందన్

## యోగాపై గ్రంథాన్ని ఆవిష్కరించిన గవర్నర్

**భువనేశ్వర్, ఆగస్టు 8:** ప్రముఖ యోగా శిక్షకురాలు బిజయ్‌లక్ష్మి హోతా రచించిన యోగా ఫర్ సూపర్ ఇమ్యూనిటీ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆవిష్కరించారు. శరీరంలోని చెడును అంతంచేసి మానసిక ఒత్తిడిని తగ్గించి మొత్తం శరీర అవయవాలను సక్రమంగా పనిచేసేటట్లుచేసే యోగ విద్యపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ఈపుస్తకంలో అన్ని అంశాలను పొందుపరిచారు. అంతేకాకుండా జీవనశైలి మార్పులు, సరైన పౌష్టికాహార విలువలు వివరాలను కూడా అందించారు. యోగా వల్ల అంటువ్యాదులు, కరోనా అనంతర శారీరక రుగ్మతలు మొత్తం నయంచేసే యోగా జీవనశైలిని యోగాఫర్ ఇమ్యూనిటీ పుస్తకంలో సమూలంగా రచయిత్రి వివరించారు. యోగాథెరపిస్టుగా నాలుగుదశాబ్దాల అనుభవం ఉన్న బిజయ్‌లక్ష్మి హోతా ఆస్తమా, అర్థరైటిస్, వెన్నునొప్పి, కేన్సర్లు వంటి వాటిపై విజయవంతంగా యోగాథెరపీతోనే నయంచేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా భారత్‌లోను బయటా కూడా యోగా వర్కుషాపులు నిర్వహించారు. అనేక పుస్తకాలు వెలువరించడంతోపాటు టెలివిజన్ కార్యక్రమాలను కూడా రూపొందించారు. కుండలిని తంత్ర, యోగాలలో నృత్యరూపకాలను కూడా మలిచారు. బిజయ్‌లక్ష్మి హోతా యోగాపై పదిపుస్తకాలు రాసారు. ఒడియా వంటకాలపైనా ఒక బుక్‌రాసారు. యోగాఫర్ బిజీపీపుల్ అన్నపుస్తకానికి విశేష ఆదరణ లభించింది. ఇదే కార్యక్రమంలో ఇదే కార్యక్రమంలో గవర్నర్ హరిచందన్ బిజయ్‌లక్ష్మి దివంగత భర్త పూర్ణచంద్ర హోతా రచించిన నగ్గెట్స్ ఆఫ్ విజ్‌డమ్ అనేపుస్తకం కూడా ఆవిష్కరించారు. పూర్ణచంద్రరావు హోతా మాజీ ఐఎఎస్ అధికారి, యుపిపిఎస్‌సి మాజీ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ప్రాథమిక హక్కులు, రాజ్యాంగపరమైన అంశాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు పరిశీలన, సమగ్ర విశ్లేషణ వంటివి ఉన్నాయి. ఈకార్యక్రమంలో ఉత్కళ్ వాణిజ్యమండలి ఇన్‌ఛార్జి అధ్యక్షుడు అశోక్‌కుమార్‌శర్మా, శ్రీమతి సంజుక్త శర్మాలు కూడా పాల్గొన్నారు.

## మొహరం శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, ఆగష్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి :** ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహరం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ నెల 9న మొహరం పండుగను పురస్కరించుకొని ట్విట్టర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. "ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహరం. పవిత్ర యుద్ధంలో వీర మరణం పొందిన ఇమాం హుస్సేన్ త్యాగం వెలకట్టలేనిది. ఈ పవిత్రమైన సంతాప దినాలు (పీర్ల పండుగ) రాష్ట్రంలో హిందూ ముస్లీంల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,ఆగస్టు 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కొండపై భక్తులు మోస్తరుగా వున్నారు. సోమవారం ఉదయానికి వైకుంఠంలో 28 కంపార్టుమెంట్లలో ఉండగా సాయంత్రానికి కాస్త తగ్గారు. సర్వదర్శనానికి సుమారుగా 7గంటలు సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడు గంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 53 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. సాయంత్రం కొద్దిసమయం బలమైన వర్షం కురిసింది.

## వేంకటేశ్వరస్వామి దైవబలం ప్రభుత్వానికి ఉండాలి

### సిఎం జగన్‌కు మరింతశక్తినివ్వాలని కోరా: తిరుమలలో మంత్రి పెద్దిరెడ్డి



**తిరుమల,ఆగస్టు 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ప్రభుత్వానికి దైవబలం,స్వామివారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఇంధన, అటవీ, భూగర్భగనుల శాఖలమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రప్రజలు మంచి మనస్సుతో ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదిస్తున్నా రని అన్నారు. అయితే రాష్ట్రంలో విపక్షాలు ప్రవర్తిస్తున్న తీరు కూడా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో శ్రీవారి ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలని ప్రార్థించినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు అందరూ చూస్తు న్నారని, మంచి చేసేవారికి ప్రజలు ఎప్పుడూ ఆదరి స్తారని పెద్దిరెడ్డి తెలిపారు. దేవదేవుడు తిరుమ లేశుని ఆశీర్వాదం కోసం తిరుమలకు వచ్చానని తెలిపారు. కుటుంబసమేతంగా ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అందరూ కలసి సోమవారం ఉదయం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో వీరంతా వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశారు.

## కోట్లాది తెలుగువారికి వెంకయ్య గర్వకారణం

### వెంకయ్యనాయుడు ఉపన్యాసాలు దేశ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేశాయి : రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**సచివాలయం. ఆగస్టు 8. ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మెన్ వెంకయ్య నాయుడు కోట్లాది మంది తెలుగు ప్రజలకు గర్వకారణమని వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. రాజ్యసభ ఛైర్మెన్‌గా వెంకయ్య నాయుడు పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా రాజ్యసభలో సోమవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ అధ్యక్ష స్థానంలో తెలుగు వ్యక్తి కుర్చోవడం గురించి పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో తెలుగు రాష్ట్రాల ఎంపీలు గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. వెంకయ్య నాయుడు సొంత జిల్లా అయిన నెల్లూరుకు చెందిన వ్యక్తి కావడం తన అదృష్టమన్నారు. అనేక సభల్లో ఆయన చేసిన ఉపన్యాసాలు తెలుగు రాష్ట్రాల ప్రజలనే కాక దేశ వ్యాప్తంగా ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. ఒక విద్యార్థిగా తాను కూడా ఎంతో ప్రభావితం అయా ్యనన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా తెలుగు, హింది, ఇంగ్లీష్, తమిళం వంటి అనేక భాషలలో వెంకయ్యనాయుడి పరిజ్ఞానం అపారమైనదని కొనియాడారు. రాజ్యసభను సమర్థవంతంగా నడిపించడంతో పాటు కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్క సభ్యుడికి మాట్లాడే అవకాశం కల్పించడం వెంకయ్యనాయుడి ప్రత్యేకత అన్నారు. ఉద్రిక్త వాతావరణంలో చర్చ జరుగుతున్నప్పటికీ ప్రాంతీయ పార్టీలకు సైతం బిల్లులపై మాట్లాడే అవకాశం కల్పించడం వెంకయ్యనాయుడి గొప్పతనానికి నిదర్శనమన్నారు. సుమారు ఆరేళ్ల క్రితం సభలో అడుగుపెట్టినప్పుడు చివరి వరుసలో కుర్చున్న తనకు మాట్లాడే అవకాశం వస్తుందో రాదోనని సంశయిస్తున్న తరుణంలో తనను గుర్తించి మాట్లాడే అవకాశం కల్పించారన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలకు వెంకయ్యనాయుడు అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. సమయానుకూలంగా సమీక్షలు నిర్వహించడం, విలువైన సూచనలు అందించడం ద్వారా కమిటీలు సమర్థవంతంగా పని చేశాయన్నారు. స్టాండింగ్ కమిటీ ఛైర్మన్లు, సభ్యుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. రాజ్యసభ ప్యానల్ వైస్ ఛైర్మన్ ప్యానల్‌గా రాజ్యసభ అధ్యక్ష స్థానంలో కూర్చొని సభను నిర్వహించే అవకాశం కలి ్పంచడం తన జీవితంలో మరుపురానిదన్నారు. వెంకయ్యనాయుడు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు.

## భారతమాల పరియోజన ద్వారా తిరుపతి జిల్లాకు రెండు రహదారులు

### తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి



**తిరుపతి,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** భారత మాల పరియోజన కార్యక్రమం ద్వారా తిరుపతి జిల్లాకు రెండు రహదారులు మంజూరయ్యాయని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. తిరుపతి జిల్లాలో చిల్లకూరు క్రాస్ నుంచి చింతవరం మీదుగా తూర్పుకనుపూరు వరకు 36.05 కిలో మీటర్లు మేర, 909.47కోట్ల రూపాయల అంచనాతో నాలుగులేన్ల రహదారి నిర్మాణం చేయనున్నారు.

ఈ రహదారికి సంబం ధించి బిడ్డింగ్ కార్యక్రమం పూర్తయిందని తెలిపారు. అలాగే నాయుడుపేట గ్రీన్‌ఫీల్డ్ నుంచి తూర్పు కనుపూరు వరకు 34,881కిలోమీటర్ల మేర 1398.64 నిధులు అంచనాతో రహదారి నిర్మాణానికి సంబంధించి బిడ్డింగ్ ప్రతిపాదనల్లో ఉందన్నారు. ఈ రహదారుల నిర్మాణంతో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి ఊపందుకుంటుందన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని చెప్పారు. ఈ ప్రధాన రహదారుల అనుసంధానం చేస్తూ దగ్గరలోనే ఉన్న బీచ్‌లకు రోడ్లనిర్మాణం చేపడితే పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతుందని ఎంపి డాక్టర్ గురుమూర్తి పేర్కొన్నారు. రహదారుల నిర్మాణం గురించి చొరవతీసుకుని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అలాగే రహదారులును మంజూరుచేసిన కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు.

## మలయప్పకు మొదలైన పవిత్రోత్సవాలు

**తిరుమల,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగే మూడురోజుల సాలకట్ల పవిత్రోత్సవాలు సోమవారం ఉదయం ఆగమోక్తంగా మొదలయ్యాయి. మొదటిరోజు ఆలయ అర్చకులు వేదోక్తంగా పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారిని సంపంగిప్రాకారంలోని యాగశాలకు వేంచేపుచేశారు. అక్కడ ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు సంపంగి ప్రాకారంలో వేడుకగా హోమాలు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 4గంటలకు స్వామి అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. సాయంత్రం 6గంటలకు ఉభయనాంచారులతో మలయప్పస్వామివారు ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆభరణాలతో సళ్ళింపు నిర్వహించారు. రాత్రి 8గంటల నుంచి 11గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. పవిత్రోత్సవాల సందర్భంగా తొలిరోజు సోమవారం ఆలయంలో జరగాల్సిన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దయ్యాయి. ఈ పవిత్రోత్సవాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, విజిఓ బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఓ సురేంద్ర, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## గతం రోజుల్లోకి వెళుతున్నామనే భావన వస్తోంది: ముద్రగడ

**కాకినాడ, ఆగస్టు 7,ప్రభాతవార్త బ్యూరో:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని ఆయన జన్మించిన రాష్ట్రంతో పాటు,దేశ,విదేశాలలో కొనియాడపడుతున్నా,కోనసీమ ప్రత్యేక ప్రాంతానికి అటువంటి మహావ్యక్తి పేరున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయడంతో అలజడులు సృష్టించుకోవడం న్యాయంగా లేదని,వీరి పేరున రాష్ట్రంలో ఎక్కడ జిల్లా పెట్టినా కాదనలేని పరిస్థితి ఉంటుందని భావిస్తున్నట్లు ముద్రగడ పద్మనాభం లేఖ ద్వారా తెలియజేసారు.ఇటీవల అమలాపురంలో జరిగిన అలజడుల నేపథ్యంలో అన్ని వర్గాలకు చెందిన కోనసీమ పెద్దలనుద్దేశించి సోమవారం లేఖను విడుదల చేసారు. మనమందరం సోదరభావంతో మెలగవలసిన సమయంలో కుల, మతాల కుంపట్లలో మగ్గిపోతున్నామని, గతంలో చాలా విషయాల్లో పట్టింపులు, మూఢనమ్మకాలతో తగాదాలు పడేవారని,సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు.

కోనసీమ ప్రత్యేక ప్రాంతానికి కోనసీమ అభివృద్ధి కారకులు,దివంగత లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సీ.బాలయోగి పేరు పెట్టాలని,ఏ కారణం చేతనో రాష్ట్ర ప్రభుత్వం బాలయోగి పేరును పరిగణలోకి తీసుకోలేదన్నారు.ఉమ్మడి రాష్ట్రం లోనే జిల్లాలకుకొందరి గౌరవ పెద్దల పేర్లుపెట్టడం, రాష్ట్రం విడిపోయాక కొందరి గౌరవ పెద్దలు పేర్లుపెట్టడం జరిగిందన్నారు.వారి పేర్లు పెట్టినంతమాత్రాన ఆ జిల్లాలు ఆ పేరుగల వారి ఆస్తులుగా మారిపోవని,కోనసీమ ప్రాంతానికి అంబేద్కర్ పేరు పెట్టినదానికి అభ్యంతరం పెట్టడం న్యాయమంటారా? అలోచించండి..అంటూ లేకలో పేర్కొన్నారు.ఆ మహావ్యక్తి పేరును జిల్లాకు పెట్టినందుకు గర్వంగా ఫీలవ్వాలని నేను భావిస్తున్నానన్నారు.బ్రిటీష్ ప్రభుత్వ కబంధ హస్తాలలో భారతదేశం చిక్కుకున్నా, ఆ దేశస్తుడు కాటన్‌దొర ధవళేశ్వరంలో గోదావరి నదిపై బ్యారేజీ కట్టించారని ఆయన విగ్రహాలను ప్రభుత్వ కార్యాలయాలలోనూ,ఫోటోలను గృహాల్లోనూ పెట్టుకున్నామని,ఆయన వంశ స్తులు ధవలేశ్వరం వచ్చినప్పుడు గౌరవిస్తున్నామని లేఖలో తెలిపారు. విదేశీయులనే గౌరవిస్తున్న మనము, మనదేశంలో పుట్టి మనకు హక్కులు కల్పించి, భారత రాజ్యాంగంను రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను గౌరవించాలా? వద్దా? అంటూ లేఖలో ప్రశ్నించారు.

ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రతీ వ్యక్తి స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నది నగ్నసత్యం.నిజంకూడా.ఆయన 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్'గా చెప్పకతప్పదన్నారు.కోనసీమ ప్రాంత గౌరవ పెద్దలకు మొక్కసారి చేతులెత్తి నమస్కరిస్తున్నాని, గౌరవ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్, శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, గౌరవనీయులు కుడుపూడి సూర్యనారాయణ రావు, కల్వకొలను తాతాజీలు సమస్యకు ముగింపు పలకడానికి ఆలోచన చేయమని కోరుతున్నానని, నేను ఎ స్వార్థంతోనూ ఈ లేకను రాయడంలేదని, మీరందరూ సంతోషంగా ఉండాలనేదే నా కోరిక అంటూ లేఖను ముగించారు.

## నిమ్మల శాంతియాత్రకు పోలీసులు బ్రేక్



**పాలకొల్లు (నరసాపురం) - ప్రభాతవార్త :** పాలకొల్లు పట్టణంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సోమవారం తలపెట్టిన శాంతియాత్రను పోలీసులు అడ్డుకున్నారు. పట్టణంలో ఆయన పలు సమస్యలపై పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎమ్మెల్యేను పార్టీ శ్రేణులను అడ్డుకున్నారు. మార్గం మధ్యలో ఓ ఇంటి వద్ద ఆయనను నిలువరించి పాదయాత్రకు ఎటువంటి పర్మిషన్‌లేదని చట్టపరమైన సమస్యలు తలెత్తే అవకాశంవున్నందున పాదయాత్రను రద్దుచేసుకోవాలని సూచించారు. దీనిపై రామానాయుడు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ప్రతి ఇంటికి వెళ్లకూడదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని రాజ్యాంగంలో ఎక్కడాలేదని ప్రజాస్వామ్య విలువలను కాపాడడంకోసం ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఎంతోవుందన్నారు. ప్రజల కష్టాల్లో భాగం పంచుకోకూడదనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పర్యటించకూడదని మీరు వ్రాసి ఇవ్వగలరాని పోలీసులను ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ప్రజలను కలవడం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తన విధ్యుత్కధర్మమన్నారు. పోలీసుల తీరు రోజురోజుకూ ప్రతి పక్షాలను పూర్తిగా నిలువరించేలా మారిందన్నారు. టిడో గృహాల ప్రారంభోత్సవాల సభలో డిఎస్పీతో పాటు ఐదుగురు సిఐలు ఐదుగురు ఎస్సైలు వున్నారని అయినా దారుణంగా తనను కిందకు లాగివేసి తొక్కివేసారని అప్పుడు పోలీసులకు లా అండ్ ఆర్డర్ కనబడలేదాని ప్రశ్నించారు. తనను నిలువరించినా తనలక్ష్యంప్రజలను కలుసు కుని వారిని సాదకబాదకాలు తెలుసుకోవడంలో వెనకడుగు వేసేదిలేదన్నారు.

## రోజు రోజుకి పెరిగిపోతున్న జ్వరపీడితులు

**సచివాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు జ్వరపీడితులు రెట్టింపవుతున్నారు. వైద్యశాలల్లో కనీసం అవసరమైన మందులు కూడా సరఫరా చేయటంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యం వహిస్తుందంటూ స్వయంగా వైద్యాధికారుల ద్వారా విమర్శలొస్తున్నాయి. అయితే వివరాలు పూర్తిగా వివరించాలంటే ప్రభుత్వ వైద్యులు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో రాష్ట్రప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు విశాఖకు చెందిన ఒక వైద్యుడు పరిస్థితి ఎలా ముగిసిందో అందరికీ తెలిసిన విషయమే.. జిల్లా వైద్యశాలలు,ప్రాథమిక వైద్యశాలల్లో గర్భిణీలకు చెల్లించాల్సిన నిధులు సైతం సక్రమంగా అందకపోవడంతో పాటు వారికి అందించాలి ్సన పౌష్టికాహారం సైతం సక్రమంగా అందించలేని పరిస్థితి గతంలో ఎన్నడు జరగని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సంబంధిత శాఖా మంత్రి కనీసం పర్యటించకపోవడం పై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పోలవరం విలీన మండలాల్లో జ్వర పీడితులుగా కుటుంబంలోని అందరికి ఉండటంతో కనీస సాయం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉచిత మెడికల్ క్యాంపులు వరదలు వచ్చిన ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా సకాలంలో ఎక్కడా వైద్యశిబిరాలు ఏర్పాటుచేయలేదు. వర్షాలు ఎక్కువగా ఉన్న సమయంలో,వరదలతో ముంపు ఉన్న ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా రోగాలను నియంత్రించేందుకు కృషిచేయాల్సి ఉండగా ఈశాఖలు ఎలాంటి చర్యలు చేపట్టటం లేదు.

ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు వైద్యశాలల సందర్శించి, అంబులెన్స్‌ను పర్యవేక్షిం చగా కనీస వసతులు లేకపోవడం చూసి జిల్లా అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాలు పాఠకులకు విధితమే.

## అల్లూరి జిల్లాలో 532 మలేరియా, 44 డెంగ్యూ కేసులు

### మలేరియా అధికారి దాడి సాంబమూర్తి

**రాజవొమ్మంగి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా గల 22 మండలాల్లో 2లక్షల 73 వేల 679 మంది నుండి మలేరియా నిర్ధారణకు రక్తపరీక్షలు చేయగా 532 మందికి మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యాయని సోమవారం తెలిపారు. జిల్లాలో మలేరియా నివారణకు చేపడుతున్న చర్యలను ఆయన ప్రభాతవార్తకు వివరించారు. అల్లూరి జిల్లాలో ఎంపిక చేసిన 1,643 గ్రామాలల్లో మొదటి విడత దోమలు మందు పిచికారీ పూర్తి అయ్యిందన్నారు. 44 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. 1,643 గ్రామాల్లో 93,816 గృహాల్లో 1 లక్షా 87 వేల 632 గదుల్లో దోమల మందు పిచికారీకి రూ.30 లక్షలు వ్యయం అవుతుందన్నారు. రెండు విడతలు పిచికారీకి కలిపి రూ.60 లక్షలు కూలీలకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో ఇంటికి రూ.500లు పిచికారీకి నిధులను వెచ్చిస్తున్నట్లు వివరించారు. రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో జెడ్డంగి చైతన్యనగర్‌కు చెందిన తెడ్ల పార్వతి (40) అనే గిరిజన మహిళకు జ్వరం నాలుగు రోజులుగా తగ్గకపోవడంతో సోమవారం డెంగ్యూ పరీక్షల్లో భాగంగా ఎన్.యస్.1 పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో అనుమానిత డెంగ్యూ కేసుగా గుర్తించినట్లు డా.సుజి అన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి డా.సేవా సుజి రిఫర్ చేసారు.

ఐటిడిఏ అంబులెన్స్‌లో పార్వతిని తరలించారు. ఈకార్యక్ర మంలో డా.సుజి, అసిస్టెంట్ మలేరియా అధికారి రామకృష్ణ, రాజవొమ్మంగి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెల్త్‌అసిస్టెంట్లు సాగిన లక్ష్మయ్య, కంచెం శ్యామూల్, ఎఎన్ఎమ్ కొప్పు శేషారత్నం, ఆశవర్కరు గొర్లె వసంతకుమారి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ

నెం.215 టూ 217/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 06.08.2022

ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్ భీమవరం పరిధిలోని 3 పనులకు అంచనా విలువ: రూ. 54.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. ఎంపిలాడ్స్ గ్రాంట్. టెండరు తీసుకొను ఆఖరి తేది: 24.08.2022 మ.3గం. వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం. 8074658111.

సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం.

DIPR.No. 5507/CL/Advt/1/1/2022-23 తేది: 08.08.2022



ఒడిశా కటక్ ప్రాంతంలోని నేతాజీ జన్మస్థలానికి వెళ్లి ఆయనకు నివాళులు అర్పిస్తున్న అమిత్‌షా

# భారత్ 'బంగారం'

≫ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, రాంకిరెడ్డి, చిరాగ్‌శెట్టి జోడీ, ఇంగ్లండ్ ఆటగాళ్లయిన బెన్‌లేన్, సీన్ వెండీల జోడీపై వరుసగా రెండుమ్యాచ్‌ల్లోను 21:15, 21:13తేడాతో విజయం సాధించింది. దీనితో బ్యాడ్మింటన్‌లో భారత్ నేడు మూడో పసిడినికైవసంచేసుకుంది, ఇది కామన్వెల్త్‌క్రీడల్లో బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు మంచి ప్రదర్శన అనే చెప్పాలి. ఈగేమ్‌లో గతంలో ఎప్పుడూ కూడా మూడు స్వర్ణాలు సాధించలేదు. భారత్ బ్యాడ్మింటన్‌కు గొప్పరోజుగా మిగిలింది. ఇక పురుషులు టేబుల్ టెన్నిస్‌లోనూ భారత ఆటగాడు శరత్‌కమల్ ఆచంట గెలుపొందాడు. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్‌ఫిచ్‌ఫోర్డ్‌తో తలపడిన తుదిపోరులో 4:1తో గెలుపొందాడు. దీనితోభారత్‌కు సోమవారం ఒక్కరోజే నాలుగు పసిడిపతకాలు సాధించినట్లయింది. శరత్ 2006లో మెల్‌బోర్న్‌వేదికగా జరిగిన కామన్‌వెల్త్‌క్రీడల్లో తొలిసారి స్వర్ణం సాధించాడు. మళ్లీ కామన్వెల్త్‌లోఘనతసాధించాడు. కామన్వెల్త్‌క్రీడల్లో శరత్ 13 పతకాలుసాధించాడు. పురుషులు టేబుల్ టెన్నిస్‌లోనే భారత ఆటగాడు జ్ఞానశేఖరన్ సాతియాన్ కాంస్యపతకపోరులో పతకం గెలుపొందాడు. మూడోస్థానంకోసం జరిగినపోరులో ఇంగ్లండ్ ఆటగాడు పాల్‌డ్రింక్ హాల్‌ను 11:9, 11:3, 11:5, 8:11, 9:11, 10:12, 11:9 తేడాతో ఓడించి 4:3తో విజయం సాధించాడు. కామన్వెల్త్ క్రీడల్లో తొలిసారి సింగిల్స్‌లో పతకం సాధించాడు. ఇక సోమవారం హాకీ పురుషుల విభాగంలో ఫైనల్స్‌కు చేరిన భారత జట్టు పూర్తిగా నిరాశనే మిగిల్చింది. తుదిపోరులో ఆస్ట్రేలియా చేతిలో ఘోరంగా ఓడింది. మ్యాచ్‌లో నాలుగు క్వార్టర్లలోనూ సంపూర్ణ ఆధిపత్యంతో ఉన్న ఆసీస్‌జట్టు 7:0తో భారత్‌ను చిత్తుగా ఓడించింది. దీనితో కామన్వెల్త్‌క్రీడల్లో ఆజట్టు వరుసగా ఏడోసారి బంగారంపతకం సాధించినట్లయింది. మరోవైపు ఈ ఓటమితో భారత్ రజతంతో సరిపెట్టుకుంది. ఇక మొత్తంగా భారత్ ఈసారి కామన్వెల్త్‌క్రీడల్లో 61 పతకాలు సాధించింది. వాటిలో 22 స్వర్ణాలు ఉంటే 16 రజతపతకాలు, 23 కాంస్యపతకాలు ఉన్నాయి.

# ధాన్యం కొనుగోళ్లు

≫ జగన్ వెల్లడించారు. ఖరీఫ్ తరుణం ప్రారంభమగుతున్న తరుణంలో రైతు పండించిన పంటను కచ్చితంగా ఇ- క్రాపింగ్ చేయాలన్నారు. చేసిన తరువాత డిజిటల్ రశీదును నేరుగా రైతు సెల్‌ఫోన్‌కు పంపాలన్నారు. ఒక వేళ తనకు నష్టం వస్తే రైతు ప్రశ్నించే హక్కును ఈ రశీదు ఆధారంగా కల్పించాలన్నారు. ఇ- క్రాపింగ్ ఆగస్టు నాటికి పూర్తి కావాలన్నారు. సెప్టెంబరు మొదటివారం సామాజిక తనిఖీ జరగాలన్నారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తు సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల కోరిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నిర్దేశిత సమయం లోగా అందాలని స్పష్టం చేసారు.

నేచురల్ ఫార్మింగ్‌పైన రైతులకు అవగాహన కలిగించాలన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు. బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ ఆయా విభాగాల అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకుని పోతామన్నారు. ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు.

ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారుజపవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు.

ఈ అంశంపై రైతులకు అవగాహన కలిగించాల్సి వుందన్నారు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలనాన్నరు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ (ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలిగించాలన్నారు. కెపాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికి నూరుశాతం ఫీడర్లు ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్ధితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు, ఉచిత వాగ్దానానికి మనం కట్టుబడి ఉంటామన్నారు.

వైద్యరంగంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మాదిరిగా రైతులకు సలహాలు ఇచ్చేందుకు ఒక వ్యవస్ధ ఉండాలన్నారు, ఎరువుల విచక్షణా రహిత వాడకాన్ని తగ్గించడం, సేంద్రీయ పద్దతుల్లో ఉత్పత్తులు పెంచడానికి ఈ వ్యవస్ధ సహకరించాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సీఎస్ సమీర్‌శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్‌శాఖ కమీషనర్ ప్రద్యుమ్న పౌరసరఫరాల శాఖ ఎండీ వీరపాండియన్, వ్యవసాయశాఖ కమీషనర్ సి.హరికిరణ్, సివిల్‌సప్లయిస్ కమీషనర్ గిరిజాశంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌ను కలిసిన సిఎస్ఇఆర్

# అందరికీ ఆదర్శం

≫ నాయుడు జనాదరణ ఉన్న నేతగా ప్రధాని అభివర్ణించారు. వెంకయ్య భాషలో సున్నితత్వం, గంభీరణ ఉంటాయన్నారు. వ్యక్తి పురోగతికి ప్రాంతం, భాష అడ్డుకావాని చెప్పారు. శాసన సభ్యుడి నుంచి సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యుడిగా ఆయన వ్యవహార శైలి ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. ఇక, ప్రతిపక్ష నేత మల్లిఖార్జు ఖర్గే తనకు వెంకయ్యతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. పార్టీల పరంగా సిద్ధాంతాల్లో విభేదాలున్నా, పరస్పర గౌరవంలో మాత్రం వెంకయ్య ఎప్పుడూ స్ఫూర్తిగా నిలిచారనిచెప్పారు. ఆయన సభాధ్యక్షుడిగా వ్యవహరించిన సమయం ఎప్పటికీ నిలిచి పోతుందని చెప్పుకొచ్చారు. టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రెయిన్ ప్రసంగిస్తున్న వేళ, వెంకయ్య కుటుంబ నేపథ్యంలో ఆయన బాల్యం కష్టాల గురించి వివరిస్తున్నప్పుడు వెంకట్య కంట తడి పెట్టారు. భావోద్వేగానికి లోనయ్యారు. వెంకయ్య సాధారణ రైతు కుటుండంనుంచి వచ్చి, ఈస్థాయికి ఎదిగారని ప్రశంసించారు. ఎవరి ప్రాంతీయ భాషల్లో వారు ప్రసంగించే అరుదైన అవకాశం ఇచ్చిన వెంకయ్య తీరు అభినందీయమని చెప్పిన డిఎంకే సభ్యులు స్నేహపూర్వక వ్యక్తిఅంటూ అభినందించారు.

## పివి సింధు, కిడాంబి శ్రీకాంత్‌కు సిఎం జగన్ అభినందన

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కామన్‌వెల్తు క్రీడల్లో బాడ్మింటెన్(షెటిల్)లో ఘన విజయం సాధించి, భారత్‌కు బంగారు పతాకాన్ని తీసుకుని వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిని పివి సింధును సిఎం ఎం జగన్ అభినందించారు. ఫైనల్స్‌లో అత్యంత ప్రతిభావంతంగా ఆడి, కెనాడా ప్లేయర్‌పై ఏకపక్షంగా విజయం సాధించిన సింధు అభినందనీయురాలన్నారు.

ఆమె క్రీడా ప్రతిభ యువతరానికి సూర్తిదాయకంగా ఉందన్నారు. ఒలంపిక్స్‌తో సహా అనేక ప్రపంచ స్థాయి పతకాలను సింధు సాధించి రాష్ట్రానికి, దేశానికి ఘనత తెచ్చారన్నారు. పురుషుల షెటిల్‌లో కాంశ్య పతకాన్ని సాధించిన కిడాంబి శ్రీకాంత్‌ను సిఎం జగన్ అభినందించారు. సింధు, శ్రీకాంత్‌లు రాష్ట్ర కీర్తికిరీటం మణిపూసలని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

ఏపీ క్రీడా సాంస్కృతిక, పర్యాటక వ్యవహారాల మంత్రి ఆర్కె రోజా, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ అభినందనలు తెలిపారు.

# దారుణ హత్య

≫బట్టలు నొక్కారు. మార్గమధ్యలో దుండగులు కానిస్టేబుల్‌ను మారణాయుధాలతో పొడిచి చంపారు. పట్టణ శివారులోని ప్రాంతంలోకి తీసుకువెళ్లి చిన్నచెరువులో వేయాలని దుండగులు అభిప్రాయం మరలా ఏమైందో ఏమోకాని ఆటలో కానిస్టేబుల్‌ను తీసుకొని నంద్యాల ప్రభుత్వాసుపత్రి వైపు వెళ్లారు. మార్గమధ్యలో ముగ్గురు దుండగులు దిగిపోగా మరో ఇద్దరు సాయిబాబానగర్ ప్రాంతంలో దిగివెళ్లారు. ఆటో డ్రైవర్ సహాయంతో రక్తగాయాలతో ఉన్న పోలీస్‌ను ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు ప్రధమ చికిత్సలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన సంఘటనపై విచారణ చేశారు.

# తెలుగు విద్యార్థులు

≫య్యారు. పరీక్షకు జనరల్ అభ్యర్థులు 4,31,233 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 3,78,207 మంది హాజరయ్యారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 88,085 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 83,043మంది హాజరయ్యారు. ఓబీసీ-ఎన్‌సీఎల్ వారు 3,69,676 మంది దరఖాస్తు చేసుకోగావారిలో 3,27,211మంది హాజరయ్యారు. ఎస్సీ అభ్యర్థులు 1,00, 085 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో85,938మందిహాజరయ్యారు. ఎస్టీవిద్యార్థులు 37,720మంది దరఖాస్తు చేసుకోగా.. 31,191 మంది హాజరయ్యారు. పిడబ్ల్యూడీ వారు 2804 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2480మంది హాజరయ్యారు. నలుగురు థర్డ్ జండర్‌వారు దరఖాస్తుచేసుకొని పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 10,26,799 మంది దరఖాస్తు చేసుకోగా.. 9,05,590 మంది హాజరయ్యారు.

**100 పర్సంటైల్ సాధించిన ఎపికి చెందిన విద్యార్థులు**

పెనికలపాటి రవికిషోర్, పొలిశెట్టి కార్తికేయ, మెంద హిమవంశీ, కొయ్యన సుహాస్, పల్లి జలజాక్షి ఉన్నారు.

**తెలంగాణ విద్యార్థులు**

రూపేష్ బియాని, ధీరజ్ కోరుకుండ, జాస్తి యశ్వంత్ వీవీఎస్, బుసా శివ నాగ వెంకట ఆదిత్య, అంకిత్ ఛటోపాధ్యాయ.

# రైతుల ఆక్రందన

≫ కాయలు ఏరుకుని ఇంటికి తీసుకెళ్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 15వేల హెక్టార్లలో రైతులు పంట సాగు చేశారు. వ్యవసాయ బావుల కింద, బోర్ల కింద పంటలు వేశారు. టమోటా మార్కెట్ల నుంచి బెంగుళూరు, హైదరాబాద్, మదనపల్లె తదితర ప్రాంతాలకు ఎగుమతి కూడా అవుతుంటాయి. ప్రస్తుతం ధర తగ్గడం, వారం రోజులుగా వర్షాలు రావడంతో టమోటా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. టమోటా ధర తగ్గినప్పుడు ప్రభుత్వమేకొనుగోలు చేసి జూస్‌ఫ్యాక్టరీలు తదితర వాటికి తరలిస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏళ్ల తరబడి చెబుతూనేవస్తున్నారు. ఆది ఆచరణలో అమలుకావడం లేదు. చిత్తూరు జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో టమోటాజూస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇక్కడ కూడా అలాంటి జూస్, పల్ప్‌ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎపి రైతు సంఘం, పండ్ల తోటల రైతు సంఘం ఆధ్వర్యంలో టమోటా రైతులు స్థానిక క్లాక్ టవర్ వద్ద టమోటా పండ్లను రోడ్డుపైనే పారవేసి సోమవారం పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. టమోటా రైతులను ఆదుకోవాలని, ధరల స్థిరీకరణకింద రైతులకు గిట్టుబాటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు.

# విశాఖ రైల్వే జోన్‌కు సర్వం సిద్ధం

## విజయసాయిరెడ్డికి రైల్వే మంత్రి హామీ

**విశాఖపట్నం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్టు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. భవన నిర్మాణానికి స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. జోన్ ఏర్పాటుకు నిధులు కూడా సిద్ధంగా వున్నాయని వివరించారు. సోమవారం రాజ్యసభలో కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా వైఎస్సార్‌సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్‌ను ఆమోదించినట్టుమంత్రి తెలిపారు. అంతకు ముందు బిల్లుపై విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, రైల్వేకు సంబంధించి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై రైల్వే మంత్రికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో భాగంగా విశాఖ కేంద్రంగా ప్రకటించిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు. రైల్వే మంత్రిత్వశాఖ వద్ద మూడు సంవత్సరాలుగా డీపీఆర్ పెండింగ్‌లోనే వుందని ఆయన పేర్కొన్నారు.

**ఏపీలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలి**

విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయనున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌లో రౌల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి మంత్రిని కోరారు. దేశంలో మొత్తం 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు లేదన్నారు. దీంతో ఉద్యోగార్థులు రైల్వే పరీక్షల కోసం పక్క రాష్ట్రంలోని సికింద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

**భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ**

భారతీయ రైల్వే ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థ అని విజయసాయిరెడ్డి వివరించారు. 68 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లు ఉన్నాయని, ప్రతి రోజు 21 వేల ట్రైన్లు నడుస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో 7,350 రైల్వే స్టేషన్లు నుంచి ప్రతిరోజు 2.2 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని ఆయన తెలిపారు. రోజుకు 30 లక్షల టన్నుల సరుకు రవాణా జరుగుతుందని వివరించారు. ఇంతటి గొప్ప వ్యవస్థకు సారధ్యం వహిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఆయన అభినందించారు.

**రైల్వేలో 2.97 లక్షల ఉద్యోగాల ఖాళీలు**

రైల్వేలో 2.97 లక్షల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయని, వీటిని యుద్ధ ప్రాతిపదికన భర్తీచేయాలని విజయసాయిరెడ్డి కోరారు. 2020-21లో 9529 ఖాళీలు భర్తీచేయగా, 2021-22లో 10,637 ఖాళీలు మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు.

**విశాఖ స్టీల్ ప్లాంటుకు తగినన్ని వ్యాగన్లు కేటాయించాలి**

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు డిమాండ్‌కు తగ్గట్టుగా వ్యాగన్లు అందుబాటులో లేకపోవడంతో బొగ్గు సరఫరాలో కృత్రిమ కొరత ఏర్పడుతోందని విజయసాయిరెడ్డి వివరించారు. తద్వారా ఉత్పత్తి కుంటుపడుతోందని పేర్కొన్నారు. వ్యాగన్ల కొరత కారణంగా మహానది కోల్ ఫీల్డ్ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు తగినంతగా బొగ్గు సరఫరా చేయలేకపోతున్నారన్నారు. ఫలితంగా స్టీల్ ప్లాంటులో ఒక బ్లాస్ట్ ఫర్నేస్ మూసివేయాల్సి వచ్చిందన్నారు. దీంతో ఉక్కు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడిందని వివరించారు.

## వారం - వర్జ్యం

9-8-2022 మంగళవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
ద్వాదశి మ.2-35; మూల ఉ.10-04
వర్జ్యం ఉ.8-34 ల 10-04
తిరిగి వర్జ్యం రా.7-00 ల 8-39
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృషభం:** కుటుంబంలో వివాదాలు తగ్గతాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చర్చలు వాయిదా.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. ఓపికతో నిరీక్షించండి.

**ధనుస్సు:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచనలు.

**మకరం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**కుంభం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శుభ సమాచారం అందుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 443316
2nd Prize Rs.7000/- 58702
3rd Prize Rs.3500/-
21570 26364 30972 40525 50860
53039 61633 61799 78016 85109
4th Prize Rs.200/-
0211 0364 0707 0768 1851 2781 4462
5338 6510 9712
5th Prize Rs.100/-
0697 0824 1521 2060 3108 3653 6661
7509 8756 9719
6th Prize Rs.50/-
0053 1671 3461 4996 5968 7745 9268
0175 1711 3531 5036 6063 8053 9317
0204 2078 3619 5056 6527 8094 9355
0433 2170 3626 5240 6531 8172 9372
0463 2206 3750 5325 6857 8204 9442
0498 2654 3752 5413 6948 8279 9506
0592 2776 4066 5439 6958 8287 9632
0684 2847 4201 5478 7175 8597 9656
0711 2959 4222 5495 7259 8607 9728
0854 2969 4358 5505 7465 8776 9781
0886 3048 4367 5585 7501 8784
0966 3157 4503 5661 7570 8791
1069 3169 4575 5900 7640 9206
1257 3237 4761 5916 7657 9217
1367 3344 4926 5951 7669 9241

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 839824
2nd Prize Rs.7000/- 05205
3rd Prize Rs.3500/-
15162 19883 20588 46656 52297
68835 83241 83644 86066 94274
4th Prize Rs.200/-
0942 2036 2952 3367 4405 5678 6730
6883 8850 9937
5th Prize Rs.100/-
0412 1713 2289 2802 2889 3320 3555
7332 8248 8569
6th Prize Rs.50/-
0112 1360 2392 4563 6267 7466 9069
0252 1437 2416 4608 6271 7501 9144
0366 1469 2583 4667 6392 7590 9262
0413 1481 2772 4779 6420 7627 9265
0440 1495 2987 4836 6455 7761 9376
0679 1557 3389 4861 6495 7769 9398
0748 1723 3613 4925 6609 7844 9523
0774 1735 3745 5077 6628 7856 9553
0879 1813 3846 5114 6631 7897 9647
0890 1973 3941 5199 6668 7983 9743
0931 2057 3995 5282 6802 7991
1076 2067 4028 5326 6945 8418
1141 2210 4071 5699 7143 8615
1258 2301 4234 6029 7206 8700
1302 2306 4500 6238 7345 8703

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:08/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 945149
2nd Prize Rs.7000/- 38998
3rd Prize Rs.3500/-
17002 17731 21696 23766 26879
38243 38951 73071 76248 78084
4th Prize Rs.200/-
0202 2939 4127 4621 5571 7092 7154
9000 9515 9600
5th Prize Rs.100/-
0318 0693 0764 1386 3191 5210 6764
7373 7582 8153
6th Prize Rs.50/-
0002 2001 3200 5119 6526 7978 9128
0049 2122 3263 5174 6674 8036 9294
0383 2295 3435 5264 6887 8166 9473
0419 2481 3551 5390 6966 8186 9524
0761 2619 3742 5537 7100 8209 9539
1003 2627 3761 5570 7160 8294 9645
1132 2635 3909 5725 7295 8369 9672
1253 2828 3973 6012 7426 8385 9746
1313 2870 4165 6122 7483 8439 9909
1402 2884 4254 6151 7557 8545 9968
1410 3017 4423 6161 7577 8709
1481 3032 4569 6175 7610 8773
1569 3052 4679 6255 7917 8850
1700 3146 4881 6326 7958 8989
1899 3188 4935 6513 7969 9047

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 382971
2nd Prize Rs.7000/- 00801
3rd Prize Rs.3500/-
01143 30528 39357 40589 45977
59050 59670 87709 92230 94652
4th Prize Rs.200/-
0740 1442 1598 3381 3878 5479 8217
9134 9738 9924
5th Prize Rs.100/-
0015 1983 2019 3105 3554 5102 5853
6125 6325 7309
6th Prize Rs.50/-
0052 1271 2597 4175 5201 6918 9332
0110 1546 2707 4245 5294 7240 9376
0132 1555 2752 4300 5554 7744 9569
0137 1675 3080 4312 5633 7781 9597
0142 1854 3095 4329 5769 8012 9612
0169 1884 3118 4357 5866 8126 9632
0193 2041 3526 4407 5920 8240 9668
0217 2043 3556 4452 6025 8244 9813
0452 2106 3695 4458 6090 8297 9877
0494 2114 3782 4634 6189 8326 9961
0627 2196 3805 4655 6219 8362
0697 2269 3929 4956 6314 8421
0804 2301 3938 4985 6540 8436
0901 2420 3943 5133 6605 8616
1085 2478 4159 5192 6628 8837

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 439793
2nd Prize Rs.7000/- 78743
3rd Prize Rs.3500/-
07170 18776 32040 41468 52138
56602 57852 65908 75634 96074
4th Prize Rs.200/-
0756 1361 1404 2315 2737 3336 3592
6211 6841 8655
5th Prize Rs.100/-
1505 1820 2946 4283 6089 7589 7795
9701 9760 9812
6th Prize Rs.50/-
0234 1141 2824 4887 6416 7720 9117
0248 1183 2845 4962 6510 7892 9124
0309 1261 2899 4987 6545 8001 9239
0358 1398 3079 5202 6609 8226 9319
0425 1659 3492 5311 6611 8259 9423
0544 1708 3505 5429 6649 8319 9482
0559 1763 3529 5577 6664 8357 9654
0678 1782 3587 5698 6665 8445 9843
0755 2074 3623 6008 6917 8622 9903
0826 2131 3627 6099 6974 8646 9948
0886 2261 4233 6229 7076 8717
0964 2269 4373 6241 7178 8829
1092 2406 4611 6298 7477 8871
1102 2467 4667 6382 7511 8950
1136 2736 4705 6383 7626 8960

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 599628
2nd Prize Rs.7000/- 10721
3rd Prize Rs.3500/-
00211 02448 09702 16685 33655
36862 38317 67320 92200 98948
4th Prize Rs.200/-
1610 1739 2154 2548 3006 5257 5788
9547 9572 9734
5th Prize Rs.100/-
0350 2510 3961 4150 5626 7958 8199
8240 9622 9791
6th Prize Rs.50/-
0137 1361 3159 4767 6302 7960 9055
0196 1470 3178 4807 6446 8109 9167
0199 1528 3233 4921 6523 8125 9205
0341 1530 3329 5016 6752 8131 9220
0343 1646 3495 5140 6790 8171 9438
0436 1666 3666 5181 6990 8184 9647
0484 1756 3721 5444 7085 8270 9680
0530 1825 3734 5500 7126 8633 9810
0625 2140 3736 5660 7150 8637 9857
0684 2147 3908 5726 7252 8639 9933
0956 2254 4118 5844 7386 8653
1020 2496 4256 5847 7417 8754
1087 2558 4371 5951 7458 8791
1181 2595 4388 6092 7653 8803
1255 2984 4551 6123 7917 8947

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 561542
2nd Prize Rs.7000/- 91984
3rd Prize Rs.3500/-
13826 49030 50915 56006 58830
67980 70979 76099 83623 85262
4th Prize Rs.200/-
0349 0574 0866 1072 2690 4841 6821
8569 8586 9497
5th Prize Rs.100/-
0945 2472 2572 5310 5859 8220 8463
8891 9216 9733
6th Prize Rs.50/-
0044 1134 2986 4198 5931 7901 9312
0075 1447 3064 4254 6041 7919 9356
0101 1877 3209 4579 6097 8050 9506
0138 1978 3315 4706 6133 8051 9538
0230 2053 3472 4725 6244 8111 9566
0304 2060 3516 4729 6341 8181 9586
0645 2115 3587 4815 6699 8258 9665
0711 2158 3646 4850 6745 8283 9726
0727 2198 3659 4992 6747 8551 9750
0758 2211 3675 5332 7012 8695 9754
0835 2244 3724 5336 7477 8752
0885 2551 3741 5401 7586 8794
0967 2739 3825 5479 7649 9039
1063 2848 4147 5540 7654 9043
1101 2891 4150 5891 7703 9245

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 152259
2nd Prize Rs.7000/- 97173
3rd Prize Rs.3500/-
11698 28349 29020 49981 51026
56544 64775 65007 65661 92600
4th Prize Rs.200/-
1421 1894 2108 3600 3734 4127 4372
4575 8107 9392
5th Prize Rs.100/-
0093 1413 1525 1900 2622 3800 5853
7115 7710 8353
6th Prize Rs.50/-
0019 1347 2989 4114 6055 6985 8854
0078 1350 3044 4138 6110 7025 8946
0249 1360 3046 4423 6414 7349 8989
0299 1388 3117 4520 6514 7378 9083
0316 1635 3237 4632 6519 7391 9194
0340 1669 3286 4646 6535 7714 9307
0433 1718 3502 4973 6539 7723 9328
0434 1895 3546 5050 6579 7745 9452
0565 1918 3625 5136 6589 8053 9476
0637 2164 3825 5267 6632 8192 9692
0740 2204 3867 5269 6736 8223
0751 2268 3929 5396 6841 8398
0999 2522 3984 5590 6853 8480
1084 2634 4006 5886 6947 8514
1156 2736 4063 5907 6963 8793

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 445985
2nd Prize Rs.7000/- 24160
3rd Prize Rs.3500/-
05061 22807 27092 35918 36298
43283 73579 75246 85209 99467
4th Prize Rs.200/-
1016 1162 2865 3325 4577 4906 6104
8224 9930 9945
5th Prize Rs.100/-
1874 3363 6038 6192 7012 8524 8566
8664 8908 9305
6th Prize Rs.50/-
0053 1493 2659 4738 5917 7330 8845
0373 1639 2737 4758 5932 7336 9157
0405 1794 2952 4867 5986 7426 9263
0411 1802 3019 5010 6098 7678 9371
0472 1805 3036 5145 6287 7746 9386
0594 1898 3259 5401 6557 7781 9522
0682 1913 3369 5460 6687 7835 9538
0899 1931 3807 5536 6705 7856 9605
0913 1944 3810 5546 6782 7882 9836
0999 1986 3876 5658 6801 7900 9884
1232 2033 3942 5676 6844 7903
1352 2244 4072 5707 6862 8025
1361 2321 4159 5788 7183 8312
1427 2559 4214 5840 7186 8378
1449 2567 4518 5878 7231 8462

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 643718
2nd Prize Rs.7000/- 36947
3rd Prize Rs.3500/-
09000 21485 29919 36543 40290
40498 62462 70444 80938 83883
4th Prize Rs.200/-
0143 0967 1422 1580 4349 5328 6285
6874 7746 8756
5th Prize Rs.100/-
1016 3161 4383 5797 6053 6630 6632
6870 7904 9701
6th Prize Rs.50/-
0052 1303 2922 4193 5788 7523 9529
0202 1405 2951 4533 5921 7586 9556
0212 1616 3048 4654 5922 7824 9566
0278 1649 3139 4660 6175 7991 9649
0333 1736 3234 4714 6216 8330 9720
0404 1946 3365 4776 6279 8474 9750
0523 2429 3409 4782 6281 8546 9874
0596 2587 3455 4784 6433 8592 9884
0617 2651 3460 5014 6541 8620 9905
0746 2690 3671 5057 6656 8958 9963
0775 2700 3736 5137 6657 9062
0866 2791 3786 5296 6673 9153
0990 2834 3934 5307 6778 9388
1013 2856 4025 5532 6840 9402
1289 2907 4082 5775 7495 9475

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 532124
2nd Prize Rs.7000/- 65340
3rd Prize Rs.3500/-
19287 21405 32570 43630 54832
65701 65905 76517 76826 98340
4th Prize Rs.200/-
0449 0535 2381 4560 6396 7449 8368
8963 9235 9489
5th Prize Rs.100/-
0394 0505 2246 2574 2840 3092 3309
3917 4330 8503
6th Prize Rs.50/-
0152 1357 2662 5084 6079 7230 9176
0258 1487 3047 5086 6133 7342 9249
0383 1490 3112 5207 6205 7380 9391
0480 1527 3412 5251 6281 7501 9394
0520 1789 3426 5517 6491 7740 9545
0527 1808 3497 5540 6601 7752 9549
0574 1810 3616 5541 6650 7843 9668
0621 1956 3892 5636 6718 7860 9733
0695 2000 4002 5661 6812 7952 9744
0720 2048 4287 5821 6829 7994 9858
0724 2105 4774 5970 6917 8054
0775 2244 4852 6007 7007 8218
0855 2255 4855 6025 7109 8265
0891 2438 4871 6052 7145 8353
1231 2658 4912 6053 7182 8796

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 218217
2nd Prize Rs.7000/- 29536
3rd Prize Rs.3500/-
18439 29121 31350 42248 53867
64578 64909 75626 86300 97735
4th Prize Rs.200/-
0181 0433 3571 4711 4881 4951 5928
6763 7500 8084
5th Prize Rs.100/-
0032 1026 2524 3434 5037 7766 7973
9112 9266 9438
6th Prize Rs.50/-
0177 1090 2525 4315 5655 7429 8556
0330 1163 2685 4342 5740 7461 8598
0391 1387 2886 4656 5772 7485 8599
0534 1522 3032 4742 5974 7497 8618
0545 1531 3035 4749 6180 7701 8663
0591 1621 3097 4755 6352 7728 8970
0704 1742 3177 4796 6471 7736 9058
0741 1790 3499 4807 6611 7785 9426
0754 1875 3741 4859 6645 7918 9832
0803 2053 3841 4990 6764 7998 9925
0825 2111 3923 5188 6797 8001
0830 2338 4044 5268 6849 8028
0865 2376 4093 5334 6893 8354
0950 2506 4145 5540 7007 8474
1060 2511 4246 5576 7077 8538

## ప్రజలందరికీ మెరుగైన వైద్యం: మంత్రి విడదల రజని



**సచివాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగం పటిష్టంగా మారిపోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు,యూపీహెచ్‌సీలు, పీహెచ్‌సీల నిర్మాణంపై మంత్రి విడదల రజని సోమవారం ఆయన విభాగాల అధికారులతో కలిసి రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమల్లోకి తీసు కొస్తున్నామని,దేశ చరిత్రలోనే వైద్య ఆరోగ్యశాఖలో ఇది సరికొత్త విప్లవమని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానానికి వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు, యూపీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు కీలకమని చెప్పారు.ఆస్పత్రుల నిర్మాణం కోసమే ఏకంగా రూ.2532కోట్లు ముఖ్యమంత్రి జగనన్న ఖర్చు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలందరికీ ఆధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే దిశగా కృషిచేస్తున్నామని తెలిపారు. ఆయా భవనాల నిర్మాణం ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి కావాలని మంత్రి విడదల రజని ఆదేశాలు జారీచేశారు.పనుల పురోగతిపై ఇకపై ప్రతినెలా స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు. సమావేశంలో వైద్యఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు,వైద్య ఆరోగ్యశాఖ, పం చాయతీరాజ్,ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అక్రమంగా పొలం దున్నిన వ్యక్తిపై కేసు

**సచివాలయం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** తాడికొండ మండల రెవెన్యూ పరిధిలో అక్రమంగా పొలంలోకి ప్రవేశించి పైరుని నాశనం చేసిన మహిళపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాడికొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం 1246-1ఎ లో గల 1ఎకరం భూమిని తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామానికి చెందిన కాపూరి నాగేశ్వరరావు అనే దళిత రైతు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడు.గత కొన్నేళ్లుగా అధిక మొత్తం చెల్లిస్తున్న నాపై అక్కసుతో శివలీల అనే మహిళ తాను వ్యవసాయం చేసుకుంటున్న పొలంలోకి అక్రమంగా ప్రవేశించి సాగుచేసుకుంటున్న పత్తిపంటను ధ్వంసం చేసిందని కాపూరి నాగేశ్వరరావు తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్సై నరసింహులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



రొట్టెల పండుగ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అధికారులు

## నేటి నుంచి రొట్టెల పండుగ, ఏర్పాట్లు పూర్తి: మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**నెల్లూరుటౌన్,ఆగస్టు 8 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాకు తలమానికంగా నిలిచే రొట్టెల పండుగ నిర్వహణకు ఏర్పాట్లన్నీ ఘనంగా పూర్తి చేశామని,పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని వసతులతో సేవలందించనున్నామని రాష్ట్ర వ్యవసాయ,సహకారశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.బారా షహీద్‌దర్గా ప్రాంగణంలో జరుగుతున్న పండుగ ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి సోమవారం పర్యవేక్షించారు.ఈసందర్భంగా నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు.నేటి నుంచి ప్రారంభమవుతున్న పండు గకు ముందుగానే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,మేయర్ పొట్లూరి స్రవంతి,జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ విజయ రావు,జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, కమిషనర్ డి.హరిత,ఆర్డీఓ మలోలా,వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరి ధరరెడ్డి,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి కనకదుర్గా భవాని,స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి,దర్గా కమిటీ సభ్యులు,నగరపాలక సంస్థ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సంగం బ్యారేజి పనులలో అపశ్రుతి: ఒకరు మృతి



**సంగం(నెల్లూరు) ఆగస్టు8 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సంగం బ్యారేజి పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. బ్యారేజి వద్ద గేటు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు 13 టన్నుల గేటుపైన బడి బీహార్‌కి చెందిన జయలాల్ అనే వ్యక్తిమృతి చెందాడు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంపిణీకి సిద్ధంగా 1,51000 జాతీయ జెండాలు: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో:** 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటూ చేపట్టిన ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలకు ఈ ఏడాది 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చుకోవడం ద్వారా ముగింపు పలుకుదామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. హార్‌ఘర్ తిరంగా కార్యక్రమం కోసం సిద్ధంగా ఉన్న 1,51,000 జాతీయజెండాలను పంపిణీ చేయాలని మెప్మా, డ్వామా శాఖల పిడిలను ఆదేశించారు. జెండా తోపాటు జెండా కర్రలు సైతం పంపిణీ చేయనున్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఎస్పీ కాగినెల్లి పక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో కలిసి 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్‌ఎస్.నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు నిర్వహించిన స్పందన కార్యక్ర మానికి 430 అర్జీలు అందాయి. అర్జీలకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గాయత్రి దేవి, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, అనంతపురం ఆర్డిఓ మధుసూధన్, కళ్యాణదుర్గం ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లురైల్వే డివిజన్‌లో వంద శాతం పూర్తైన విద్యుదీకరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 8 ప్రభాతవార్త:** భారతావని 75 సంవత్సరాలను ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరుపుకుంటున్న శుభవేళ ఉత్తర-దక్షిణ, తూర్పు-పడమర ప్రాంతాలను కలిపే వారధిగా నిలిచిన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో విద్యుద్దీకరణ సోమవారం నాటికి వందశాతంపూర్తి కావడం శుభపరిణామం. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం ఆరు డివిజన్లు ఉండగా 1448.91 రూట్‌కిలోమీటర్లు కలిగి ఉన్న గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణిగుంట-వాడిల మధ్య 535.72 రూట్‌కిలోమీటర్లను విద్యుదీ కరించగా,బళ్లారి-గుంతకల్లు 46.20 ఆర్‌కెఎంలు, గుంతకల్లు-డోన్- నంద్యాల : 139.37లు, గుత్తి-పెండేకల్లు: 28.76లు, గూడూరు-తిరుపతి :92.84లు, తిరుపతి-కాట్పాడి 103.54లు, గుత్తి-ధర్మవరం: 90.60లు, గుంతకల్లు-కల్లూరు : 40.26లు, ధర్మవరం-పాకాల : 227.47లు, నంద్యాల-ఎర్రగుంట్ల 123లు, కడప-పెండ్లిమర్రి : 21.20లు, వెరసి మొత్తం 1448.91 రూట్‌కిలోమీటర్లు విస్తరించి ఉంది. కాగా, ధర్మవరం- పాకాలల మధ్య గల 228కిలోమీటర్లను విద్యుదీకరించింది.

## దళితుల హక్కులు కాలరాస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం


### పెప్టెంబర్‌లో రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడతాం: కొరివి వినయ్‌కుమార్ హెచ్చరిక

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 8 ప్రభాతవార్త : ఏపీలో దళితుల హక్కులను వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం బహిరంగంగా కాల రాస్తోందని ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్ ఆరోపించారు. రాయల సీమ ప్రాంతానికి చెందిన అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులతో సోమవారం తిరుపతిలో పీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కొరివి వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమది సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం నవరత్నాల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వాతలు, కోతలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో హక్కులను కాపాడేందుకు అన్ని జిల్లాలో సమీక్షా సమావేశాలు నిర్వహించి అన్ని వర్గాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టేం దుకు ఈ కార్యక్రమాలు శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశంలో ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షులు మురళీమోహన్, ఎస్సీ విభాగం రాష్ట్ర కో ఛైర్మన్లు శంకర్, ప్రభాకర్, ప్రసాద్, విజయభాస్కర్, వర్లా శ్రీనివాసులు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్

# ప్రజలు తనను విశ్వసించడం లేదని చంద్రబాబుకు తెలుసు: సజ్జల



**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తనను విశ్వసించడం లేదనే విషయం మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబుకు తెలుసనని ఏపీ ప్రభుత్వ సలహాదారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.జనంలో తాను లేనన్న విషయం గ్రహిం చినందు వలనే చంద్రబాబు పొత్తుల కోసం వెంపర్లాడు తున్నారన్నారు.పార్టీకి ఉపిరి పోయడం కోసం చంద్రబాబు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. వైకాంగ్రెస్ పార్టీపై లేనిపోని విష ప్రచారాలకు దిగి అడ్డంగా దొరికిపోయి అభాసు పాలవుతున్నాడన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విపక్షనేత అనుచిత విధానాలపై విరుచుకుని పడ్డారు.2019లో ఘోరంగా ఓటమి పాలై వెంటిలేటరు మీదకు తెలుగుదేశం పార్టీ చేరు కుందన్నారు.ఈ మూడేళ్ళలో ప్రతి ఎన్నికలోను తెలుగుదేశం పార్టీ ఘోరా పరాజయాన్ని చవి చూసిందన్నా విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు నిద్రలో సైతం తమే మళ్ళీ అధికారంలోకి వస్తామని కలవ రింతులు పలుకుతున్నారన్నారు. ఆ నేతలకు, కార్యకర్తల్లో నిరాశను తొలిగించడానికి చంద్రబాబు సెల్ఫ్ హిప్నాటిజ చేసుకుంటున్నారన్నారు. కాకమ్మకథలు, పుక్కిటి పురాణాలతో భ్రమ కలిగించవచ్చుకాని ఫలితం ఉండదన్నారు. ఎన్నికల తరువాత పిల్లి మొగ్గలో ఏ మాత్రం తేడా రాలేదన్నారు.తనని తిప్పి కొట్టి మూడేళ్ళయిందన్నారు. ఆ విషయం ఆయనకు గుర్తుకు రావడంలేదన్నారు.ఢిల్లీవెళ్ళి చంద్రబాబు ఏదేదో ప్రచారం చేస్తు న్నారు.మోడీనే చంద్రబాబును పిలిచినట్లు కలరింగ్ ఇస్తు న్నారు.ఎన్నికల్లో గెలవడానికి ఊతకర్ర కోసం చూస్తున్నారు.

## 25మంది వ్యవసాయ సహాయకుల సస్పెన్షన్

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి జరిగిన అక్రమాల్లో భాగంగా ఈ-క్రాప్ నమోదులో అవకతవకలకు పాల్పడ్డ 25 మంది గ్రామ వ్యవసాయ సహాయకుల (విఏఏ)పై వేటుపడింది. జిల్లాలో మొదటిసారిగా ఒక్కశాఖకు చెందిన 25 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడం ఇదే మొదటిసారి కాగా ఈ విషయం వ్యవసాయశాఖలో కలకలం సృష్టిస్తోంది. వివరాల్లోకి వెలితే జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో భారీగా అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో విచారణకు ఆదేశించడం జరిగింది. మొదటివిడతలో రూ. 3 లక్షల రూపాయలలోపు విక్రయాలు జరిగిన ఎఫ్‌టీఓ (ఫండ్ ట్రాన్స ఫర్ ఆర్డర్)లపై జిల్లావ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరి పారు. రెండు వ్యవసాయ సీజన్లకు సంబంధించి ఇటువంటి లావాదేవీలు 4484 జరగ్గా జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఓలు, తహసీల్దార్లు, విఆర్వోలు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అందులో 3914 ఎఫ్‌టీఓలు సక్రమంగా వున్నట్లు మిగిలినవి సక్రమంగా లేనట్లు గుర్తించారు. సక్రమంగా లేని 525 ఎఫ్‌టీఓలపై రెవెన్యూ అధికారులు మరింత లోతుగా విచారణ జరిపి మొత్తం రూ. 34.24 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని రైతులు కాకుండా ఇత రులు విక్రయించారని గుర్తించారు. మరో 234 ఎఫ్‌టీఓలకు సంబంధించి రూ. 14.60 కోట్ల విలువైన ధాన్యం కొనుగోళ్లపై పలు రిమార్కులను గుర్తిం చారు. వీటికి సంబంధించి రైతులకు సంబంధం లేకుండా వారి పేర్లతో వేరొకరు ధాన్యం విక్రయించినట్లు అధికారులు తమ విచారణలో తేల్చారు. మొత్తం మీద ఈ-క్రాప్ నమోదులో చోటుచేసుకున్న ఈ అవకతవకలకు బాధ్యులుగా 63 మంది గ్రామ వ్యవసాయ సహాయకులను గుర్తించిన అధికారులు ఈ మేరకు నివేదికను జిల్లా కలెక్టర్-జాయింట్ కలెక్టర్లకు అందజేశారు. అనుమానాస్పద ఎఫ్‌టీఓలు మినహాయించి పక్కాగా తప్పు చేసినట్లు తేలిన ఎఫ్‌టీలకు సంబంధించి ఈ-క్రాప్ నమోదుచేసిన 25 మంది విఏఏలపై చర్య తీసుకోవడం గమనార్హం. మిగిలిన వారికి షోకాజ్ నోటీసులు జారీచేస్తున్న జిల్లా యంత్రాంగం వారి నుండి వివరణ వచ్చిన తర్వాత వారిపై కూడా చర్యలు తీసుకొనే పరిస్థితి కనడుతోంది. కాగా మొదటివిడతలో రూ. 3 లక్షలలోపు ఎఫ్‌టీఓలపై విచారణ జరిపిన జిల్లా యంత్రాంగం రెండవవిడతలో రూ. 3 లక్షలపై బడ్డ ఎఫ్‌టీఓలపై విచారణ జరపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయితే ఎంతమంది విఏఏలపై వేటు పడుతుందో వేచిచూడాల్సిందే.

## బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడుగా జాజుల శ్రీనివాస్‌గౌడ్

### ఢిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక

**హైదరాబాద్, ఆగస్టు 8,ప్రభాతవార్త:** బిసి సంక్షేమసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ జాతీయ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఏకక్రగీవంగా ఎన్నుకున్నారు. ఈజాతీయ కార్యవర్గ సమా వేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు కేసన శంకరావు జాజుల పేరును ప్రతిపాదించగా సమావేశంలో పాల్గొన్న 18 రాష్ట్రాలకు చెందిన బిసి సంఘాల ప్రతినిధులు మూకుమ్మడిగా బలపరచడంతో జాజుల శ్రీనివాస్‌గౌడ్‌పేరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జాజుల మాట్లాడుతూ దేశంలో బిసిల డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న టువంటి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ప్రశ్నించాల్సిన ప్రతిపక్షాలు అడగడం లేదన్నారు. రాబోయే రోజుల్లో బిసిలను రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యంగా సంఘటితమై రాజకీయంగా పోరాటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక నుంచి జాతీయ స్థాయి ఉద్యమం పాలకుల దగ్గర యాచించవని, రాజకీయాలను శాచించి మెజార్టీ ప్రజలకు




జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు

రాజ్యాధికారం దక్కేలా ముందుకు సాగుతాయని ఆయన తెలిపారు.

జాతీయ స్థాయి బిసి ఉద్యమ బాధ్యతలను తనభు జాలపై ఉంచిన అన్ని రాష్ట్రాల బిసి సంఘాల ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈసమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ప్రొఫెసర్ బభన్‌రావు తైవాడే (మహా రాష్ట్ర), కేసన శంకర్ రావు (ఆంధ్రప్రదేశ్), ఇంద్రజిత్ సింగ్ (పంజాబ్), జాస్కర్ మహాదేవ్ (నాగపూర్), నరేష్ (బిహార్), రఘువీర్‌సింగ్ (ఢిల్లీ), షకీల్ పాటిల్ (యూపి), శ్రీరాములు (కర్ణాటక), సచిన్ రాజోల్కర్ (పూనే), కుల్కచర్ల శ్రీనివాస్ (తెలం గాణ) నాగమల్లేశ్వర్‌రావు, కనకాల శ్యాంకురుమ, విక్రంగౌడ్, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బుధవారం మండలాల్లో తనిఖీలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మండల ప్రత్యేకాధికారులుగా నియమి తులయిన జిల్లా, డివిజన్‌స్థాయి అధికారులు విధిగా ప్రతి బుధవారం తమకు కేటా యించిన మండలాల్లో పర్యటించాలని..నిర్దేశించిన అంశాలకు సంబంధించి తనిఖీలు జరపాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన ఆయన హాజరయిన జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు.కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో వెంకటనారాయణమ్మ, టీజీపీ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, డిపిఓ ధనలక్ష్మి, మెప్మా పీడీ తిరుపతయ్య, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సర్వే-ల్యాండ్‌రికార్డ్సు ఏడి హను మాన్‌ప్రసాద్, డీటీసీ చందర్, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి నాగరాజకుమారి, సమగ్రశిక్ష ఏపీడీ ఉషారాణి, డీసీఓ తిరుపాల్‌రెడ్డి, సెట్నెల్ సీఈఓ పుల్లన్నయ్య, జలవనరులశాఖ ఎస్ఈ కృష్ణమోహన్, బీసీ కార్పొరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, డిఎస్‌డబ్ల్యుఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయంలో బ్రేక్ దర్శనంకు ఏర్పాట్లు

### కుంభాభిషేకం అనంతరం అమలు

**కాణిపాకం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ప్రసిద్ధ తిరుమల తరహాలో బ్రేక్‌దర్శనంను త్వరలో అందుబాటులోకి తీసుకు రావడానికి దేవస్థానం అధికారులు చర్యలు చేపడు తున్నారు. ఈనేపథ్యంలో ఆలయంలో తిరుమల, తిరుచానూరు తరహాలో భక్తులకు బ్రేక్‌దర్శనంను అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారుల అనుమతి కోసం పంపినట్లు తెలుస్తోంది. సుమారు వెయ్యేళ్ళ క్రితం నిర్మించిన ప్రధాన ఆలయంను సుమారు 10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో దాతలు ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌ల సహకారంతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విశాలంగా పునర్నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఉన్నతాధికారుల అనుమతి వచ్చిన వెంటనే ప్రధాన ఆలయ కుంభాభిషేకం అయిన తర్వాత కాని లేదా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయిన తర్వాత కాని బ్రేక్ దర్శనంను అమలు చేయడానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడలేదు

### కేంద్రమంత్రి బిశ్వేశ్వర్‌టుడు



**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఆం ధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తమ పరిశీలనలో లేవని కేం ద్రప్రభుత్వం స్పష్టీకరించింది.ఇటువంటి సందర్భాలు తలెత్తలేదని రాజ్యసభలో కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్‌టుడు స్పష్టం చేసారు. ఈ విషయంలో అన్ని అపోహాలు, ఆరో పణలు తప్పించి ప్రభుత్వం ఎటువంటి అవినీతికి పాల్పడలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవతో స్పిల్‌వే,అప్‌స్ట్రీమ్ కాపర్,కాంక్రీట్ డ్యామ్(గాప్-3),డయాఫ్రమ్‌వాల్ ఎర్త్ కమ్ రాక్-ఫిల్‌డ్యామ్, ఈసీఆర్ఎఫ్(గాఫ్-3) వంటి అనేక కీలక నిర్మాణాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందంటూ టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి బదులిచ్చారు.ఈ ఎడాది జూన్‌వరకు 77శాతం హెడ్ వర్క్స్,ఎడమ మెయిన్‌కెనాల్ 72శాతం.కుడిమెయిన్‌కెనాల్ 93శాతం పనులు పూర్తయ్యాయన్నారు.

## సాయిరాం సిల్వర్ ప్యాలెస్‌లో ఇన్‌కమ్ టాక్స్ దాడులు

### చెన్నైలో కావలి వ్యాపారివి 50 లక్షల నగదు పట్టివేత

**కావలి,(నెల్లూరు) ఆగస్టు 8 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణ విష్ణాలయం వీధిలోని సాయిరాం సిల్వర్ ప్యాలెస్‌పై ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ షాపు యజమాని నల్లూరు మనోజ్‌కు చెందిన 50లక్షలరూపాయల నగదు చెన్నైలో రైల్వేపోలీసులు పట్టుకున్నారు. నగదు తీసుకెళ్తున్న వ్యక్తి సమాచారం మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టుకున్న నగదును ఇన్‌కమ్‌టాక్స్ శాఖకు అప్పజెప్పడంతో ఇన్‌కమ్ టాక్స్ అధికారులు కావలిలో అడుగుపెట్టారు. సాయిరాంసిల్వర్ ప్యాలెస్‌లో తనిఖీలు నిర్వహించారు. గుంటూరునుంచి నలుగురు ఇన్‌కమ్ టాక్స్ అధికారుల బృందం ఈ షాపులో అడుగు పెట్టి సోదాలు నిర్వహిస్తుంది. పట్టుబడ్డ 50 లక్షలు నగదుకు సంబంధించి ఈ అధికారులు వివరాలు సేకరించడంలో నిమగ్నమయ్యారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి దాకా ఈ అధికారులు విచారణ సాగిస్తున్నారు. కావలి పట్టణం నుంచి బంగారు బిస్కెట్లు కొనుగోలు చేసేందుకు ఇక్కడి వ్యాపారస్తులు లక్షల్లో నగదు తీసుకెళ్లడం ఆనవాయితీ. పట్టుబడితే దాడులు, లేకుంటే యథేచ్ఛగా బంగారు బిస్కెట్ల వ్యాపారం. కావలిలో ఇన్‌కమ్ టాక్స్ అధికారుల బృందం అడుగుపెట్టిందన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో ఆ శాఖ పరిధిలోని వ్యాపారస్తులు అప్రమత్తమయ్యారు.

# ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532 కోట్లు

### ఈ నెలలోనే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్

### ప్రతి పల్లెకు ఆధునిక వైద్యం: మంత్రి రజని

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్కులు,పిహెచ్‌సీలు,సిహెచ్‌సిలతో సహా అన్ని స్థాయిల ఆస్పత్రుల అభివృద్ధికి రూ.2532కోట్లు నిర్మిస్తున్నామని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు.ఈ నెలాఖరునాటికి నూతన భవనాలు అందుబాటులోకి వస్తాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ఈ నెల్లోనే అందుబాటులోకి వస్తోందన్నారు.దీని వలన ప్రతి కుటుంబానికి వైద్య సదుపాయాలు అందుతాయన్నారు.ప్రతి ఊరిలోను ఆధునీక వైద్యం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైద్యరంగంలో సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబుతో కలిసి వైద్యఆరోగ్యశాఖపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపై ఏ ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉండదన్నారు.అందులో భగంగా ఎప్పటికప్పుడు సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు.జీవో 188ను ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందనా న్నరు.అన్ని వైద్యరంగ శాఖల్లో పోస్టులు భర్తీ అవుతాయన్నారు.రాష్ట్రంలో ఏపివివిపి కింద 173 సిహెచ్‌సిలు, 53 ఏరియా వైద్యశాలలు, 17 జిల్లా ఆసుపత్రులు, 2 ఎంసిహెచ్‌లు నడుస్తున్నాయని తెలిపారు. మరో చెస్ట్ డిసీజ్ ఆసుపత్రి కూడా నడుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 251 ఆసుపత్రులు ఏపివివిపి కింద ఉన్నాయని, మొత్తం మీద 16,340 పడకల సామర్థ్యంతో ఈ ఆసుపత్రులు నడుస్తున్నాయని తెలిపారు. ఆస్పత్రుల అభివృద్ధిపై మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ ఆసుపత్రుల్లో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే చందంలో ఉండేదని తెలిపారు. దశాబ్దాలు అవే వసతులు, అదే సిబ్బందితో ఈ ఆసుపత్రులు నడుస్తూ ఉండేవని చెప్పారు. ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్య వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేశామని చెప్పారు. గతంలో వైద్య సిబ్బంది ఒక లెక్క అనేది లేకుండా ఉండేవారని, ఇప్పుడు ఏపివివిపికి సంబంధించిన అన్ని ఆసుపత్రుల్లోనూ సిబ్బంది ఏకరీతిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇకపై రాష్ట్రంలోని అన్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల్లో 8 మంది డాక్టర్లు సహా మొత్తం 31 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. 50 పడకల ఆసుపత్రిలో 11 మంది డాక్టర్లు సహా మొత్తం 43మంది, 100 పడకల సిహెచ్‌సి, 150 పడకల ఏరియా ఆసుపత్రుల్లో 23 మంది డాక్టర్లు సహా మొత్తం 95 మంది సిబ్బంది, 150పడకల జిల్లా వైద్యశాలలో 128 మంది, 200 పడకల వైద్యశాలలో 154 మంది, 300 పడకల వైద్యశాలలో 180 మంది, 400 పడకల జిల్లా ఆసుపత్రుల్లో 227 మంది సిబ్బంది పనిచేస్తారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వైద్యశాలల్లోను ఇలానే ఏకరీతిగా సిబ్బంది ఉంటారని, మరో 2,3 నెలల్లోనే సిబ్బంది మొత్తం ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. రాష్ట్రంలోని ఏపివివిపి ఆసుపత్రులను నాడు - నేడు కార్యక్రమం కింద ఏకంగా రూ.1220 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఒక్క ఏడాది వ్యవధిలోనే, ఒక్క ఏపివివిపి విభాగంలోనే 4,464 పోస్టులను భర్తీ చేసిన ముఖ్యమంత్రి కేవలం ఒక్క వైసెస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. అన్ని ఆసుపత్రుల్లో శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, డైట్, సెక్యూరిటీ ఏజెన్సీలపై నిబంధనలు అనుగుణంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఎక్కడైనా సరే నిబంధనలకు అనుగుణంగా ఏ ఏజెన్సీ పనిచేయకపోయినా బిల్లులు ఆపేయాలని తెలిపారు. అన్ని ఆసుపత్రులను తాను స్వయంగా తనిఖీచేస్తానని, ఎక్కడైనా సమస్యలు తన దృష్టికివస్తే వెనువెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిలకలూరిపేట, నరసరావుపేటలోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ సెంటర్ల ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని చెప్పారు. న్యూట్రీషన్ రిహాబిలిటేషన్ సెంటర్లను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పేదలందరికి ఉచితంగా ఆధునీక వైద్యం అందాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు.

# సామూహిక అత్యాచారం..

### పోలీసుల నిర్లక్ష్యంతో మరోసారి మాన భంగం
### రెండు నెలలైనా జరగని న్యాయం
### ఎస్పి కార్యాలయంలో బాధితురాలి ఆక్రందన

**పుట్టపర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ముగ్గురు మానవ మృగాలు అర్ధరాత్రి వేళ ఒంటరిగా ఉన్న తనపై పైశాచికంగా రెండు పర్యాయాలు మానభంగానికి ఒడిగట్టారని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి కార్యాలయం నందు ఒక మహిళ తన ఆక్రందనను వెలిబుచ్చింది. సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా ఎస్పి కార్యాలయం నందు ఎఎస్పి రామకృష్ణ ప్రసాద్ ముందు కన్నీటి పర్యాంతమై తన ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మండలం కిరికెర పంచాయతీ మిట్టల్ కాలనీకి చెందిన డ్రైవర్, అతని భార్య 15 యేళ్ళగా అక్కడే నివాసం ఉంటుంన్నారు. పక్కనే ఉన్న సోమశేఖర్, అఖిల్, అక్కులప్ప కుటుంబ సభ్యులతో గత నెల 23వ తేదిన ఉదయం 8 గంటలకు చిన్నపాటి గొడవ జరిగిందని, అదే రోజు మధ్యాహ్నం 03:00 గంటలకు డ్రైవర్ భార్యను ఇంటి నుండి లాక్కొచ్చి తీవ్రంగా దాడి చేసినట్లు వాపోయింది. తన భర్త డ్రైవర్‌గా వృత్తిరిత్యా ఢిల్లీకి వెళ్ళడంతో ఒంటరిగా ఉన్న తనపై పై తెలిపిన ముగ్గురు రాత్రి 11 గంటల సమయంలో తలుపులు కొట్టి నిద్రిలేపి కత్తులతో బెదిరించి యదలపై, తొడలపై రక్తగాయాలు చేస్తూ పైశాచికత్వంతో అత్యాచారం జరిపినట్లు ఆమె పేర్కొంది. ఈ విషయం తన భర్తకు ఫోన్ ద్వారా తెలియజేశానని, మరుసటి రోజు ఉదయం 09:00 గంటలకు హిందూపురం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులు ఆ



ఎస్పి కార్యాలయం నందు ఎఎస్పి రామకృష్ణప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితురాలు

గ్రామానికి వెళ్ళి చూసేసరికే వారు పరారయ్యారని, ఆరోజు సాయంత్రం వరకు బిక్కు బిక్కు మంటూ పోలీస్ స్టేషన్‌లోనే గడిపామని, ఇంటికి వెళ్ళాలంటే భయం వేస్తోందని చెప్పినప్పటికీ తనను పంపించి వేశారని, అదే రోజు సాయంత్రం 07 గంటలకు ఇంటికి చేరుకొనగా అక్కడే కాపు కాసిన వారి భార్యలు భర్తలను ఫోన్ చేసి పిలిపించి మరీ మూకుమ్మడిగా దాడి చేసి మాపైనే ఫిర్యాదు చేస్తావా, నిన్ను ఈ రాత్రికే కడతేరుస్తామని బెదిరించినట్లు పేర్కొంది. వారి భార్యలు బయట ఉండగానే రెండవ మారు అత్యాచారం ఆ ముగ్గురు అత్యాచారం జరిపారని, తాను పోలీసులు ఇచ్చిన ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయిందని, దాదాపు 15 నిమిషాల పాటు ఫోన్ ఆన్‌లో ఉన్నప్పటికీ సరైన స్పందన రాలేదని వాపోయింది. తన వద్ద ఫోన్ లాక్కొని విసిరి కొట్టి ఒకరి తరువాత ఒకరు పైశాచికంగా గాయాలు చేస్తూ దారుణానికి ఒడిగట్టినట్లు పేర్కొంది. తాను కాసేపటికి తేరుకొని ఓ వ్యక్తి సాయంతో మోటార్ సైకిల్‌పై పోలీస్ స్టేసన్ చేరుకొని జరిగిన దురాగతం గురించి ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. తొలిసారి తనపై జరిగిన హత్యాయత్నం గురించి పోలీసులు నిర్లక్ష్యం చేసిన కారణంగానే రెండవ సారి మానభగంకు కారణమైందని, వారిపై సాధారణ కేసులు పెట్టడంతో ఒక రోజులోనే బయటకు వచ్చి రెండవ పార్యయం మానభంగానికి పాల్పడినట్లు బాధితులు కన్నీటి పర్యాంతరం అయ్యింది. తాము రెడ్డి కులస్తులమే అయినప్పటికీ ఎటువంటి ఆధారం లేని పేదవాళ్ళమని, తమలాంటి పేదవాళ్ళకు ఇంతటి అన్యాయం జరిగి రెండు నెలలు కావస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో పాలు పోవడంలేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తమకు జరిగే న్యాయం ఇదేనా? అంటూ ఆమె మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసింది.

# బీహార్‌లో జెడియు బిజెపి పొత్తులకు బీటలు!



**పాట్నా,ఆగస్టు 8:** బీహార్‌లో జెడియు, బిజెపి పొత్తులకు బీటలు వారుతున్నాయి. 2017లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసినప్పటినుంచి ఇరుపార్టీలమధ్య అభిప్రాయ బేధాలు పొడసూపినా అంత తీవ్రస్థాయికి చేరలేదు. నీతి ఆయోగ్ సమావేశంతో ఇపుడు ఈ పొత్తులకు బీటలు వారనున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వారి సంకీర్ణ కూటమి కూడా ఇకపై తెరమరుగవుతుందన్న అంచనాలు వెల్లువెత్తుతున్నాయి. నితీశ్‌కుమార్‌పార్టీ జెడియు ఇప్ప టికే బిజెపి తమ ముఖ్యమంత్రికి పార్టీపై పట్టులేదని తక్కువ అంచనావేస్తోందని, బిజెపి వైపునకు తిప్పుకునేం దుకు యత్నించిన ఎమ్మెల్యేలందరితోనూ మంగళవారం జెడియు శాసనసభాపక్ష సమావేశం నిర్వహిస్తున్నదని జెడియు బిజెపికి సంకేతాలు పంపించింది. నితీశ్ కుమార్‌కు పార్టీపై అప్రతిహతమైన పట్టు ఉందని చెప్పేం దుకే ఈ సమావేశం నిర్వహిస్తోంది. డిప్యూటీ సిఎం తార్‌కిషోర్ ప్రసాద్‌తో జరిగిన భేటీలో నితీశ్‌కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అపోహాలు లేవని, పొత్తులకు బీటలువారే ప్రమాదంలేదని చెప్పినట్లు తెలుస్తోంది. పార్టీ పరంగా బిజెపి పట్ల మరింత కఠినంగా ఉండాలని నిర్ణ యించినట్లు తెలుస్తోంది. నితీశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా గత ఏడాది ఎన్నికల్లో పనిచేసిందని, మిత్రపక్షాలను కించపరిచిందని పార్టీనేతలు చెపుతున్నారు. బిజెపి బాస్ జెపి నడ్డా ఇటీవలే ప్రాంతీయ పార్టీలు అదృశ్యం అవు తాయని, కేవలం బిజెపి మాత్రమే నిలుస్తుందని చేసిన వ్యాఖ్యలను ఈసందర్భంగా పార్టీనేతలు గుర్తు చేస్తు న్నారు. మంగళవారం పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరినీ కలుస్తారని, భవిష్యత్తు కార్యాచరణ ఏంచేయాలన్నది నిర్ణయిస్తారని చెపుతున్నారు. అయితే ఎమ్మెల్యేల్లో ఎవ్వరూ కూడా మధ్యంతర ఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేరు. కొత్త కూటమి ఏర్పాటుచేసుకునేందుకే సిద్ధం అవుతున్నారు. బిజెపితో తెగతెంపులుచేసుకుని వస్తే తాము జెడియుకు మద్దతిస్తామని నితీశ్‌కుమార్‌కు మద్దతిస్తామని ప్రకటించారు. బీహార్‌లో అతిపెద్ద ప్రతిపక్షంగా ఆర్‌జెడి ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. జెడియు,ఆర్‌జెడిలు రెండూ కలిసి ఆ తర్వాతకాంగ్రెస్ కూడా కలిసివస్తే ప్రభుత్వం ఏర్పాటుచేయవచ్చనే భావిస్తున్నారు. బీహార్‌ను రిమోట్‌కంట్రోల్ పాలన చేయాలని అమిత్‌సా భావిస్తున్నారని నితీశ్ గుర్రుగా ఉన్నారు. తన నిరసనను తెలియజేసేందుకే అమిత్‌షా, ప్రధాని మోడీలునిర్వహించిన కీలక సమావేశాలకు ఆయ న గైర్హాజరయినట్లు కూడా పార్టీనేతలు చెపుతున్నారు. ముందురోజే నీతిఆయోగ్ సమావేశాన్ని కూడా బాయ్ కాట్‌చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన అస్వ స్థులుగా ఉన్నారని చెపుతున్నా పాట్నాలో ఏర్పాటయిన రెండుప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు సమాచారం. దీనికితోడు నితీశ్‌కుమార్ పార్టీనుంచే కేంద్ర మంత్రిగా పని చేసిన ఆర్‌సిపిసింగ్ తనకు రాజ్యసభ కాలం పొడిగించకపోవడంతో పార్టీకి రాజీనామా చేసారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు అత్యంత విధేయుడిగా మారుతుం డటంతో నితీస్ ఆయనపై వేటువేసినట్లు పార్టీ సన్నిహి తులు చెపుతున్నారు. ఆయనపై అవినీతి ఆరోపణలు పెరిగాయి. కేంద్ర కేబినెట్‌లో మంత్రిపదవులు ఎక్కువ కావాలని డిమాండ్‌చేసిననితీశ్‌కు ఆర్‌సిపిసింగ్‌కు ఒక్కటే కేటాయించారు. 2024లో సార్వత్రిక ఎన్నికలతోపాటే బీహార్‌లో ఎన్నికలు జరుగుతాయి. అందుకు తగినట్లుగా పార్టీకిప్రాధాన్యం ఉండాలని కోరుతున్నారు. ఇటీవలే పాట్నాపర్యటనలో అమిత్‌షా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూడా నితీశ్‌కుమార్ తమ కూటమి నేతగా ఉంటారని ప్రకటించారు. అయితే పార్టీపరంగా వచ్చే ఎన్నికలకు గాను జెడియు ఇప్పటికిప్పుడు ఎలాంటి నిర్ణ యాలు తీసుకోలేదని పార్టీనేత లలన్‌సింగ్ వెల్లడించారు. మొత్తంగా చూస్తే వచ్చేఎన్నికల నాటికి పార్టీబేస్‌ను మరింత పెంచుకునేందుకుగాను కేంద్రంలోని బిజెపితో మరింత జాగ్రత్తగా వ్యవహరించేందుకు నితీశ్‌కుమార్ ఇప్పటి నుంచే అప్రమత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.



## పార్లమెంటు నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ,ఆగస్టు 8:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నిరవధిక వాయిదా పడ్డాయి. వాస్తవానికి మరో నాలుగురోజులపాటు సమావేశాలు జర గాల్సి ఉన్నప్పటికీ ముందుగానే వాయిదా పడ్డాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. 16 రోజులపాటు సమావేశం జరిగిన లోక్‌సభలో 16 బిల్లులు ఆమోదించారు. రాజ్యసభ ఛైర్మన్ ఎం వెంకయ్యనాయుడు కూడా సభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లుప్రకటించారు. సభా కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలు రాజ్యసభ సచివాలయం సభ్యులందరికీ పంపిణీచేస్తుందని చెప్పారు. సాధారణంగా నిరవధిక వాయిదాకు ముందే సభలో ఛైర్మన్‌రాజ్యసభలో కొనసాగిన కార్యక్రమాల వివరాలను వెల్లడి స్తారు.జులై 18నుంచి ఈనెల 12వ తేదీ వరకూ సమావేశాలను షెడ్యూలు చేసినా నాలుగురోజులముందే ఉభయసభలను నిరవధిక వాయిదా వేసారు. రాజ్యసభలో ఛైర్మన్ వెంకయ్యనాయుడు పదవీ కాలం పూర్తవుతుండటంతో సోమవారం వెంకయ్యనాయుడితో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ మోడీ ఆయన్ను అభినందించారు. భాషపై ఉన్న పట్టు, అవగాహనతోపాటు చట్టసభల వ్యవహారాలను సమర్థవంతంగా పర్యవేక్షించారని ఆయన అన్నారు.

## సిఎం నితీశ్‌కు నాకంటే బిజెపి నుంచే ముప్పు ఎక్కువ: ఎల్‌జెపి చీఫ్‌చిరాగ్‌పాశ్వాన్



**పాట్నా,ఆగస్టు 8:** ఎన్నికల్లో తాను ముఖ్యమంత్రిని అప్రదిష్ట పాలు చేసేందుకు కుట్రలు పన్నానని చెపుతున్న బీహార్ సిఎం నితీశ్‌కుమార్‌కు ఇపుడు తనకంటే తన మిత్రపక్షం బిజెపినుంచే ఎక్కువ ముప్పు ఎదురవుతోందని లోక్‌జనశక్తి చీఫ్ చిరాగ్‌పాశ్వాన్‌పేర్కొన్నారు. జెడియు జాతీయ అధ్యక్షుడు ఆర్‌సిపిసింగ్‌నుసైతం అవమానించారని, గతంలో శరద్‌యాదవ్, జార్జిఫెర్నాండెజ్‌లనుసైతం వేధించిన నితీశ్‌కుమార్‌కు ఇపుడు తన మిత్రపక్షంనుంచే ముప్పు ఎదుర్కొంటున్నారని ఎద్దేవాచేసారు. ఏ ఒక్కపార్టీ కూడా ఇప్పటివరకూ రాజకీయ చరిత్రలో తమ పార్టీ జాతీయ అధ్యక్షుడిపై అవినీతి ఆరోపణలు గుప్పించలేదని, నితీశ్‌కుమార్ ఒక్కరే అని అన్నారు. గత ఎన్నికల్లో చిరాగ్‌పాశ్వాన్ తన పార్టీతరపున బరిలోకి దించిన అభ్యర్థులందరూ బిజెపి రెబెల్ అభ్యర్థులని, దీనివల్లనే జెడియు స్థానాలు 45కి పడిపోయా యని, చిరాగ్‌మోడల్ వెన్నుపోటు అంటూ ప్రస్తుత పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజీవ్‌రంజన్‌సింగ్ అలియాస్ లలన్‌సింగ్ చెప్పడాన్ని చూస్తే గత ఎన్నికల్లో జెడియుకు ఎల్‌జెపినుంచి గట్టిదెబ్బ తగిలిందనే తెలుస్తోంది. చిరాగ్ మోడల్ అంటూ ఉంటే బీహార్ మొదట ఆ తర్వాతే ఏదైనా అని చిరాగ్ చెపుతున్నారు. ముఖ్యమంత్రి తమను తమపార్టీని ఏనాడూ గౌర వించలేదన్నారు. జనతాదళ్ యునైటెడ్ కాదని ఒక వేరుపడిన ఇల్లు లాంటిదని ఆర్‌సిపి అందువల్లనే వైదొలి గారని లలన్‌సింగ్, ఉపేంద్ర కుష్వాహ్ వంటివారే నితీశ్‌కు అవసరమని ఆరోప ణలు గుప్పించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలుచేసేందుకు కీలకమైన నీతి ఆయోగ్ సమావేశానికి ముఖ్యమంత్రి తన అహంకారంతో గైర్హాజరయ్యారని,దీనివల్ల రాష్ట్రాభివృద్ధికి విఘాతం కలుగుతున్నదని అన్నారు. ఆయన అహంకారం వల్ల బీహార్ ఇపుడు నష్టపోతోందని చిరాగ్‌పాశ్వాన్ వెల్లడించారు.నీతిఆయోగ్ సమావేశానికి వెళ్లడానికి ముఖ్య మంత్రికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆయన బిజెపిని వ్యతిరేకించవచ్చని, ఆయనకంటే ఎక్కువగా ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, బెంగాల్ సిఎం మమతా బెనర్జీలు వ్యతిరేకిస్తున్నారని, వారిద్దరూ కూడా నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకా లేదా అని చిరాగ్ ప్రశ్నించారు. తన అహంకార ధోరణి వల్లనే ప్రధాని ముందు రాష్ట్ర డిమాండ్లు ఉంచలేకపోయారని పాశ్వాన్ స్పష్టం చేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 16,167, మృతులు 41

### దేశంలో మొత్తం బాధితులు 4,41,61,899

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తికొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,167 కేసులు నమోదయ్యాయి. 41మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,41,61,899కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,99,659మంది కోలుకోగా 1,35,510మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,730కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.50 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజి టీవ్ కేసులసంఖ్య 80,59,732కి చేరగా,78,99,582మంది వరకు కోలు కున్నారు.1,48,139మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజి టీవ్ కేసులసంఖ్య 67,29,855కి చేరింది. అందులో 66,48,627 మంది కోలుకున్నారు. 70,572మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 40,20,087కి చేరింది.అందులో 39,68,029 మంది కోలు కున్నారు.40,160మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,52,698కి చేరింది. అందులో 35,04,776మంది కోలుకు న్నారు. 38,033 మంది మరణించారు.

## ప్రతి పదిలక్షల జనాభాలో 75వేలకుపైగా వైరస్ కేసులే

### ప్రపంచంలో 58.96 కోట్లకుపెరిగిన కరోనా కేసులు, 64.37లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఆగస్టు 8:** ప్రపంచదేశాల్లో కరోనా రోజు రోజుకూ పెరుగుతోంది. గడచిన 24గంటల్లో 3.46 లక్షలకేసులు నమోదుకాగా ప్రతి పదిలక్షల జనాభాకు 75,647కేసులు వస్తున్నాయి. అలాగే 826 మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు సర్వే నివేదికలు వెళ్లాయి. ప్రపంచదేశాల్లో సోమవారం నాటికి మొత్తం 58.96 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.37 లక్షలమంది చనిపో యారు. మరో 43,695 మందిపరిస్థితి ఆందోళ నగా ఉంది. రికవరీలు 56.17 కోట్లకుపైగా ఉంటే మరో 2.20 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.72 కోట్ల మందికి కరోనా సోకి వారిలో 18.83 లక్షల మంది చని పోయారు. మరో 9129 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.85 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 68.80 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.15 కోట్లవ ందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.08 లక్షలమంది చనిపోయారు. 9940 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.45 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 54.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.52 లక్షల మంది చనిపోయారు. మరో 12,890 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 16.49 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 76.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.18 లక్షలమంది చనిపోయారు. మరో 10,570 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.19 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 11.23 లక్షల మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,009 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,72,097 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీప కల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.16 కోట్ల మందికి కరోనా సోకి 17,480 మంది చని పోయారు. రికవరీలు 1.13 కోట్లకుపైగా ఉంటే మరో 3.93లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరా టం చేస్తున్నారు.

## నవంబర్ దాకా ఎస్‌ఎస్‌ఎల్‌వీ రెండో ప్రయోగం లేనట్లే



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 8 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరొక ఎస్‌ఎస్‌ఎల్‌వీ ప్రయోగం నవంబర్‌లో ఉండవచ్చని తెలుస్తోంది. అయితే ఇది అధికారికంగా వెల్లడి కాలేదు. ఆదివారం జరిగిన ఎస్‌ఎస్‌ఎల్‌వీ సిరీస్‌లో తొలి ప్రయోగం విఫలమైన విషయం విదితమే. మరో రాకెట్‌ను మూడు రోజుల్లో తయారు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఇందులో ప్రయోగించే ఉపగ్రహాలు సిద్ధం కాకపోవడంతో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రెండవ ప్రయోగం ఆలస్యం కానుంది. 10 నుంచి 500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను తక్కువ అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు ఈ బుల్లి రాకెట్ అభివృద్ధి చేశారు. అయితే ఆ తరహా ఉపగ్రహాలు సిద్ధం చేసుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేయాల్సి ఉంది. ఇదిలావుంటే అభివృద్ధి కారక రాకెట్లను మూడింటిని కేవలం మన ఉపగ్రహాల ద్వారానే పంపించి పరీక్షించాల్సి ఉంది. అందుకని డెవలప్‌మెంట్‌లో భాగంగా డీ1, డీ2, డీ3 రాకెట్లను త్వరలో ప్రయోగించి అవి విజయం సాధించిన తర్వాత వాణిజ్య లాభాలు ఆర్జించేందుకు ఇతర దేశాల ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ల ద్వారా ప్రయోగించాలని ఇస్రో భావిస్తోంది. ఇదిలావుంటే ఎస్‌ఎస్‌ఎల్‌వీ డీ-1 రాకెట్ వైఫల్యంపై ఫెయిల్యూర్ అనాలసిస్ కమిటీని ఇస్రో ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ కమిటీ నిశితంగా విశ్లేషించి రాకెట్ ప్రయోగంలో లోటుపాట్లను నిర్ధారించాల్సి ఉంది. ఇందుకుగాను మొదటి మూడు దశలు సక్రమంగా పనిచేసిన కారణంగా శ్రీహరికోటలో నిర్మించిన ఘన ఇంధన మోటార్ల తప్పిదం వల్ల రాకెట్‌కు ఎటువంటి ముప్పు ఏర్పడలేదని షార్ వర్గాలు అంటున్నాయి. కేవలం మూడు దశల అనంతరం కొత్తగా ఏర్పాటు చేసిన వీటీఎంలో తలెత్తిన సెన్సార్ సమస్య వల్లనే ప్రయోగం విఫలమైనట్లు ఒక అంచనాకు వచ్చిన నేపథ్యంలో వీటీకీ తయారీలో కీలకపాత్ర పోషించిన త్రివేంద్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్‌లోనూ విచారణ జరపనున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ త్వరలోనే త్రివేంద్రం వెళ్లి లోటుపాట్లను అంచనా వేసి త్వరలోనే ప్రయోగించే రెండవ రాకెట్‌లో సరిదిద్దుకునే అవకాశాలు ఉన్నాయి.



## మహిళను కొట్టిన బిజెపి కార్యకర్తకు షాక్.. బుల్డోజర్‌తో ఇల్లు కూల్చివేత

**లక్నో, ఆగస్టు 8:** ఉత్తరప్రదేశ్‌లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. బిజెపి కార్యకర్త శ్రీకాంత్ త్యాగి ఇంటి వద్ద అక్రమ నిర్మాణాన్ని బుల్డో జర్లతో కూల్చివేశారు అధికారులు. నోయిడా సెక్టార్ 93లోని గ్రాండ్ ఒమాక్సీ హౌసింగ్ సొసైటీలో ఉన్న ఈ ఇంటికి సోమవారం ఉదయం పోలీసు బృందాలతో వెళ్లారు. అనంతరం త్యాగి ఇంటి ముందు భాగాన్ని కూలగొట్టారు. శ్రీకాంత్ త్యాగి ఇదే హౌసింగ్ సొసైటీలోని ఓ మహిళపై దాడి చేసిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. శుక్రవారం జరిగిన ఈ ఘటనలో పొరుగింటి మహిళను కొట్టడమే గాక దుర్భాషలాడాడు. ఇందుకు సంబంధించిన విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. శ్రీకాంత్ త్యాగి ఇంటిముందు అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని హౌసింగ్ సొసైటీ సంఘం 2019లోనే ఫిర్యాదు చేసింది. నోయిడా అధికారులు 2020లోనే త్యాగికి నోటీసులు జారీచేశారు. ఇప్పుడు నేరుగా బుల్డోజర్లతో వెళ్లి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. అయితే యుపిలో ఇప్పటి వరకు విపక్షాలకు చెందిన వారినే లక్ష్యంగా చేసుకుని బుల్డోజర్లతో ఇళ్లను కూలగొడుతున్నారని ఆరోపణ లొచ్చాయి. కానీ ఇప్పుడు బిజెపి కార్యకర్త ఇంటిపైకే అధికారులు బుల్డోజర్ తీసుకెళ్లడం చర్చనీయాంశమైంది.

## ఇజ్రాయెల్ గాజా మిలిటెంట్ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం



**గాజా(పాలస్తీనా),ఆగస్టు 8:** ఇజ్రాయిల్‌సైన్యం పాలస్తీనా గాజా మిలిటెంట్లమధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు వచ్చింది. మూడురోజులపాటు కొనసాగిన హింసలో డజన్లకొద్దీ పాలస్తీనియన్లు చనిపోయారు. ఇజ్రాయిలీలకు చెందిన వందలాది మందినిత్యజీవనానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇజ్రాయిల్, గాజా మిలిటెంట్‌గ్రూపులమధ్య అత్యంత తీవ్రస్థాయిలో ఈమూడురోజులపాటు ఘర్షణలు కొనసాగాయి. ఇజ్రాయిల్,హమాస్ మధ్య 11 రోజులపాటు గత ఏడాది తీవ్రస్థాయిలో యుద్ధంజరిగిన సంగతి తెలిసిందే. ఈజిప్ట మధ్యవర్తి త్వంతో తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం, హింసవిమరణ ఒప్పందం ముందురోజు రాత్రి 11.30 గంటలనుంచి ఎట్టకేలకు అమలుకువచ్చింది. ఇజ్రాయిలీ సైనికులుమిలిటెంట్ రాకెట్లపైనే దాడులు ఎక్కువజరిపారు. కాల్పుల విరమణ ఉల్లంఘించినట్లయితేమరింత తీవ్రంగా స్పందిస్తామని ఇజ్రాయిల్ పాలస్తీనాను హెచ్చరించింది. గతవారంనుంచి ఇజ్రాయిలీ విమానాలు గాజాలోని లక్ష్యాలపై దాడులుచేస్తున్నాయి. పాలస్తీనా జీహాద్ మిలిటెంట్‌గ్రూప్ ఇరాన్ మద్ద తుతో వందలాది రాకెట్లను ప్రతిగా ఇజ్రాయిల్‌పైకి వదిలింది. సరిహద్దు వివా దాలు ఇపుడు యుద్ధ స్థాయికి మారిపోయాయి. సుదీర్ఘకాలం ఈ హింసాత్మక వివాదాలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్,గాజాలపై జరుగుతున్న దాడులపై ఐక్యరాజ్యసమితి కూడా అత్యవసర సమావేశం ఏర్పాటుచేసింది. ఈనెలలోనే చైనా సమితి భద్రతామండలికి అధ్యక్ష స్థానంలో ఉంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌నుంచి వచ్చిన విజ్ఞప్తిమేరకు మండలి సమావేశం నిర్వహిం చింది. అంతేకాకుండా చైనా,ఫ్రాన్స్,ఐర్లాండ్‌నార్వేదేశాలు కూడా ఇజ్రాయిల్, పాలస్తీనా వివాదాలను సద్దుమణిగేందుకు చర్యలు చేపట్టాలని కోరడంతో భద్రతా మండలి సమావేశం నిర్వహించింది.

## శ్యామ్‌జీ ఆలయంలో తొక్కిసలాట: ముగ్గురు మహిళలు మృతి




**జైపూర్, ఆగస్టు 8:** రాజస్థాన్‌లో విషాదం చోటు చేసుకుంది. సికార్‌లోని ఖతు శ్యామ్‌జీ ఆలయంలో సోమవారం తెల్ల వారుజామున తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం జైపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఆలయ ముఖద్వారా వద్ద ఉదయం 5 గంటల ప్రాంతంలో తొక్కిసలాట జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. హిందూ సంప్రదాయం ప్రకారం, చాంద్రమాన కేలండర్‌లో 11వ రోజును శ్రీకృష్ణుని అవతారంగా విశ్వసిస్తారు. ఈ మాసోత్సవంలో సోమవారం ఖతు శ్యామ్ జీ దర్శనాన్ని శుభప్రదంగా భావిస్తారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గుడి బయట భక్తులు గేట్లు తెరిచే వరకు భారీ సంఖ్యలో వేచి ఉన్నారు. గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపికి పరుగులు తీశారు. ఈ క్రమంలో ఒక మహిళ స్పృహతప్పి పడిపోయింది. వెనుక నుంచి భక్తులు ఒక్కసారిగా ప్రవేశం చడానికి ప్రయత్నించడంతో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసుల బృందం వెంటనే ఆలయానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సికార్ ఎస్పీ కున్వర్ రాష్ట్రదీప్ మాట్లాడుతూ,పరిస్థితి అదుపులో ఉన్నట్లు వెల్లడించారు. మరికొంత మంది కూడా గాయపడినట్లు తెలిపారు. కాగా, ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని సికార్ లోని ఖతు శ్యామ్‌జీ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ప్రాణాలు కోల్పో యిన వారి కుటుం బాలకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## యుపిలో ఎస్పీ లీడర్ కారును ఢీకొన్న లారీ ఏకంగా 500 మీటర్లు ఈడ్చుకెళ్లిన వైనం

**లక్నో, ఆగస్టు 8:** సమాజ్ వాది పార్టీకి చెందిన ముఖ్య నేత కారు రోడ్డు ప్రమా దానికి గురైంది. ఆయన కారును ఢీకొట్టిన లారీ దాదాపు 500 మీటర్ల వేగం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కానప్పటికీ, స్థానికంగా కలకలం సృష్టించింది. యుపిలోని మెయిన్‌పురిలో చోటుచేసుకున్న ఈ రోడ్డు ప్రమాదా నికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం అర్థరాత్రి సమాజ్ వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవేంద్ర సింగ్ యాదవ్ ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టింది. అలా ఢీకొన్న లారీ, కారును ఏకాఎకిన 500 మీటర్ల వరకు ఈడ్చుకెళ్లింది. ప్రమాదం జరిగిన ప్రాంతమంతా రద్దీగా ఉంది. అయినప్పటికీ ట్రక్కు అంత దూరం ఈడ్చుకెళ్లడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే ట్రక్కు కారును ఢీకొనగానే స్థానికులు పరుగెత్తుకెళ్లారు. కారును ఈడ్చుకెళ్తుండగా, ట్రక్కును వెంబడించారు. బైక్‌లపై కొందరు, పరుగురు తీస్తూ మరికొందరు వెళ్లారు. కొంత దూరం వెళ్లాక ట్రక్కు ఆగిపోవడంతో డ్రైవర్‌ను పట్టుకుని చితకబాదారు. కాగా ప్రమాద సమయంలో ఎస్పీ నేత ఒక్కరే కారులో ఉన్నారు. కారులో చిక్కుకున్న ఆయనను క్షేమంగా బయటకు తీశారు స్థానికులు. ఈ ఘటనలో ఆయనకు ఎలాంటి గాయం అవలేదు. దాంతో స్థానికులు సమాజ్ వాది పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. ట్రక్కు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు పోలీసులు. కారును 500 మీటర్ల మేర ఈడ్చుకెళ్లిన విధానం చూసి ఇది నిజంగా ప్రమాదమేనా? ఏమైనా కుట్ర ఉందా అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. కాగా స్వల్పగాయాలైన దేవేంద్ర సింగ్ యాదవ్ స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స తీసుకుని, అక్కడి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

## సంజయ్ రౌత్‌కు కోర్టులో దక్కని ఊరట



**ముంబై, ఆగస్టు 8:** పాత్రాచాల్ కుంభకోణానికి సంబంధించిన మనీలాం డరింగ్ కేసులో అరెస్టైన శివసేన ఎంపీ సంజయ్ రౌత్‌కు ఊరట లభిం చలేదు. ఈ కేసులో ఆయనను మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తూ ముంబైలోని ప్రత్యేక కోర్టు సోమవారం ఆదేశాలు జారీచేసింది. గోరేగావ్ శివారులోని పాత్రాచాల్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టు లో ఆర్థికపరమైన అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగానే ఆగస్టు 1న ఇడి అధికారులు సంజయ్ రౌత్‌ను అరెస్టు చేశారు. తొలుత ప్రత్యేక కోర్టు ఈ నెల 4 వరకు ఇడి కస్టడీకి అనుమతించగా, ఆ తర్వాత దాన్ని 8వ తేదీ వరకు పొడిగించింది. ఆ కస్టడీ సోమవారం ముగియడంతో ఇడి ఆయన్ను కోర్టులో హాజరుపరిచింది.

ఈ కేసులో దర్యాప్తు సంస్థ రౌత్ కస్టడీని పొడిగించమని కోరలేదు. దీంతో న్యాయ స్థానం ఆయనను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తున్నట్లు వెల్లడించింది. కస్టడీ సమయంలో ఇంటి భోజనం, మందుల కోసం రౌత్ చేసిన అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. జైలు నియమాల ప్రకారం, అధికారులు తగిన పడక ఏర్పాట్లు చేస్తారని కోర్టు స్పష్టం చేసింది. కాగా ఈ కేసు దర్యాప్తు నిమిత్తం సంజయ్ రౌత్ భార్య వర్షా రౌత్‌కు కూడా ఇడి సమన్లు జారీచేసింది. దీంతో గతశనివారం ఆమె దర్యాప్తుసంస్థఎదుటవిచారణకు హాజరయ్యారు.

## అశోక్ గెహ్లాట్ రాజీనామా చేయాలని నిర్భయ తల్లి డిమాండ్

**జైపూర్, ఆగస్టు 8:** రాజకీయ నాయకులు ఒక్కోసారి చేసే వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్నే రేపుతాయి. తాజాగా కొద్దిరోజుల క్రితం రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ హత్యాచారాలపై చేసిన కామెంట్స్ ఇప్పుడు కాకరేపుతున్నాయి. ఇటీవల ఢిల్లీలో నిరుద్యోగం, ధరల పెరుగుదలను నిరసి స్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బ్లాక్ ప్రొటెస్ట్‌లో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ, దేశంలో హత్యాచారాలు పెరిగిపోవడానికి చట్టాలే కారణమని వ్యాఖ్యానించారు. అత్యాచారాలకు పాల్పడేవారిని ఉరితీసే చట్టం అమల్లోకి వచ్చిన తర్వాతే దేశవ్యాప్తంగా అత్యాచారాలు, హత్యలు ఎక్కువయ్యాయంటూ పరోక్షంగా నిర్భయ చట్టాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై బిజెపితో పాటు ఇతర రాజకీయ పక్షాలు మండిప డుతున్నాయి. ఈ క్రమంలో నిర్భయ తల్లి ఆశాదేవి స్పందించారు. ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. అశోక్ గెహ్లాట్ వ్యాఖ్యలు నేరస్తులకు మద్దతిచ్చేవిగా ఉన్నాయని విమర్శించారు. అత్యాచారానికి పాల్పడేవారిని ఉరితీసే చట్టం రాకముందే ఎంతోమంది బాలికల హత్యలు జరిగాయని ఆశాదేవి గుర్తు చేశారు. ప్రజల మనస్థత్వంలో మార్పురాకపోవడమే అశోక్ గెహ్లాట్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు ఎంతో ఇబ్బందికరమైవని, హత్యాచార బాధితుల కుటుంబాలను ఆయన ఎగతాళి చేశారని తెలిపారు. నిర్భయ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని ఆశాదేవి గుర్తు చేశారు. హత్యాచార బాధితుల పట్ల సానుభూతి లేకపోవడమే కాకుండా నిందితులకు మద్దతిచ్చేలా రాజస్థాన్ సిఎం వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. దేశ ప్రజలకు క్షమాపణలుచెప్పడంతో పాటు, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆశాదేవి డిమాండ్ చేశారు. తన వ్యాఖ్యలపై వివాదం రెకెత్తడంతో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ స్పందించారు. తాను నిజం మాత్రమే మాట్లాడానని, మహిళలపై అత్యాచారానికి పాల్పడినప్పుడు బాధితురాలు నిందితుడిని గుర్తిస్తుందేమోననే భయంతో వారిని చంపేస్తారనే ఉద్దేశంతోనే మాట్లాడానంటూ క్లారిటీ ఇచ్చారు. అయినప్పటికీ అశోక్ గెహ్లాట్ వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది.

### తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| కృష్ణా పరీవాహకం | | | | |
| ఆలమట్టి | 129.72 | 122.97 | 72,500 | 72,500 |
| నారాయణపూర్ | 37.64 | 35.64 | 70,000 | 80,620 |
| ఉజ్జయిని | 117.24 | 109.63 | 9,362 | 551 |
| జూరాల | 9.66 | 7.89 | 43,000 | 43,333 |
| తుంగభద్ర | 105.86 | 101.85 | 1,26,771 | 1,09,675 |
| శ్రీశైలం | 215.81 | 212.92 | 1,38,436 | 91,214 |
| నాగార్జునసాగర్ | 312.05 | 268.87 | 70,359 | 35,484 |
| మూసి | 4.46 | 2.79 | 5,941 | 8,872 |
| పులిచింతల | 45.77 | 40.35 | 30,548 | 31,492 |
| గోదావరి పరీవాహకం | | | | |
| జైక్వాడి | 102.73 | 97.78 | 7,863 | 2.189 |
| సింగూరు | 29.91 | 28.20 | 5,735 | 13,770 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 8,000 | 8,000 |
| శ్రీరామసాగర్ | 90.31 | 77.38 | 42,570 | 30,186 |
| మధ్యమానేరు | 27.50 | 20.28 | 7,952 | 2,199 |
| దిగువ మానేరు | 24.07 | 21.15 | 10,783 | 10,783 |
| కడెం | 7.60 | 4.24 | 20,886 | 11,141 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.87 | 1,48,190 | 1,90,246 |




# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

**ముంబయి:** టి20 ప్రపంచకప్ పోటీలకు ముందే జరగనున్న ఆసియా కప్‌టోర్నీకి టీమిండియా సిద్ధం అయింది. ఈనెల 27నుంచి యుఎఇ వేదికగా జరగనున్న క్రికెట్ ఆసియా కప్ టోర్నీకి జట్టును బిసిసిఐ సోమవారం రాత్రిప్రకటించింది. టోర్నీలోపాల్గొనే ఆటగాళ్ల జాబితాను విడుదలచేసింది. గాయం కారణంగా కీలకబౌలర్లు బుమ్రా, హర్షల్‌పటేల్‌లు దూరం అవుతున్నారు. వాళ్లు ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సిఎలో కోలుకుంటున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, దినేశ్‌కార్తీక్, హార్దిక్ పాండ్యా, జడేజా, అశ్విన్, చైచాహల్, భువనేశ్వర్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్‌లు జట్టులో ఎంపికయ్యారు. ఈనెల 27నుంచి సెప్టెంబరు 11 వరకూ యుఎఇలో ఆసియాకప్‌పోటీలు జరుగుతాయి. రెండోరోజే గ్రూప్‌ఏ విభాగంలో భారత్ పాక్ జట్లు 28వ తేదీ తలపడుతున్నాయి. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్‌చేతిలో ఓటమిపాలయిన టీమిండియా ప్రతీకారంకోసం ఎదురుచూస్తోంది. ఆసియాకప్‌ను ఈ ఏడాది టి20 ఫార్మాట్‌లోనిర్వహించాలని ఏసియన్‌క్రికెట్ కౌన్సిల్‌యోచిస్తోంది. తొలుత శ్రీలంక వేదికగా నిర్వహించాలనినిర్ణయించినా అక్కడి అనిశ్చితి కారణంగా వేదికను యుఎఇకి మార్చారు. దుబాయి, షార్జా మైదానాల్లో ఈపోటీలు జరుగుతాయి. ఈసారి మొత్తం ఆరుజట్లు పోటీపడతున్నాయి. భారత్ పాకిస్థాన్, శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌తోపాటు ఆసియా ఖండానికి చెందిన మరోజట్టు తలపడుతుంది. ఆరోజట్టును క్వాలిఫయర్‌ద్వారా డిసైడ్‌చేస్తారు. ఆగస్టు 20నుంచి యుఎఇ, కువైట్, సింగపూర్, హాంకాంగ్ జట్లతో క్వాలిఫయర్‌మ్యాచ్లఉ జరుగుతాయి. ఈమ్యాచ్‌ల్లో తలపడి అందులోని ఒక జట్టు ఆసియాకప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది. మొత్తం ఆరుజట్లను రెండుగ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్‌ఎలో భారత్, పాకిస్థాన్, క్వాలిఫయర్ జట్లు ఉన్నాయి. గ్రూప్‌బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. తొలుత భారత్ గ్రూప్‌ఏలోని పాక్ క్వాలిఫయర్‌జట్టుతో లీగ్‌మ్యాచ్‌లు ఆడుతుంది. గత ఆసియాకప్ 2018లో భారత్‌విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే.

## ఒత్తిడి వల్లనే ఫైనల్స్‌లో విక్టరీ

# సాధించలేకపోతున్నాం

### టీమిండియా ఉమన్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌గేమ్స్ లో క్రికెట్ గోల్డ్‌మెడల్ మ్యాచ్‌లో గెలుపు అంచుల్లో భారత మహిళాజట్టు ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలయింది. భారత మహిళల క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ఫైనల్స్ లో బ్యాటింగ్ విషయంలోచేసిన తప్పులు ఖండించింది. 162 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకిదిగిన భారత్ 9 పరుగుల తేడాతోనే ఓటమి పాలయింది. దీనితోఆస్ట్రేలియా పోడియంపైనా గోల్డ్‌మెడల్ అందుకోగా భారత్ సిల్వర్‌తో సరిపెట్టుకుంది. కొన్నేళ్లలో భారత్‌మెగా టోర్నీఫైనల్‌లో ఓడిపోవడం ఇది మూడోసారి. చాలాసార్లు మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌ల్లో అవేతప్పులుచేసినట్లు కౌర్ వెల్లడించింది. తప్పులు పునరావృతం చేయడం మానేస్తేనే జట్టుమెరుగుపడుతుందన్నారు. బిగ్‌టోర్నీ ఫైనల్స్‌లో ప్రతిసారీ మేం బ్యాటింగ్‌లో ఒకేరీతిలో తప్పులుచేసామని, అదిమేం మెరుగు పరుచుకోవాలని, లీగ్‌దశలో లేదా ద్వైపాక్షిక సిరీస్‌లో ఈతప్పులుచేయలేమని ఎందుకో ఫైనల్ మ్యాచ్‌ల్లో మాత్రం తప్పులు దొర్లుతున్నాయని అన్నారు. ఫైనల్‌మ్యాచ్ ప్రెషర్ మామైండ్‌ని ఎక్కడో బ్లాంక్‌చేస్తోందని అదే అసలు ప్రాబ్లమ్ అవుతోందని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. చివరి ఆరువోర్లలో భారత్‌కు 50 పరుగులు అవసరమైతే టీమిండియా గెలుపుఖాయం అనిపించింది. తర్వాత 13 పరుగుల వ్యవధిలోనే ఐదు వికెట్లు నష్టపోయిన భారత్ తీవ్ర కష్టాల్లోపడింది. అందువల్లనే భారీ మూల్యం చెల్లించింది. జట్టులోమరో నికార్సయిన బ్యాటర్ అవసరముందని హర్మన్ అభిప్రాయపడింది. జట్టులో మరో నికార్సయిన బ్యాటర్‌కోసం చూస్తున్నామని అదనపు బ్యాటర్ ఉంటే వికెట్లు నష్టపోబోమని ఆమె చెపుతోంది. తొలుత రెండు వికెట్లు పడిన తర్వాత జెమీమారోడ్రిగ్స్, నేను కలిసి భాగస్వామ్యం జట్టుకు ఎంతో కీలకం అయిందని వెల్లడించింది. ఏదిఏమైనా కామన్వెల్త్ ఫైనల్ మ్యాచ్ మాకు ఒక పాఠం లాంటిదని చెప్పుకొచ్చింది. కొన్నిసార్లు కొన్ని అంశాలను నియంత్రించలేమని అయినా చివరినిమిషం వరకూ గెలుపుబాటలోనే నడిచామని, పూజావస్త్రాకర్ లేదా నేను చిరివరకూ ఉంటే గేమ్‌ను గెలిచేవాళ్లమేనని కానీ అది జరగలేదని హర్మన్‌ప్రీత్ వెల్లడించింది. గోల్డ్ మిస్ అయినాజట్టు ఆటతీరుపట్ల కౌర్ సంతోషం వ్యక్తంచేసింది. కామన్వెల్త్‌గేమ్స్ లో మా ఆటతీరు అద్భుతంగా వచ్చిందని ఈక్రీడల్లో ఆడటం ఇదేమొదటిసారి అని వెల్లడించింది. తొలిసారి టోర్నీలో రజతం సాధించడం సంతోషంగా ఉందని చెప్పింది.

## నేపాల్‌క్రికెట్‌జట్టు కోచ్‌గా మనోజ్‌ప్రభాకర్

**ఖాట్మండు:** నేపాల్‌క్రికెట్‌జట్టు హెడ్‌కోచ్‌గా భారత మాజీ క్రికెటర్‌మనోజ్‌ప్రభాకర్ ఎంపికయ్యాడు. నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ అధికారికంగాప్రకటించింది. మనోజ్‌ప్రభాకర్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఆతడు రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ వంటి రంజీ జట్లకు కోచ్‌గా పనిచేసాడు. అలాగే టి20 ప్రపంచకప్ 2016 సమయంలో ఆఫ్ఘనిస్తాన్జట్టుకు బౌలింగ్‌కోచ్‌గా కొనసాగాడు. ఇక 39 టెస్టులు, 130 వన్డేల్లో భారత్‌తరపున ప్రభాకర్ ఆడాడు. 1980నుంచి 1990లో భారత జట్టులోకీలక ఆటగాడిగా ప్రభాకర్ ఉన్నాడు. ఆతడు తన అంతర్జాతీయ కెరీర్‌లో 3500 పరుగులతోపాటు 253 వికెట్లుసాధించాడు. భారత మాజీ స్టార్ ఆల్‌రౌండర్‌మనోజ్‌ప్రభాకర్‌ను నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు ప్రధానకోచ్‌గా నియమించాం. నేపాల్‌జట్టును పటిష్టమైన జట్టుగా తీర్చిదిద్దుతారని భావిస్తున్నట్లు క్రికెట్‌నేపాల్‌బోర్డు ట్వీట్‌చేసింది.

## నిరాశపరిచిన భారత్ పురుషుల హాకీజట్టు

### ఆసీస్ చేతిలోఓటమి, రజత పతకంతో సరి



**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో ఈసారి హాకీ టీమ్ ఎలాగైనా మెడల్‌సాధిస్తుందన్న ఆశలకు గండికొట్టింది. ఫైనల్‌మ్యాచ్‌లోఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలయింది. సిల్వర్‌మెడల్‌తో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి కావడం గమనార్హం. ఈ మూడుసార్లు ప్రత్యర్థి ఆస్ట్రేలియానే. మరోవైపు బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు పతకాల పంటపండించారు. ఆస్ట్రేలియా చేతిలో 0:7తో ఓటమి పాలయింది. ఫైనల్‌పోరు ఏకపక్షంగా సాగింది. ఈ గేమ్స్ లో నాలుగు క్వార్టర్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఆసీస్‌జట్టు భారత్‌ను 7:0తో ఓడించింది. మొత్తం మీద భారత్ ఈసారి కామన్వెల్త్ గేమ్స్ లో 61 పతకాలుసాధించింది. వీటిలో 22స్వర్ణపతకాలు 16 రజతాలు, 23 కాంస్యపతకాలున్నాయి. పతకాల పట్టికలో భారత్ నాలుగోస్థానంలో ఉంది. కామన్వెల్త్‌గేమ్స్ లో పురుషుల హాకీ విభాగంలో అన్నిసార్లు స్వర్ణపతకం సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా చరిత్ర సృష్టించింది. కామన్వెల్త్‌క్రీడల్లో ఆస్ట్రేలియా పురుషుల హాకీ జట్టు ఆరుసార్లు గోల్డ్‌మెడల్‌సాధించి తిరుగులేని జట్టుగా నిలిచింది. అలాగే కామన్వెల్త్‌క్రీడల్లో భారత పురుషులజట్టు ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఇప్పటివరకూ మూడుసార్లు ఓటమి పాలయి రజత పతకంతో సరిపెట్టుకుంది. 2010లో 0:8తోను, 2014లో 0:4తోను, ఈసారి 0:7తోను ఓటమి పాలయింది. 2018 లో నాలుగోస్థానంలో, 1998లో నాలుగోస్థానంలో 2006లో ఆరోస్థానంలో భారత్ హాకీజట్టునిలిచింది.



### వెన్ను గాయంతో ఆసియాకప్‌కు

# బుమ్రా దూరం!

**న్యూఢిల్లీ:** టీమిండియాలో పేస్‌దళనాయకుడు జస్‌ప్రీత్‌బుమ్రా ఈనెల 27నుంచి ప్రారంభం అవుతున్న ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌కు దూరం అయ్యాడు. భారత జట్టును సోమవారం ప్రకటించాల్సి ఉంది. ఈలోపే బుమ్రా ఆసియాకప్‌కు దూరం అవుతున్నట్లు వినవచ్చింది. అయితే అధికారికంగా ధృవీకరించలేదు. ఆతడు ఆసియా కప్‌లో ఆడబోడు. ఆతను మా ప్రధాన బౌలర్ కానీ టి20 ప్రపంచకప్‌కు ముందు మేంఆతడిని జాగ్రత్తగా ఉంచాలనుకుంటున్నాం.అందువల్ల ఆతడిని ఆసియా కప్ టీమ్‌లోకి ఎంపికచేయడంలేదు. ఆతడు వీలనంత తొందరగా కోలుకోవాలని భావిస్తున్నట్లు బిసిసిఐకి చెందిన ఒక అధికారి తెలిపాడు.

## దులీప్‌ట్రోఫీతో దేశవాళీ క్రికెట్‌టోర్నీలు స్టార్ట్



**న్యూఢిల్లీ:** బిసిసిఐ భారత దేశవాళీ సీజన్ 2022 షెడ్యూలుప్రకటించింది.సీజన్‌లో 1500కిపైగా మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసీజన్ సెప్టెంబరు మొదటివారంలోప్రారంభం అవుతుంది. 2023 మార్చినెల చివరివరకూ కొనసాగుతాయి. ప్రతిష్టాత్మకమైన దులీప్‌ట్రోపీతో సీజన్‌ప్రారంభం అయింది. దీని తర్వాత ఇరానీ కప్ జరుగుతుంది. దులీప్‌ట్రోఫీ సెప్టెంబరు 8నుంచి 25వరకూనాకౌట్‌ప్రాతిపదికన జరుగుతుంది. ఆరుజోన్‌లు నార్త్, సౌత్, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్, నార్త్‌ఈస్ట్ జోన్లలో ఈపోటీలుంటాయి. డే టోర్నమెంట్లలో సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీ, విజయ్ హాజారేట్రోఫీలు తర్వాత జరుగుతాయి. ఇవిరెండు వైట్‌బాల్ టోర్నీలు. ఈ టోర్నీల్లో 38 జట్లు పాల్గొంటాయి. మూడుగ్రూపుల్లో 8జట్లు ఉంటాయి. రెండుగ్రూపుల్లో ఏడుజట్లు ఉంటాయి. ఇక రంజీట్రోఫీ డిసెంబరు 13నుంచి ప్రారంభం అవుతుంది. ఎలైట్, ప్లేట్ రెండు గ్రూపుల్లో నడుస్తుంది. లీగ్‌మ్యాచ్‌లు డిసెంబరు13న ప్రారంభిస్తారు. ప్లేట్ లీగ్ జనవరి 29న ముగుస్తుంది. ఎలైట్‌గ్రూప్ ఫిబ్రవరి 20న ముగుస్తుంది. తర్వాత క్వార్టర్స్, సెమీఫైనల్స్, ఫైనల్‌మ్యాచ్‌లు జరుగుతాయి. ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్ 2023 ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలోజరగాల్సి ఉన్నందున మహిళల క్యాలెండర్ సీనియర్ మహిలల టి20 ట్రోఫీతో అక్టోబరు 11న ప్రనారంభిస్తారు. నవంబరు ఐదునఈ ట్రోఫీ ముగుస్తుంది. తర్వాత సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్ టి20,టి20 ఛాలెంజర్లు జరుగుతాయి. తర్వాత సీనియర్‌మహిళల వన్డే ట్రోఫీ, ఇంటర్‌జోనల్ వన్డేలు జరుగుతాయి. ఈసీజన్‌లో సీనియర్‌మహిళల ఇంటర్‌జోనల్ టి20 వన్డేట్రోఫీలు తిరిగిప్రవేశపెట్టడం గమనార్హం. ఇక దేశవాళీ టోర్నీల్లో తొలిసారి అండర్16 వన్డేటోర్నీలు ప్రవేశపెట్టారు. బాలికలకోసం ఈ టోర్నీ జరుగుతుంది. బాలికలకు చిన్నవయసులోనే పోటీ క్రికెట్ అనుభూతిని అందిచేందుకు దోమదంచేస్తుంది. అండర్19స్థాయికి వారిని రాటుదేలుస్తుంది. మహిళల అండర్ 19 టి20 ట్రోఫీ, మహిళల అండర్19 టి20 చాలెంజర్ అక్టోబరు ఒకటినుంచి నవంబరు ఏడువరకూ షెడ్యూలుచేసారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, ఆగస్టు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప ఒడుదుడుకులకు లోనైనప్పటికీ, ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు ప్రారంభంలో మార్కెట్లను కొంత కలవరపెట్టాయి. కానీ దేశీయంగా ఉన్న సానుకూలతలు సూచీలకు అండగా నిలిచాయి. దీంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు సానుకూలంగా కదలాడాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మరోవైపు చమురు ధరలు దిగిరావడం, ఎఫ్ఐఐల కొనుగోళ్లు ఊపందుకోవడం కూడా సూచీలకు కలిసొచ్చింది. సెన్సెక్స్ చివరికి 465.14 పాయింట్లు పెరిగి 58,853.07 పాయింట్ల వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 122.75 పాయింట్లు పుంజుకొని 17,520.25 పాయింట్ల వద్ద నిలిచింది. దాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.63వద్ద ట్రేడయింది. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్‌రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, మారుతి సుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి.

# బంగ్లాదేశ్‌లో చుక్కలనంటిన ఇంధన ధరలు



**ఢాకా, ఆగస్టు 8:** ఇంధన సంక్షోభం సుడి గుండంలో ఇప్పుడు బంగ్లాదేశ్ చిక్కుకుంది. గతంలో ద్వీపదేశం శ్రీలంకలో చూసిన పరిస్థితులూ ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఎందుకంటే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇంధన ధరలను 52శాతానికి పెంచింది. ఇది ఆ దేశ చరిత్రలోనే అత్యధికమని తెలుస్తోంది. దీంతో బంగ్లాదేశ్‌లో నిరసనలు చెలరేగాయి. 1971లో బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది అత్యధిక స్థాయి అని ఫ్రీ ప్రెస్ జర్నల్ తన కథనంలో తెలిపింది. బంగ్లాదేశ్ పెట్రోలియం కార్పొరేషన్ ఒక ప్రకటనలో తక్కువ ధరలకు ఇంధనాన్ని విక్రయించడం ద్వారా ఫిబ్రవరి నుంచి జులై మధ్య భారీ నష్టాలను చవిచూసినట్లు లెక్కలు చెబుతున్నాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వం కొత్త ధరలను ప్రకటించడంతో అనేక మంది వాహనదారులు పెట్రోల్ బంకులకు క్యూ కట్టారు. తన వాహనాల్లో ఇంధనాన్ని ట్యాంకు ఫుల్ చేయించుకునేందుకు తహతహలాడుతున్న విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంతలో ఢాకాలోని మహ్మద్‌పూర్, అగర్‌గావ్, మాలీబాగ్‌తో పాటు మరిన్ని ప్రాంతాల్లో అనేక పెట్రోల్ బంకులు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పెట్రోల్ ధర లీటరుకు 51.7శాతం పెరిగి 135 టాకాలకు చేరుకుంది. అదే సమయంలో కిరోసిన్, డీజిల్ ధర 42.5శాతం పెరగడంపై ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఆగ్రహించిన ప్రదర్శనకారులు దేశవ్యాప్తంగా వీధుల్లోకి వస్తున్నారు. భారీగా ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రష్యా అంతర్జాతీయ మార్కెట్లకు చమురు, గ్యాస్ అతిపెద్ద ఎగుమతిదారు.

## వెన్‌కాబ్ ధరలు


Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 100 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 122 |
| విత్ స్కిన్ | (with skin) | 177 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 201 |

# వాణిజ్యం

## రెండో యేడాదీ వేతనం తీసుకోని అంబానీ

**ముంబై, ఆగస్టు 8:** అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ వరుసగా రెండో యేడాదీ ఒక్క రూపాయి వేతనం కూడా తీసుకోలేదు. ఈ మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆయన వేతనాన్ని 'సున్నా' చూపిస్తూ రిలయన్స్ తన వార్షిక నివేదిక విడుదల చేసింది. కరోనా మహమ్మారి కారణంగా వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న నేపథ్యంలో వార్షిక వేతనాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటున్నట్లు అంబానీ 2021-22లో ప్రకటించారు. దాన్ని తదుపరి ఆర్థిక సంవత్సరానికీ కొనసాగించారు. ఈ రెండు సంవత్సరాల్లో అంబానీ ఎటువంటి అలవెన్సులు, ముందస్తు ఖర్చులు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు, కమీషన్లు, స్టాక్ ఆపర్షన్లను పొందలేదు. చివరిసారి ఆయన 2019-20 ఆర్థిక సంవత్సరానికి గానూ 15కోట్ల రూపాయల వేతనం అందుకున్నారు.



12యేళ్లుగా ఆయన జీతంలో ఎటువంటి మార్పులేదు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ హోదాలో 2008-09 నుంచి జీతభత్యాలు, కమీషన్ అన్నీ కలిపి యేడాదికి రూ.15 కోట్లే తీసుకుంటున్నారు. యేటా దాదాపు రూ.24 కోట్లను వదులుకుంటున్నారు.

## స్టార్టప్స్‌లో 7.46లక్షల ఉద్యోగాలు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశీయ స్టార్టప్ వ్యవస్థ ఇప్పటివరకూ 7.46 లక్షల ఉద్యోగులు కల్పించిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ పేర్కొంది. 49శాతం స్టార్టప్‌లు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచే ఉండడం దేశ యువత సామర్థ్యాలకు నిదర్శనమని ఒక అధికారిక ప్రకటనలో వివరించింది. తొలి 10వేల అంకుర సంస్థలను గుర్తించేందుకు 808 రోజులు పట్టగా, మలి 10వేల స్టార్టప్‌లకు 156 రోజుల్లోనే గుర్తింపు లభించిందని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా రోజుకు 80 అంకుర సంస్థలు గుర్తింపు పొందుతుండటమనేది స్టార్టప్‌ల సంస్కృతికి భవిష్యత్తు ఆశావహంగా ఉండనుందని తెలియచేస్తోందని వివరించింది.

# ఐపిఒకు సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దాదాపు రెండున్నర నెలల తర్వాత మార్కెట్లోకి తొలి ఐపిఒ రానుంది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ సిర్మా ఎస్‌జిఎస్ టెక్నాలజీ, పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 12న ప్రారంభం కానుంది. మే 24-26 తేదీల్లో వచ్చిన ఏథర్ ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ తర్వాత వస్తున్న ఐపిఒ ఇదే. దీని ఇష్యూ ధర రూ.209-220గా నిర్ణయించారు. సిర్మా ఎస్‌జిఎస్ రూ.766 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో పాటు 33.69 లక్షల ఈక్విటీ షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.840 కోట్లు సమీకరించింది. ఆగస్టు 18న ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. ఐపిఒలో సమీకరించిన నిధులను మూలధన వ్యయాల అవసరాలతో పాటు తయారీ, పరిశోధన కార్యకలాపాల విస్తరణకు వినియోగించనున్నారు. కొన్ని నిధుల్ని నిర్వహణ మూలధనం, జనరల్ కార్పొరేట్ అవసరాలకు కూడా కేటాయించనున్నారు. ఇష్యూలో సగం షేర్లను అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులు, 35శాతం, రిటైల్ ఇన్వెస్టర్లు, 10శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు.

# మొండిబకాయిలు రూ.6.42 లక్షల కోట్లు రికవరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.6.42 లక్షల కోట్ల విలువైన మొండి బకాయిలు, రైట్ ఆఫ్ రుణాలను రికవరీ చేశాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రభుత్వ గణాంకాల ఆధారంగా 98.5 శాతం ఉద్దేశపూర్వక ఎగవేతదారులపై దావా వేసినట్లు తెలుస్తోంది. 2015-16 నుంచి 2020-21 మధ్య కేంద్ర ప్రభుత్వం పిఎస్‌బిలకు రూ.3.36 లక్షల కోట్ల మూలధన సాయాన్ని అందించగా, బ్యాంకులు బహిరంగ మార్కెట్ల నుంచి అదనంగా మరో రూ.2.99 లక్షల కోట్ల నిధులను సేకరించాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే పిఎస్‌బిల మొండి బకాయిల భారాన్ని భర్తీ చేసే కీలకమైన సూచి ప్రొవిజన్ కవరేజ్




రేషియో 2015 మార్చి చివరిలో ఉన్న 46శాతం నుంచి 2021-22 చివరి నాటికి 86.9 శాతానికి మెరుగుపడింది. సమీక్షించిన కాలంలో పిఎస్‌బిలు సాధించిన మొత్తం రికవరీలో నిరర్థక ఆస్తుల నుంచి రూ.5.17 లక్షల కోట్లు, రూ.1.24 లక్షల కోట్లను రైట్ ఆఫ్ ఖాతాల నుంచి సేకరించినట్లు గణాంకాలు పేర్కొన్నాయి. ఇక ఉద్దేశపూర్వకంగా ఎగవేసిన వారిలో 12,265 మంది ఉండగా, వారిలో 12,076 మందిపై దావా వేయగా, 40.2శాతం మందిపై ఎఫ్ఐఆర్‌లు, 75.5శాతం మంది ఇతర చర్యలు తీసుకున్నట్లు నివేదిక వెల్లడించింది.

# ఉడాన్ పథకంతో పట్టణాలకు విమాన సర్వీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశ పౌర విమానయాన రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పేర్కొన్నారు. కొత్త విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్ సేవలను కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా జెండా ఊపి ప్రారంభించారు. ముంబై నుంచి బయలుదేరిన తొలి విమానం అహ్మదాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జ్యోతిరాధిత్య సింధియా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగం దశాబ్దకాలంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. గతంలో విమానయాన రంగంలోకి అనేక కొత్త సంస్థలు ప్రవేశించాయని, అయితే గత పదేళ్లుగా అనేక సంస్థలు మూతపడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టితో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు విమానయాన సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. విమాన ప్రయాణం అంటే సంపన్న వర్గాలకు మాత్రమే పరిమితమనుకునే పరిస్థితుల నుంచి ఉడాన్ పథకం ద్వారా విమాన ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చామని సింధియా తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీని విస్తరించడంతోపాటు, గత ఐదేళ్ల కాలంలో లక్షా 50 వేలకుపైగా విమానాలను ప్రారంభించామన్నారు. ఉడాన్‌పథకం ద్వారా ఈ ఘనతను సాధించమని తెలిపారు. తక్కువ ధరలకే విమాన టిక్కెట్లు సాధారణ ప్రజలకు అందుబాటులో వచ్చాయని పేర్కొన్నారు. 2టైర్, 3టైర్ నగరాలకు విమానయాన సేవలను విస్తరించి, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా సామాన్య ప్రజల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెలవేరుస్తుందని కేంద్రం మంత్రి తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.